# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal





జూబ్లీహిల్స్‌లో
రూ. 100 కోట్ల విలువైన భూమికి విముక్తి


సంపుటి - 20 | సంచిక - 67 | హైదరాబాద్ | మంగళవారం 26-08-2025 | పేజీలు : 12 | వెల : 1.00


## నేటి భారతం

- దైవం రాసిన ఒకరి తలరాతని మార్చే శక్తి మనకు లేకపోవచ్చు.. కానీ ఒకరిని సంతోషంగా వుంచ గలిగే శక్తి మనలో ఖచ్చితంగా ఉంటుంది..
- అది ఏమిటి అన్నది గ్రహిస్తే చాలు.. మనమే కాకుండా మనచుట్టూ ఉన్నవాళ్లు కూడా.. ఎంతో ఆనందంగా ఉండగలుగుతారు..
- కానీ అది కేవలం కల్మషం లేని మనిషికి, అతని మనసుకు మాత్రమే సాధ్యం అవుతుంది..

## ఆర్.టి.ఏ. శాఖలో అవినీతి పర్వం..






- ప్రతి పనికీ లంచం చెల్లించాల్సిందే..
- ఏజెంట్లు, మీడియేటర్లదే హవా..
- ఒక్కో పర్మిట్ పై రెండు మూడు వాహనాలు..
- కాలం చెల్లిన వాహనాలకు సైతం లైసెన్సులు..
- ప్రమాదాలకు కారణం అవుతున్న అవినీతి అధికారులు..

*తరచుగా కొన్ని వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి.. కొన్ని వాహనాలు కదలకుండా మొరాయిస్తున్నాయి.. ముఖ్యంగా స్కూల్ బస్ లు ఎక్కువుగా ప్రమాదాలకు గురౌతున్నాయి.. పసి పిల్లలు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.. దీనికి కారణం ఆ వాహనాలు కాలం చెల్లిపోవడమే.. మరి ఇలాంటి వాహనాలకు సైతం లైసెన్సులు మంజూరు అవుతున్నాయి.. 25 సంవత్సరాలు దాటినా వాహనాలు ఉపయోగించకూడదన్న రూల్ ఉంది.. అలాంటి వాహనాలు రోడ్లమీదకు వస్తే ఆర్.టి.ఏ. అధికారులు సీజ్ చెయ్యాలి. కానీ అలా జరగడం లేదు.. కారణం లంచం.. అధికారులకు లంచం ఇస్తే చాలు.. వంద సంవత్సరాల వాహనమైన యథేచ్ఛగా రోడ్లపై తిరగొచ్చు.. భయంకరమైన ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.. అదేవిధంగా ఒకే పర్మిట్ తీసుకుని మూడు నాలుగు వాహనాలు తిప్పతున్నవారు ఎందరో ఉన్నారు.. అసలు డ్రైవింగ్ లేకపోయినా లైసెన్సులు పొందుతున్నారు.. కాలం చెల్లిన వాహనాలతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది.. వాతావరణ కాలుష్యం పెరిగిపోతోంది.. దీనితో తరచు పెను ప్రమాదాలు సంభవిస్తున్నాయి.. ఆర్.టి.ఏ. డిపార్టుమెంటులో రాజకీయ జోక్యం ఎక్కువుగా ఉంటోంది.. అదే విధంగా సెలెబ్రిటీల ప్రభావం ఈ డిపార్ట్మెంట్ మీద అధికంగా ఉంటుంది.. ఫ్యాన్సీ నెంబర్ల కేటాయింపు కూడా అడ్డగోలుగా జరుగుతోంది.. మొత్తం మీద ఆర్.టి.ఏ.లో లంచాల డబ్బు ప్రవాహం నిరాటంకంగా సాగుతోంది అని చెప్పవచ్చు.. ఆర్.టి.ఏ. లో జరుగుతున్న అవినీతి బాగోతంపై " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ " అందిస్తున్న కథనం..*

## అమెరికా 50 శాతం సుంకాలు..
## రేపు పీఎంవోలో కీలక సమావేశం




- భారత ఎగుమతులపై రెట్టింపు సుంకాలు విధించిన అమెరికా
- బుధవారం నుంచి 50 శాతానికి పెరగనున్న పన్నుల భారం
- ఎగుమతిదారుల కోసం రేపు పీఎంవో ఉన్నతస్థాయి సమావేశం
- రంగాల వారీగా సాయం అందించే ప్రతిపాదనపై ప్రభుత్వ మొగ్గు
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల పరిరక్షణే ప్రధాన లక్ష్యం




## రష్యాలో భారతీయ కార్మికులకు భారీ డిమాండ్..

- కీలక రంగాల్లో ఉద్యోగాలకు ఆహ్వానం!
- రష్యాలో భారతీయులకు ఉద్యోగావకాశాలు భారీగా పెరుగుదల
- ముఖ్యంగా మెషినరీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెరుగుతున్న డిమాండ్
- రష్యన్ కంపెనీలు భారత నైపుణ్యంపై ఆసక్తి చూపుతున్నాయని వెల్లడి
- ఇప్పటికే నిర్మాణం, టెక్స్‌టైల్ రంగాల్లో వేలాది మంది భారతీయులు
- రష్యాలో భారత రాయబారి వినయ్ కుమార్ కీలక విషయాలు వెల్లడి

## ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు...

*ఒక్కొక్కరికీ రూ. 1 లక్ష*




## అభిషేక్ మను సింఘ్వీతో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ




- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రయత్నాలు
- మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి
- రిజర్వేషన్ల అమలుపై సలహాలు తీసుకోవడానికి ఢిల్లీకి వచ్చినట్లు భట్టి విక్రమార్క వెల్లడి


## ఇది ఆరంభం మాత్రమే: మంత్రి లోకేశ్

- మెప్మా, ర్యాపిడో భాగస్వామ్యంతో మహిళలకు స్వయం ఉపాధి
- తొమ్మిది నగరాల్లో 1,003 మంది మహిళలకు లబ్ధి
- మూడు నెలల్లోనే రూ.35 లక్షల ఆదాయం ఆర్జన
- సబ్సిడీతో పాటు ఈఎంఐలలో ర్యాపిడో ప్రత్యేక మినహాయింపు
- విజయవాడలో రోజుకు రూ.700 వరకు సంపాదిస్తున్న మహిళలు
- రాబోయే ఏడాదిలో మరో 4,800 మందికి పథకం విస్తరణకు ప్రణాళిక



**అమరావతి, ఆగస్టు 25 (భారతశక్తి):** రాష్ట్రంలో మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని, ర్యాపిడో భాగస్వామ్యంతో అమలు చేస్తున్న స్వయం ఉపాధి పథకం ఈ ప్రస్థానంలో ఒక ఆరంభం మాత్రమేనని మానవ వనరులు, ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళలకు అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందిస్తుందని, వెయ్యి మందికి పైగా మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తామని


**తరువాయి 11లో**


## తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

## దమ్ముంటే దొంగ ఓట్ల లెక్క తేల్చండి

*: కాంగ్రెస్‌కు డీకే అరుణ సవాల్*





- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రయత్నాలు
- మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి
- రిజర్వేషన్ల అమలుపై సలహాలు తీసుకోవడానికి ఢిల్లీకి వచ్చినట్లు భట్టి విక్రమార్క వెల్లడి

భారత శక్తి

# ఆర్థిక ప్రగతికి డిజిటల్ అక్షరాస్యత

అంతర్జాల విస్తరణతో ప్రపంచమే ఒక కుగ్రామంలా మారిపోయింది. కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్ల సాయంతో ఎలాంటి సమాచారాన్ని అయినా చిటికెలో తెలుసుకోవడం సాధ్యపడుతోంది. వివిధ ప్రభుత్వ పథకాలను, విద్యా వైద్య సంబంధిత సేవలను తేలిగ్గా అందిపుచ్చుకోవడానికి, సరికొత్త నైపుణ్యాలను అలవరచుకుని ఆవిష్కరణల్లో దూసుకుపోవడానికి ఇంటర్నెట్ తోడ్పడుతోంది. అదే సమయంలో సైబర్ మోసాలూ కట్టుతప్పుతున్నాయి. ఈ నేపథ్యంలో డిజిటల్ ఉపకరణాల వినియోగంపై సరైన అవగాహన లేనివారే నిజమైన నిరక్షరాస్యులుగా మిగులుతున్నారు. ఈ విషయాన్ని గుర్తించిన కేంద్రం డిజిటల్ అక్షరాస్యతను పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలను పట్టాలకెక్కించింది. అయినప్పటికీ అధ్యయనాల ప్రకారం దేశీయంగా 38శాతం కుటుంబాలకే సంబంధిత పరిజ్ఞానం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో దేశంలోనే సంపూర్ణ డిజిటల్ అక్షరాస్యత సాధించిన తొలి రాష్ట్రంగా కేరళ నిలిచినట్లు వెలువడిన ప్రకటన అందరినీ అబ్బురపరుస్తోంది. రెండేళ్ల క్రితం ఇంటర్నెట్‌ను ప్రాథమిక హక్కుగా గుర్తించినప్పుడే ప్రజల నడుమ డిజిటల్ అసమానతల తగ్గింపు దిశగా కేరళ ప్రభుత్వం తన నిబద్ధతను చాటుకుంది. ఆపై 'డిజి కేరళ' కార్యక్రమం కింద ప్రత్యేక కార్యాచరణతో లక్షలాది మందికి ఆన్‌లైన్‌పై అవగాహన పెంచి మిగిలిన రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచింది!

అంతర్జాల విస్తృతి, డిజిటల్ అక్షరాస్యత పరంగా గడిచిన పదేళ్లలో మన దేశం గణనీయమైన వృద్ధి సాధించినట్లు ప్రధాని మోదీ ఇటీవల పేర్కొన్నారు. అది వాస్తవమే. అధికారిక లెక్కల ప్రకారం 2014లో ఇండియాలో ఇంటర్నెట్ కనెక్షన్ల సంఖ్య 25.15 కోట్లు. దశాబ్ద కాలంలో అవి అంతకు నాలుగు రెట్లకు పెరిగాయి. దేశీయంగా 85శాతం కుటుంబాలు కనీసం ఒక స్మార్ట్‌ఫోన్ వినియోగిస్తున్నట్లు అంచనా. నాణేనికి మరోవైపు చూస్తే... స్త్రీ-పురుషులు, పల్లెలు-పట్టణాల నడుమ డిజిటల్ అంతరాలు కొనసాగుతున్నాయి. గ్రామీణ జనాభాలో 59శాతమే ఆన్‌లైన్ కార్యకలాపాల్లో నిమగ్నమవుతోంది. ఇక డిజిటల్ అక్షరాస్యత పరంగా దక్షిణాదితో పోలిస్తే ఉత్తర భారతం మరింత వెనకబడింది. జన జీవితాల్లో మెరుగైన మార్పులను సాకారం చేసే 'ఈ-విద్య' దేశార్థికవృద్ధిలోనూ కీలక పాత్ర పోషిస్తుంది. కేంద్రం లెక్కల ప్రకారం, 2022-23లో దేశ జీడీపీలో డిజిటల్ ఎకానమీ వాటా 11.74శాతం (రూ.31 లక్షల కోట్లు). 2030 నాటికి అది 20శాతానికి చేరనుంది. ప్రస్తుతం కోటిన్నర మందికి ఉపాధి కల్పిస్తున్న డిజిటల్ ఆర్థిక వ్యవస్థ మరింతగా పురోగమించాలంటే- సంబంధిత మౌలిక వసతులను విస్తృతం చేయాలి.

దేశీయంగా ఆరున్నర లక్షల పల్లెలకు బ్రాడ్‌బ్యాండ్ అనుసంధానత కల్పించాలన్నది 'భారత్ నెట్' కార్యక్రమం లక్ష్యం. అధికారిక సమాచారం మేరకు ఈ ఏడాది జూన్ నాటికి 2.14 లక్షల పంచాయతీలకే అది సాకారమైంది. సంబంధిత సేవల్లో నాణ్యత, కేబుళ్ల నిర్వహణలో లోపాలపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిరుడు అక్టోబరు నాటికే దేశవ్యాప్తంగా 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చినట్లు చెబుతున్నా కనెక్టివిటీ సమస్యలు వేధిస్తున్నాయి. చైనాలో ఇంటర్నెట్ సగటు వేగం 207 ఎంబీపీఎస్ అయితే, అమెరికాలో 176. ఇండియాలో అది 136కే పరిమితమైంది. ఇవన్నీ డిజిటల్ సాధికారతకు ప్రతిబంధకాలే! ఇక 2020-24 మధ్యలో దేశవ్యాప్తంగా సైబర్ మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు 900శాతం మేర అధికమయ్యాయి. మారుమూల పల్లెలకూ అంతర్జాల అనుసంధానతను కల్పించడం ఎంత ముఖ్యమో- డిజిటల్ బందిపోట్ల బారినపడకుండా ఉండటంపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడమూ అంతే ప్రధానం!

# అప్రూవర్ గా మారిన నారాయణస్వామి

తిరుపతి, ఆగస్టు 25,



ఏపీ లిక్కర్ కేసులో మాజీ డిప్యూటీ సీఎం నారాయణ స్వామి అప్రూవర్‌గా మారినట్టు తెలుస్తోంది. ఇప్పటివరకు ఈ కేసులో నిందితులు ఇచ్చిన సమాచారం మేరకు అప్పటి ఎక్సైజ్ మంత్రి నారాయణ స్వామిని ప్రశ్నించారు సిట్ అధికారులు. ఈ క్రమంలో కొన్ని విషయాలు ఆయన బయట పెట్టినట్టు తెలుస్తోంది. తాను తప్పు చేయలేదని తప్పించుకునే ప్రయత్నం చేశారాయన. సిట్ అడిగిన ప్రశ్నలకు తనకు తెలిసిన సమాచారం అంతా చెప్పానని శనివారం మీడియాతో ముందు ప్రస్తావించారు. ఈ కేసులో ఆయన తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఒకటి రెండుసార్లు లిక్కర్ పాలసీపై ఆయన అసహనం వ్యక్తం చేసిన సందర్భాలు లేకపోలేదు. ఈ క్రమంలో ఆయన అప్రూవర్‌గా మారినట్టు చెబుతున్నారు. అదే జరిగితే అధినేత మెడకు ఈ కేసు చుట్టుకోవడం ఖాయమని అంటున్నారు. ఈ కేసులో కీలక నిందితులు ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, గోవిందప్పల బెయిల్ పిటిషన్ విషయంలో సిట్ కొన్ని విషయాలను న్యాయస్థానం దృష్టికి తెచ్చింది. దర్యాప్తు పూర్తి అయ్యిందని, ఇలాంటి సమయంలో బెయిల్ ఇవ్వలేమంటూ నిందితుల బెయిల్ పిటిషన్‌ను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఈ లెక్కన మాజీ మంత్రి అప్రూవర్‌గా మారినట్టేనని అంటున్నారు. అదే జరిగితే అంతిమ లబ్దిదారులు చుట్టూ ఉచ్చు బిగిసుకున్నట్లే. ప్రస్తుతం నిందితులు ఇచ్చిన సమాచారాన్ని మరోసారి క్రోడీకరించే పనిలో నిమగ్నమైంది సిట్. అంతిమ లబ్ధిదారుడికి నేరుగా నోటీసులు ఇచ్చి అరెస్టు చేయాలని ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. సిట్ నోటీసు ఇవ్వగానే హైకోర్టును ఆశ్రయిస్తారు. సిట్ వేసిన ఛార్జిషీటులో ఆనాటి సీఎంని చేర్చలేదు. కాకపోతే పలుమార్లు ప్రస్తావించింది. లిక్కర్ వ్యవహారంలో ఇప్పటికే జగన్ చుట్టూ ఉండే కోటరీని అరెస్టు చేసింది. ఎంపీల నుంచి ఆ శాఖ మంత్రి వరకు విచారణ చేసింది. కాకపోతే ఓ ఎంపీని అరెస్టు చేసింది. మాజీ మంత్రి నారాయణ స్వామిని విచారించింది. నేరుగా అంతిమలబ్ధిదారుడి ఎవరో పని తేల్చేపనిలో పడిందట సిట్. సెప్టెంబరులో మొదలుకానున్న అసెంబ్లీ సమావేశాల నుంచి అరెస్టు ఖాయమనే ప్రచారం సాగుతోంది.

# ట్రంప్ ఎఫెక్ట్... రొయ్యిలపై తీవ్ర ప్రభావం

ఏలూరు, ఆగస్టు 25, (



ఆంధ్రప్రదేశ్ రొయ్యల ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ట్రంప్ భారత్ నుంచి ఎగుమతుల సుంకం పెంచడంతో రొయ్యల పెంపకం దారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ దేశంలోనే రొయ్యల ఉత్పత్తి, ఎగుమతులలో ప్రథమ స్థానంలో ఉంది. దేశవ్యాప్తంగా పండించే మొత్తం రొయ్యలలో సుమారు డెబ్బయి శాతం ఆంధ్రప్రదేశ్ నుంచే ఉత్పత్తి అవుతున్నాయి. రొయ్యలు అంటే ఇష్టపడే వారు ప్రపంచ వ్యాప్తంగా అత్యధికంగా ఉండటంతో వీటి ధర కూడా ఎక్కువగా ఉంటుంది. 1990వ దశకం నుంచి రొయ్యలకు అధిక ధర లభించడంతో వాటిని ఉత్పత్తి చేసే చేరువల సంఖ్య కూడా ఎక్కువగా పెరిగింది. ఆంధ్రప్రదేశ్ లో పంట పొలాలను కూడా రొయ్యల చెరువులుగా మార్చి మరీ ఉత్పత్తి చేస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ లోని పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, నెల్లూరు జిల్లాలు రొయ్యల ఉత్పత్తి కేంద్రాలుగా పేరుగాంచాయి. ఈ ఉత్పత్తి ప్రధానంగా అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలకు ఎగుమతి అవుతుంది.కానీ ఇటీవల అమెరికా ప్రభుత్వం భారతీయ రొయ్యలపై ఇరవై ఐదు శాతం సుంకాన్ని విధించింది. ఇది ఇప్పటికే ఉన్న యాంటీ-డంపింగ్ డ్యూటీలు, కౌంటర్‌వైలింగ్ డ్యూటీలకు అదనంగా ఉండటంతో, మొత్తం రుసుము 30 నుంచి 37 శాతం వరకు పెరిగింది. ఈ భారీ సుంకాల కారణంగా అమెరికా మార్కెట్లో భారత రొయ్యల కొనుగోలుకు ఎవరూ ముందుకు రావడం లేదు. ఎక్వడార్, వియత్నాం, ఇండోనేషియా వంటి దేశాలు తక్కువ రుసుములతో రొయ్యలను అమెరికాకు సరఫరా చేస్తుండటంతో వాటినే కొనుగోలు చేస్తున్నారు.. ట్రంప్ సుంకాల ప్రభావం ఆంధ్రప్రదేశ్ లోని రొయ్యల రైతులపై తీవ్రమైన ప్రభావం చూపుతోంది. అమెరికా మార్కెట్లో డిమాండ్ తగ్గిపోవడంతో ఎగుమతిదారులు కొనుగోలు ఆర్డర్లను తగ్గించడంతో రొయ్యల రైతులు ఇబ్బందులు పడుతున్నార. రొయ్యలు మామూలుగా అయితే ఎగుమతి ధర కిలోకు 270 రూపాయల నుంచి 300 రూపాయల వరకు ఉండగా, ఇప్పుడు మరింత పడిపోయింది. దేశీయ మార్కెట్ లోనే అమ్ముకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్‌లో సుమారు మూడు లక్షల మంది రొయ్యల సాగులో నేరుగా ఉపాధి పొందుతుండగా, ప్యాకింగ్, ప్రాసెసింగ్, ఐస్ తయారీ, రవాణా, ఫీడ్ ఉత్పత్తి వంటి అనుబంధ రంగాల్లో మరికొన్ని లక్షల మంది ఆధారపడుతున్నారు. రొయ్యలకు గిట్టుబాటు ధర లభించకపోతే వీళ్లంతా ఆర్థికంగా ఇబ్బందులు పడే అవకాశాలున్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరుతున్నారు.

# దగ్గుబాటికి బ్యాడ్ టైమ్ స్టార్ట్...

అనంతపురం, ఆగస్టు 25,



దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ పరిస్థితి అగమ్య గోచరంగా తయారైంది. తాను పార్టీ అధినాయకత్వం ప్రాపకం సంపాదించాలన్న ప్రయత్నంలో అసలుకే ఎసరు వచ్చేలా ఉంది. దగ్గుబాటి ప్రసాద్ పార్టీ హైకమాండ్ కు మరింత దగ్గరయి అనంతపురం అర్బన్ నియోజకవర్గం పరిధిలో తెలుగుదేశం పార్టీలో ఉన్న తన ప్రత్యర్థులకు చెక్ పెట్టాలనుకున్నారు. అయితే తాను లోకేశ్ నుంచి శభాష్ అనిపించుకోవాలనుకున్నారు. అందుకు జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తే లోకేశ్ కు దగ్గరవుతానని భావించాడు. కానీ అది భ్రమేనని తేలింది. ఎందుకంటే నందమూరి, నారా కుటుంబాలు ఒక్కటేనన్న విషయం బహుశా దగ్గుబాటి ప్రసాద్ గుర్తించేలోపు జరగాల్సిన నష్టం జరిగిపోయింది. గత ఎన్నికల్లోనే అనూహ్యంగా దగ్గుబాటి ప్రసాద్ కు టిక్కెట్ లభించింది. రాప్తాడుకు చెందిన దగ్గుబాటి ప్రసాద్ కు అనంతపురం అర్బన్ టీడీపీ టిక్కెట్ లభించిందిఎంపీపీగా ఉన్న ఆయనకు హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సహకారంతో టిక్కెట్ దక్కించుకున్నారని అంటారు. కానీ ఎమ్మెల్యే అయిన నాటి నుంచి నియోజకవర్గంలోని సొంత పార్టీలో మిత్రులకన్నా శత్రువులు ఎక్కువయ్యారు. మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరితో విభేదాలు మరింత ముదిరి వీధినపడ్డాయి. దీంతో పాటు అనేక విషయాల్లో దగ్గుబాటి ప్రసాద్ పై వస్తున్న ఆరోపణలతో అధినాయకత్వం కూడా అప్రమత్తమయింది. ఇప్పటికే అనేక సార్లు పిలిచి హెచ్చరికలు జారీ చేసింది. అయినా పరిస్థితుల్లో మార్పు రాలేదు. తాజాగా జూనియర్ ఎన్టీఆర్ సినిమా కూడా దీనికి తోడయింది. వార్ 2 సినిమా విడుదలయిన సందర్భంగా అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. జూనియర్ ఎన్టీఆర్ ను దూషిస్తూ టీడీపీ యువత కు చెందిన నేత ధనుంజయ్ నాయుడితో మాట్లాడిన తీరును కొందరు వైరల్ చేశారు. ఇది ప్రత్యర్థుల పనేనంటూ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ చెబుతున్నారు. మరొకవైపు జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడించి నిరసన వ్యక్తం చేశారు. బహిరంగంగా దగ్గుబాటి ప్రసాద్ క్షమాపణ చెప్పేంత వరకూ వదలబోమని గట్టిగా హెచ్చరిస్తున్నారు. ఈరోజు కూడా రాష్ట్రం నలుమూలల నుంచి జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ వచ్చి దగ్గుబాటి ఇంటిని ముట్టడించే ప్రయత్నం చేశారు. చంద్రబాబు, లోకేశ్ లుకూడా ఇటువంటి వ్యాఖ్యలకు తాము మద్దతివ్వబోమని, నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. దీంతో తాను అనుకున్నది ఒకటి కాగా అది బూమ్ రాంగ్ గా మారిపోవడంతో దగ్గుబాటి ప్రసాద్ కు రాజకీయంగా కష్టాలు తప్పడం లేదు

# భారీ గణేషుడి విగ్రహానికి విద్యుత్ షాక్

అత్తాపూర్అత్తాపూర్ పిఎస్ పరిధిలోని రాంబాగ్ వద్ద భారీ గణేష్,విగ్రహం తరలిస్తుండగా పైన ఉన్న కరేంట్ తీగలకు తగిలి ఒక్కసారిగా పెద్ద ఎత్తున అగ్ని కణాలు చెలరేగాయి. ప్రాణ భయంతో ట్రాక్టర్ పై ఉన్న కొందరు కిందికి దూకడంతోఎవ్వరికి ఎమికాలేదు. ఒకరికి తల పై ఉన్న వెంట్రుకలు పూర్తిగా కాలిపోయాయి. ఘటన జరిగినపపుడు అక్కడే ఉన్న విద్యుత్ శాఖా అధికారులు కరెంట్ ను బంద్ చేయలేదు. మాకు పై నుంచి ఆదేశాలు లేవు. కరెంట్ బందు చేయకపోవడంతో ఈ ఘటన కు దారి తీసింది.

# బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం సమావేశం

కరీంనగర్ ఆగస్టు 25

కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ సోమవారంనాడు కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలులో బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి డయల్ 100 ద్వారా వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ బ్లూ




కోల్ట్స్ కానిస్టేబుల్స్ వారి వారి పరిధిలోని పాయింట్ బుక్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలని సూచించారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల సంఘవిద్రోహవ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని, వారి సమాచారాన్ని నమోదు చేసుకోవాలని తెలిపారు. రాబోయే వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మరింత అప్రమత్తంగా ఉండాలని ఆయన బ్లూ కోల్ట్స్ కానిస్టేబుల్స్‌కు సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులకు పోలీసులు సూచించిన నిబంధనలు పాటించాలని తెలియజేయాలన్నారు. ( ప్రతి మండపంలో కనీసం ఒక్క కెమెరా ) తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించుకునేలా చూడాలని సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ తరపున 50 సీసీ కెమెరాలను కొనుగోలు చేశామని, మరో 50 కెమెరాలను కొనుగోలు చేయనున్నామని, వాటిని ముఖ్య కూడళ్లు, సున్నితమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. ఈ కెమెరాలను అమర్చడం, జియో టాగింగ్ చేయడం, అవసరమైనప్పుడు ఫుటేజ్ సేకరించడం వంటి విషయాలపై బ్లూ కోల్ట్స్ అధికారులకు శిక్షణ ఇచ్చామని సీపీ తెలిపారు. శాంతియుత వాతావరణంలో పండుగ జరుపుకునేలా చూడాలని ఆయన పోలీసులకు సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీ సీసీఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్‌స్పెక్టర్లు సరిలాల్, వెంకటేష్ లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సమస్యల పరిష్కరానికి బీ జే పీ వినతిపత్రం..

జయశంకర్ భూపాలపల్లి.

)బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలములో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని తహసీల్దార్ కు సోమవారం బీజేపీ మండల్ కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బీజేపీ మండల్ అధ్యక్షులు పాగె రంజిత్ కుమార్ మాట్లాడుతూ... కాటారం మండల్ కేంద్రం లో కొత్త బస్సు స్టాండ్ ఏర్పాటు చేయాలి, భూభారతి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలి అని, ఇరిగేషన్ మరియు రెవిన్యూ సంయుక్తంగా సర్వే చెసి తిమనకుంట చెరువు భూమిని కాపాడి కబ్జా దారులపై కేసులు నమోదు చేయాలి అని,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల లిస్ట్ విడుదల చేయాలని, అలాగే రైతులకు పెండింగ్ బోనసు డబ్బులు విడుదల చెయ్యాలని. మండలం లో యూరియా కొరత లేకుండా చూడాలని, చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు వెంటనే పూర్తి చేయాలని, కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ చేయాలని, కాటారం మండలం లో ఉన్న సాంఘిక సంక్షేమ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని, కూరగాయల మార్కెట్ ని నిర్మించాలని పై సమస్యల పరిష్కారం కాకుంటే బీజేపీ మండల పార్టీ పక్షాన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కౌన్సిల్ మెంబెర్ బొమ్మన భాస్కర్ రెడ్డి, ఫిల్మ్ సెన్సర్ బోర్డు మెంబెర్ దుర్గం తిరుపతి,జిల్లా నాయకులు జిల్లెల శ్రీశైలం, మండల్ ప్రధాన కార్యదర్శులు మంత్రి సునీల్, గోగుల రాజేష్, బొంతల రవీందర్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు ఇంజమూరి సదానందం,ఎరుకల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్పోరేటర్ తో ప్రాణహాని వుంది

రంగారెడ్డిమన్సురాబాద్ బీజేపీ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డితో ప్రాణహాని ఉందని దూదిమెట్ల శివ యాదవ్ బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ కు పిర్యాదు చేసారు. కులం పేరుతో దూషించడమే కాకుండా అసభ్య పదజాలంతో దుర్భాశలాడాడని పిర్యాదు లో పేర్కొన్నారు. గత నాలుగేళ్ళ నుంచి నర్సింహారెడ్డి వద్ద డివిజన్ లో సివిల్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్నానని బాధితుడు శివ తెలిపారు. నాతో నాణ్యత లేని పనులు చేయించుకుంటూ ప్రజల వద్ద లక్షల రూపాయల డబ్బులు దండుకుంటూ నన్ను తీవ్ర ఇబ్బందులకు గురిచేసాడని ఆవేదన వ్యక్తంచేశారు. నాణ్యత లేని కాంట్రాక్టులు నేను చేయను అని చెప్పినందుకు నాకు అర్ధ రాత్రి ఫోన్ చేసి నేను చెప్పిన పనులు ఎందుకు చేయవు అని... అసభ్యకరమైన మాటలతో నా తల్లిని దూషించాడమే కాకుండా కులం పేరుతో దుర్భాశలాడని కన్నీరు పెట్టుకున్నారు. నా ఇంటికి గుండాలని పంపించి నన్ను భయబ్రాంతులకు గురిచేస్తున్నాడని వాపోయారు. మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డితో అతని అనుచరులతో ప్రాణాహాని ఉందని...వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని పోలీసులు తనకు రక్షణ కల్పించాలని బాధితుడు శివ వేడుకున్నారు.

# పల్లె ఎన్నికలకు అంతా సిద్ధం

అదిలాబాద్, ఆగస్టు 25,

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెలలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో నిర్మల్ జిల్లాలో పల్లెల్లో ఎన్నికల వేడి రాజుకుంది. పల్లెల్లో లీడర్లుగా ఎదగడానికి రాజకీయ ప్రాబల్యమున్న మద్దతు ధరలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు ఇప్పటినుండి తాము పోటీ చేస్తున్నట్టు ప్రకటించుకుని గ్రామాల్లో రచ్చబండ చర్చలు ప్రారంభించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా ఈ ఎన్నికలు జరగడంతో అధికార పార్టీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని తమ మద్దతు ధరలను గెలిపించుకోవాలని అన్ని జిల్లాల పార్టీ నాయకత్వాన్ని కోరుకుంది.గత ఎన్నికల్లో ఓడిపోయిన బిఆర్ఎస్ బిజెపి పార్టీ కూడా స్థానిక సంస్థల్లో ఎక్కువ గెలిచి తమ చాటుకోవాలని సత్తా ఉన్న అభ్యర్థుల కోసం అన్వేషణ చేస్తుంది. నిర్మల్ జిల్లాలో 18 మండలాలు ఉండగా నిర్మల్ భైంసా ఖానాపూర్ మున్సిపాలిటీలు ఉన్నాయి. జిల్లాలో స్థానిక సంస్థలైన 400 గ్రామపంచాయతీలు 156 ఎంపీటీసీ స్థానాలు 18 జడ్పిటిసి స్థానాలు., మూడు మున్సిపాలిటీలు, 96 వార్డ్ కౌన్సిల్ స్థానాలు ఉండగా స్థానిక సంస్థల ఎన్నికలు వీటన్నిటికీ నిర్వహించాలని ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇప్పటికీ సర్పంచుల పదవీకాలం ముగిసి 18 నెలలు కాగా జెడ్పిటిసి ఎంపిటిసి మున్సిపల్ పాలకవర్గ ముగిసి ఏడాది దాటిపోయింది. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత ఈ ఎన్నికలు కావడంతో అధికార పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో దూకుడుగా ప్రవర్తిస్తూ అన్ని జిల్లాల్లో మెజార్టీ స్థానాలు గెలిపి లక్ష్యంగా పార్టీ శ్రేణులను సిద్ధం చేస్తుంది. ఆయా జిల్లాలకు జిల్లా ఇన్చార్జిల నియమించి సెట్టింగ్ ఎమ్మెల్యే తో పాటు నియోజకవర్గ ఇన్చార్జిలు డిసిసి అధ్యక్షులు మండల కేడర్ తో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు చర్యలు చేపట్టిందిరాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే బీసీ కులగలను చేపట్టి 42 శాతం బీసీలకు సీట్లు కేటాయిస్తామని ప్రకటిస్తూ చట్టం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించింది. అయితే రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటికి ఒక నిర్ణయం తీసుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం రిజర్వేషన్ల ప్రక్రియ ఈ ఎన్నికల్లో చట్టబద్ధంగా అమలు అయ్యే అవకాశం లేదు.అయితే చట్టబద్ధత కాకపోయినప్పటికీ పార్టీ పరంగా బీసీలకు 42 సీట్లు కేటాయించి ప్రతిపక్షాలపై ఒత్తిడి తేవాలని పార్టీ రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానం చేయడం బీసీలకు అత్యధిక సీట్లు వస్తాయని ఆశావాదులు ఎదురుచూస్తున్నారు. అయితే గత ఎన్నికల్లో కొనసాగించిన రిజర్వేషన్లు అమలు చేస్తారా కొత్త రిజర్వేషన్లు మారుస్తారని అంశంపై ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేస్తే కానీ స్పష్టత వచ్చే అవకాశం లేదు. జిల్లాలో ప్రతిపక్ష పార్టీలు కూడా రిజర్వేషన్ల ప్రక్రియను పక్కకు పెట్టి బలమైన అభ్యర్థులను బరిలో దింపేందుకు వ్యూహం పన్నుతున్నారు. జిల్లాలో మూడు అసెంబ్లీ స్థానాలు ఉండగా నిర్మల్ లో బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి ముధోల్ లో ఆ పార్టీ ఎమ్మెల్యే రామారావు పటేల్ ఖానాపూర్ లో అధికార పార్టీ అభ్యర్థి వేడుమ బొజ్జు పటేల్ పటేల్ ప్రాతినిత్యం వహిస్తున్నారు.టిఆర్ఎస్ పార్టీ విషయానికి వస్తే పార్టీకి ఎమ్మెల్యేలు రాతి నెత్తిన లేకపోగా గ్రామస్థాయిలో ఉన్న క్యాడర్ మొత్తం కాంగ్రెస్ బిజెపి వైపు మొగ్గు చూపడంతో కొందరు లీడర్లు మాత్రమే పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్నారు. ఖానాపూర్ లో ఓడిపోయిన అభ్యర్థి జాన్సన్ నాయక్ నిర్మల్ లో మాజీ జెడ్పి చైర్మన్ రామ్ కిషన్ రెడ్డి, ముధోళ్ళ లోలం శ్యాంసుందర్ కిరణ్ కారే రమాదేవి టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కోసం తమ మద్దతు ధరలను ఎన్నికల బరిలో దింపేందుకు కార్యచరణ రూపొందించుకున్నారు. అయితే అధికార పార్టీ కాంగ్రెస్ లో ప్రతి నియోజకవర్గంలో గ్రూప్ రాజకీయాలు నడుస్తున్నాయి.నిర్మల్లో డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావు మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ముధోళ్ లో మాజీ ఎమ్మెల్యేలు నారాయణరావు పటేల్ విట్టల్ రెడ్డి, ఖానాపూర్ లో సెట్టింగ్ ఎమ్మెల్యే వేడుమ బుజ్జు పటేల్ పటేల్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్ రెండు గ్రూపులుగా విడిపోవడంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో వారి వారి మద్దతుదారులను గెలిపించుకునేందుకు చాప కింద నీరులా ప్రయత్నాలు సాగిస్తున్నారు. దీనికి తోడు మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల్ గారి నిర్మల్ నియోజకవర్గాలపై తమ పట్టు సాధించే విధంగా రాష్ట్ర మంత్రాలు చేస్తున్నారు.నిర్మల్ జిల్లాలో ఎమ్మెల్యే ఎన్నికలు 18 నెలలు గడుస్తున్న సెట్టింగ్ ఎమ్మెల్యేలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ప్రకటించి అందులో కొన్ని పథకాలను అమలు చేసినప్పటికీ రైతులకు రెండు లక్షల రుణమాఫీ పెన్షన్ల పెంపు పై ప్రజల్లో కొంత అసంతృప్తి ఉన్నది. ఎమ్మెల్యేలుగా గెలిచినవారు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం నిధుల కొరత కారణంగా అభివృద్ధి జరగకపోవడంతో సెట్టింగ్ ఎమ్మెల్యేలపై కొంత వ్యతిరేకత ఉంది, నిర్మల్ నుంచి గెలుపొందిన బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి పై కూడా తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది.ఆ పార్టీ నాయకులు ఆయనపై బహిరంగంగా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా స్థానికంగా ఉండకపోవడం ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం సీనియర్ నేతలను విస్మరించడంతో మహేశ్వర్ రెడ్డి పై కేడర్ తో పాటు యువకులు కూడా బహిరంగంగానే అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. దీంతో పార్టీలో పని చేస్తున్న ముఖ్య నేతలు జూనియర్ సీనియర్లుగా విడిపోయి ఎవరికి వారే పార్టీ కార్యక్రమాలు నిర్వహించడంతో అసలైన కార్యకర్తలు ఎవరికి మద్దతు పలకాలో అర్థం కాక సైలెంట్ గా ఉండిపోతున్నారు.ముధోల్ నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి. ఎమ్మెల్యే పై అంత వ్యతిరేకత లేనప్పటికీ ఒక రెండు వర్గాలు మాత్రమే ఆయన ప్రోత్సహిస్తున్నారని మిగతావారు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. దీంతో బిజెపి మద్దతుదారులు ఆ పార్టీని విడి అధికార కాంగ్రెస్లో చేరేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిస్తేనే తమ రాజకీయ ఉనికి ఉంటుందని భావిస్తున్న గ్రామీణ లీడర్లు పార్టీ ముఖ్య నేతల మద్దతు కోసం కృషి చేస్తూనే గ్రామాల్లో వారి వారి అనుచర గణాన్ని ఎన్నికలకు సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తుంది

# ఏపీకి మరో ప్రతిష్టాత్మక సంస్థ

విజయవాడ, ఆగస్టు 25,

ఏపీలో మరో ప్రతిష్టాత్మక సంస్థ కొలువుదీరనుంది. రాష్టంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం విజయవాడ సమీపంలో భూములను అన్వేషిస్తున్నారు. 15 ఎకరాల్లో ఈ ప్రాంగణం ఏర్పాటు చేయనున్నారు. మరోవైపు మనదేశంలో ఇప్పటి వరకూ రెండుచోట్ల మాత్రమే ఐఐపీఎం ప్రాంగణాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటయ్యేది మూడోది కానుంది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో ప్రతిష్టాత్మక సంస్థ రానుందా అంటే అవుననే సమాధానాలు వస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రతిష్టాత్మక విద్యాసంస్థ ఏపీలో కొలువుదీరనున్నట్లు తెలిసింది. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం) ఏపీలో తమ బ్రాంచిని నెలకొల్పనున్నట్లు సమాచారం. విజయవాడలో ఇందుకు అనువైన భూమిని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. విజయవాడకు సమీపంలో 15 ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం భూములను కేటాయించిన అనంతరం.. భవన నిర్మాణాల కోసం కేంద్రం నిధులు కేటాయించనుంది.మరోవైపు ప్రస్తుతం మన దేశంలో రెండు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ కేంద్రాలు ఉన్నాయి. ఏపీలో ఏర్పాటైతే మూడోది కానుంది. కర్ణాటక, అస్సోం రాష్ట్రాలలో మాత్రమే ఐఐపీఎంలు ఉండగా.. తాజా ప్రతిపాదనలు ఫలించి కార్యరూపం దాల్చితే ఆంధ్రప్రదేశ్ కూడా వాటి సరసన చేరనుంది. మరోవైపు ఏపీ ప్రభుత్వం విజయవాడలో ఐఐపీఎం కోసం భూమి కేటాయించి.. అందులో నిర్మాణాలు జరిగేందుకు కొంచెం సమయం పట్టే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అప్పటి వరకూ ట్రైనింగ్, రీసెర్చ్ కార్యకలాపాల కోసం విజయవాడలో ఓ భవనంలో ఆఫీస్ ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం.ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ ద్వారా అగ్రికల్చరల్ ఎగ్జిపోర్టు బిజినెస్ మేనేజ్‌మెంట్, ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్, అగ్రి బిజినెస్ అండ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ వంటి కోర్సులలో బోధన జరగనుంది. యూజీ, పీజీ రెండు విభాగాల్లో కోర్సులు ఉంటాయి. ఏపీలో ఏర్పాటు చేసే ఐఐపీఎం ప్రాంగణంలో అండర్ గ్రాడ్యుయేట్‌లో 60, పోస్టు గ్రాడ్యుయేషన్‌లో 30 సీట్లు అందుబాటులో ఉంటాయని అధికారులు చెప్తున్నారు.1993లో బెంగళూరులో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ స్థాపించారు. ఆగ్రోబిజినెస్, ప్లాంటేషన్, ఫుడ్ ప్రాసెసింగ్, అగ్రికల్చరల్ ఎగ్జిపోర్ట్ మేనేజ్‌మెంట్ వంటి రంగాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులు అందిస్తూ ఉంటుంది. వ్యవసాయ అనుబంధ రంగాలలో ప్రత్యేక ప్రొఫెషనల్స్‌ను తయారు చేయడం దీని ఏర్పాటు వెనుక ఉద్దేశం.

# విశాఖపట్నంలో టెస్ట్ బెడ్ ప్రతిపాదనలు

విశాఖపట్టణం, ఆగస్టు 25, (

దేశంలో వాతావరణ అంచనాలు మరింత కచ్చితంగా ఉండేందుకు కేంద్రం 'మిషన్ మౌసం' ద్వారా టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేస్తోంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలో తీర ప్రాంత అధ్యయనం కోసం ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అత్యాధునిక పరికరాల ద్వారా సేకరించిన సమాచారాన్ని విద్యార్థులు, పరిశోధకులు వాతావరణ పరిశోధనలకు ఉపయోగించనున్నారు. తుఫానులను ముందుగా గుర్తించేందుకు మొబైల్ రాడార్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీని ద్వారా విపత్తుల వల్ల జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు.

కేంద్రం దేశంలో వాతావరణ అంచనాలు మరింత కచ్చితంగా ఉండేందుకు.. అంచనాల్లో కచ్చితత్వంపై ఫోకస్ పెట్టింది. దీని కోసం 'మిషన్ మౌసం' ద్వారా దేశంలో చాలా చోట్ల టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. పుణెలోని ఐఐటీఎం (ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియరాలజీ) ఆధ్వర్యంలో ఈ టెస్ట్‌బెడ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఏపీలోని సాగర తీర నగరం విశాఖపట్నంలో.. తీర ప్రాంత అధ్యయనం కోసం కోస్టల్ అట్మాస్ఫియరిక్ రీసెర్చి టెస్ట్‌బెడ్ (ఏఆర్టీ) ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయి. గత ఏడాది మార్చిలో మధ్యప్రదేశ్‌లోని సీహోర్‌లో రూ.125 కోట్లతో ఏర్పాటు చేసిన టెస్ట్‌బెడ్‌ను ప్రారంభించారు. తాజాగా ఢిల్లీ, ముంబై, చెన్నైలలో కూడా అర్బన్ టెస్ట్‌బెడ్‌లను కూడా ఏర్పాటు చేయాలని సన్నాహాలు చేస్తున్నారు. విశాఖపట్నంలో దేశంలోనే మొదటిసారిగా వాతావరణాన్ని అంచనా వేయడానికి 30 అత్యాధునిక పరికరాలు రానున్నాయి. ఈ పరికరాలు గాలిలో ఉండే చిన్న రేణువులు (ఏరోసోల్స్), మేఘాలు, గాలులు, రేడియేషన్ వంటి వాటిని గమనిస్తాయి. ఈ సమాచారాన్ని విద్యార్థులు, పరిశోధకులు భవిష్యత్తులో పరిశోధనల కోసం ఉపయోగించుకోవచ్చు. ఈ సమాచారాన్ని భవిష్యత్తులో పరిశోధనలు చేసే విద్యార్థులకు, శాస్త్రవేత్తలకు అందిస్తారు. దీనివల్ల వాతావరణం గురించి మరింత లోతుగా తెలుసుకోవడానికి అవకాశం ఉంటుంది అంటున్నారు.

మా మంచి బాబుగారూ.. చంద్రబాబుకు దిష్టి తీసిన మహిళ..అమెరికాలోని నోవా (నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్) సంస్థ తుఫానులు, హరికేన్లను తెలుసుకోవడానికి మొబైల్ రాడార్లను వాడుతోంది. ఇప్పుడు అలాంటి రాడార్‌ను విశాఖలో ఏర్పాటు చేయనున్నారు. ఈ రాడార్ ఉన్న వాహనం తూర్పు తీరంలో తిరుగుతూ వాతావరణాన్ని గమనిస్తుంది. తద్వారా తుఫానులు వచ్చే సమయాన్ని అంచనా వేయవచ్చు. ఈ రాడార్లను ట్రక్కుల వెనుక అమర్చుతారు.. వీటిని డాప్లర్ రాడార్లు అంటారు. విపత్తులు సంభవించే సమయంలో వాతావరణ పరిస్థితులను తెలుసుకోవడానికి ఇవి ఉపయోగపడతాయి. తుఫానుల గురించి ముందుగానే తెలుసుకోవచ్చు. ప్రతి ఏటా కుండపోత వర్షాలు, వరదలు, వడగాలుల వల్ల చాలా నష్టం జరుగుతోంది. ఈ నష్టాన్ని తగ్గించుకుంటేనే ప్రపంచంలో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగగలం అంటున్నారు. అందుకే ప్రభుత్వం, ఇతర సంస్థలు దీనిపై శ్రద్ధ పెడుతున్నాయంటున్నారు. దీనివల్ల నష్టాన్ని కొంతమేర తగ్గించవచ్చంటున్నారు.

# తప్పుతున్న వైసీపీ అంచనాలు

విజయవాడ, ఆగస్టు 25,

చంద్రబాబు అపర మేధావి. ఎలాంటి పరిస్థితులు నైనా తట్టుకోగలరు. ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించగలరు. అపజయం ఎదురైందని కృంగిపోరు. విజయం దక్కిందని విరుచుకుపడరు. గెలుపోటములను సమానంగా తీసుకునే నాయకుడు. అందుకే ఆయన ఈ సక్సెస్ను సాధించారు. 2004లో టిడిపి అధికారం కోల్పోయింది. 2009లో సైతం రెండోసారి పరాజయం చవిచూసింది. ఇక ఆ పార్టీ పని అయిపోయిందని అంతా భావించారు. కానీ 2014లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. 2019లో అయితే ఘోర పరాజయం ఎదురైంది. ఎన్నో ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొన్న చంద్రబాబు ఒకానొక దశలో.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎదురైన పరాభవాన్ని తట్టుకోలేక పోయారు. ఏకంగా రోదించారు. కానీ ఆ రోదన నుంచి పుట్టుకొచ్చిన పట్టుదలతో.. రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి 2024లో ఘన విజయం సాధించారు. కానీ చంద్రబాబుతో పోల్చుకుంటే జగన్మోహన్ రెడ్డికి అనుభవం తక్కువ. ఇప్పుడు కూడా చంద్రబాబును తక్కువగా ఆలోచన చేస్తున్నారు జగన్ మోహన్ రెడ్డి. 2029 మనదేనని చెబుతున్నారు.జగన్మోహన్ రెడ్డి ఎప్పుడు సోషల్ మీడియా ప్రచారాన్ని వాడుకుంటారు. ఇప్పుడు కూడా ఆయన చేస్తోంది అదే. అమరావతి మునిగిపోయిందని.. వికలాంగుల పింఛన్లు తొలగిస్తున్నారని.. పథకాలు అమలు చేయడం లేదని.. రాష్ట్రంలో పాలన ఘోరంగా ఉందని.. శాంతిభద్రతలకు తీరని విఘాతం కలుగుతోందని.. ఇలా చాలా రకాల ఆరోపణలు చేస్తున్నారు. సోషల్ మీడియాలో తమ పార్టీ తరఫున ప్రచారం చేస్తూనే ఉన్నారు. కేవలం సోషల్ మీడియా ప్రచారాన్ని మాత్రమే నమ్ముకుంటున్నారు. కానీ దానిని ఎలా తిప్పి కొట్టాలో చంద్రబాబుకు తెలుసు. ప్రస్తుతం చంద్రబాబు చేస్తోంది అదే. ఒక్కమాటలో చెప్పాలంటే జగన్మోహన్ రెడ్డిని ప్రజల్లో ఎలా చులకన చేయాలో ఒక పద్ధతి ప్రకారం చేస్తున్నారు చంద్రబాబు. దానిని గ్రహించలేకపోతోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.సోషల్ మీడియాలోవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారానికి చెక్ చెప్పేందుకు చంద్రబాబు భావిస్తున్నారు. ఒకవైపు అమరావతి రాజధాని నిర్మాణ పనులను శరవేగంగా జరిపిస్తున్నారు. వచ్చే నెలలో ప్రధాని మోదీని తెప్పించి అమరావతిలోని ఐకానిక్ భవన నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు. దానికి మోడీ శంకుస్థాపన చేయనున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నట్లు ఆధారాలతో సహా చూపించగలుగుతున్నారు. ఇంకోవైపు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం వంటివి ఎటువంటి హంగు ఆర్భాటం లేకుండా అమలు చేయగలుగుతున్నారు. దీంతో ప్రజల్లో కూడా ఒక రకమైన సంతృప్తి కనిపిస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయంలోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రచారాలను ఒక పద్ధతి ప్రకారం తిప్పి కొడుతున్నారు. మునిగిపోయింది అమరావతి కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని తేల్చి చెబుతున్నారు. ఇవి ప్రజల్లోకి బలంగా వెళ్తున్నాయి. కానీ వీటిని గుర్తించలేకపోతున్నారు జగన్మోహన్ రెడ్డి. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు సీనియారిటీ, జగన్మోహన్ రెడ్డి అనుభవ లేమి వంటివి స్పష్టంగా కనిపిస్తున్నాయి.

# వృద్ధ మహిళపై చేయిచేసుకున్న ఎస్ఐ శ్రీకాంత్పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

వరంగల్

వరంగల్ ఫోర్ట్ రోడ్డులో అర్ధరాత్రి రోడ్డులోని ఫాస్ట్ ఫుడ్



సెంటర్ నిర్వహిస్తున్న దళిత మహిళ సంద్ర మరియమ్మ, ఆమె కుమారుడు శేఖర్పై ఎస్ఐ శ్రీకాంత్ దాడి చేసినట్లు పిర్యాదు అందింది.తమను కులం పేరుతో దూషించి చేయి చేసుకున్నాడని శేఖర్ చేసిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ శ్రీకాంత్, కానిస్టేబుల్ రాజుపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసారు. కాగా ఎస్ఐ శ్రీకాంత్ కూడా ఫిర్యాదు చేయగా.. మరియమ్మ, ఆమె కుమారుడు శేఖర్పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# ఓబిసి ల అభివృద్ధికి కృషి చేసిన గొప్ప మహనీయుడు బీపీ మండల్

మంథని ప్రతినిధి,

భారత దేశంలోని ఓబిసి సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు ఇవ్వాలని పేర్కొంటు వారి అభివృద్ధికి కృషి చేసిన గొప్ప



మహనీయులు బిందెశ్వరి ప్రసాద్ మండల్(బీపీ మండల్) అని మంథని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొనియాడారు. మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధు ఆదేశాల మేరకు సోమవారం బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతిని బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. మంథని పట్టణంలోని ఆయన విగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాజకీయాలు మాత్రమే శాశ్వతం కాదని ఈ దేశంలో జీవిస్తున్నటువంటి

వెనుకబడిన తరగతుల జీవితాలలో వెలుగులు రావాలని అనేక సందర్భాలలో ఆయన చాటి చెప్పడం జరిగిందన్నారు.రెండవ వెనుకబడిన తరగతుల కమిషన్ చైర్మన్ గా 1990 ఆగష్టు 7వ తేదీన ఆయన ఇచ్చిన కమిషన్ నివేదిక ఆధారంగానే నాటి ప్రధాని విపి సింగ్ మండల్ కమిషన్ సిఫార్సులను అమలుచేస్తున్నామని ప్రకటించడం వలన ఈరోజు భారతదేశంలో దాదాపు 3,600 పైగా కులాలకు రిజర్వేషన్లు అందుతున్నాయని పేర్కొన్నారు. ఆయన ఓబీసీలకు చేసిన సేవలు మరువలేని అన్నారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్.పిఏసిఎస్ మాజీ డైరెక్టర్ గోబ్బురి వంశీ. మంథని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు కనవేన శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు కొండ రవీందర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంథని లక్ష్మణ్, వేల్పుల గట్టయ్య, ఆసిఫ్ ఖాన్, ఇర్ఫాన్, పోలు కనక రాజు లతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సొంత మీడియా దిశగా కవిత

హైదరాబాద్, ఆగస్టు 25, (న్యూస్ పల్స్)

రాజకీయాలు ఒకే విధంగా ఉండవు. ఒకే విధంగా ఉంటే వాటిని రాజకీయాలు వారు. సరిగ్గా ఇదే సమయానికి ఏడాది క్రితం కల్వకుంట్ల కవిత, కల్వకుంట్ల తారకరామారావు ఒక మాటగా, ఒక గొంతుకగా ఉండేవారు. కల్వకుంట్ల కవితను ఢిల్లీలో జైల్లో నుంచి బయటకు తీసుకురావడానికి కల్వకుంట్ల తారకరామారావు విశ్వ ప్రయత్నాలు చేశారు. రోజుల తరబడి హస్తినలో తిష్ట వేశారు. చివరికి కల్వకుంట్ల కవితను బయటికి తీసుకొచ్చారు. జైలు నుంచి బయటికి రాగానే కవిత తన సోదరుడికి రాఖీ కట్టారు. తమ ఇద్దరి మధ్య అనుబంధాన్ని చాటుకున్నారు. ఏమైందో తెలియదు.. ఏం జరిగిందో తెలియదు.. ఇద్దరి మధ్య విభేదాలు పెరిగిపోయాయి. అవి ఊహించని స్థాయికి చేరుకున్నాయి. వాస్తవానికి ఇటువంటి మనస్పర్ధలు గతంలో ఎన్నడు కూడా వారిద్దరి మధ్య రాలేదు. వచ్చే అవకాశాన్ని కూడా వారి తండ్రి కల్పించలేదు. కానీ ఇప్పుడు ఇద్దరి మధ్య అగాధం మరింత పెరిగిపోయింది. అది పూడ్చలేని స్థాయికి చేరుకుంది.కల్వకుంట్ల కవితకు ఒకప్పుడు గులాబీ పార్టీ అనుకూల మీడియా విపరీతమైన ప్రాధాన్యమిచ్చేది. బీభత్సమైన స్పేస్ కల్పించేది. అప్పట్లో కేంద్ర దర్యాప్తు బృందం కవితను అరెస్ట్ చేసినప్పుడు గులాబీ మీడియా పతాక స్థాయి శీర్షికలతో వార్తలను ప్రచురించింది.. ప్రసారం కూడా చేసింది. అక్కడి దాకా ఎందుకు జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా కవితకు గులాబీ మీడియా విపరీతమైన స్పేస్ ఇచ్చింది. ఎప్పుడైతే తన రాజకీయ అడుగులకు కవిత అడ్డు తగులుతున్నారు అనుకున్నారో.. అప్పటినుంచి ఆమె పాత్ర నామ మాత్రమైపోయింది. ఆమెతో తండ్రి కూడా మాట్లాడటం లేదని తెలుస్తోంది. మరోవైపు గులాబీ మీడియా కూడా కవిత వార్తలకు ప్రయారిటీ ఇవ్వడం లేదు. ఇటీవల కవిత మీద ఓ నాయకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై గులాబీ పార్టీ నాయకులు స్పందించలేదు. చివరికి జాగృతి కార్యకర్తలే రంగంలోకి దిగి బీభత్సం సృష్టించారు. ఇంత జరిగినప్పటికీ గులాబీ మీడియా సింగిల్ కాలం వార్తను కూడా ఆమె కోణంలో ప్రచురించలేదు. ప్రసారం చేయలేదు.కవిత ప్రస్తుతం రాజకీయంగా ఇబ్బందికరమైన వాతావరణాన్ని ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆమె కంటూ సొంత మీడియా ఉండాలని.. ఆమె వాదనను, ఆమె వార్తలను సమాజానికి చేరవేయాలంటే ఒక వ్యవస్థ ఉండాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.." గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు బలమైన సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకున్నారు. మీడియా పరంగా కూడా ఆయనకు సపోర్ట్ ఉంది. ఆయన రాజకీయంగా ఎదగడానికి ఎంతో కొంత స్కోప్ ఉంది. అలాంటప్పుడు కవిత కూడా అటువంటి సోషల్ మీడియాను, మీడియాను ఏర్పరచుకోవాలి.

# టీడీపీ, జనసేన మధ్య ప్రకాష్ రాజ్ చిచ్చు...



కాకినాడ, ఆగస్టు 25

ఏపీలోకూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకుంది. మూడు పార్టీల మధ్య సమన్వయం బాగానే ఉంది. ముఖ్యంగా ఏపీ సీఎం చంద్రబాబుకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్. క్షేత్రస్థాయిలో రెండు పార్టీల మధ్య విభేదాలు ఉన్నాయి. కిందిస్థాయితోపాటు ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కొరవడుతోంది. అయినా సరే ఎప్పటికప్పుడు ఇరు పార్టీల అధినేతలు సర్దుబాటు చేస్తూ వస్తున్నారు. మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం నడుస్తుందని.. చంద్రబాబు నాయకత్వంలోనే పనిచేస్తామని పవన్ కళ్యాణ్ పలు సందర్భాల్లో చెప్పుకొచ్చారు. అదే సమయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రానివ్వనని కూడా తేల్చి చెప్పారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ సహకారం కూడా రాష్ట్ర ప్రభుత్వానికి అందుతోంది. తెలుగుదేశం పార్టీకి బిజెపి అన్ని విధాలా సహకారం అందిస్తోంది. కానీ ఎక్కడో లోలోపల గత అనుభవాల దృష్ట్యా.. పవన్ కళ్యాణ్ ను పట్టుకొని బిజెపి పొలిటికల్ డ్రామాకు తెరతీస్తుందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. సరిగ్గా ఇదే అనుమానం వ్యక్తం చేశారు నటుడు ప్రకాష్ రాజ్. పవన్ కళ్యాణ్ పట్ల చంద్రబాబుకు అనుమానం వచ్చేలా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేశారు. అందరూ అనుమానపు చూపులు చూసేలా ఈ ట్వీట్ ఉందిఇటీవల కేంద్ర ప్రభుత్వంఒ వివాదాస్పద బిల్లును ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఏదైనా కేసులో అరెస్ట్ అయిన ప్రజాప్రతినిధులు 30 రోజుల పాటు జైల్లో ఉంటే.. 31 వ రోజు రాజీనామా చేయకుండా పదవి కోల్పోవాల్సి ఉంటుంది. అటువంటి బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదం పొందాక.. ఉభయసభల్లో చర్చించి సవరణలు తీసుకొచ్చి ఆమోదం పొందాలని బిజెపి అధినాయకత్వం భావిస్తోంది. ఈ బిల్లు పరిధిలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులను చేర్చారు. పారదర్శక పాలన, నేర సంస్కృతిని నియంత్రించేందుకే ఈ సంచలన బిల్లు ప్రవేశపెట్టినట్లు బిజెపి చెబుతోంది. అయితే విపక్ష ముఖ్యమంత్రులను, ప్రభుత్వాలను అచేతనంగా చేసేందుకేనని విపక్షాలు అనుమానిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అయితే బిజెపి( విధానాలను ఎప్పుడు వ్యతిరేకిస్తుంటాడు నటుడు ప్రకాష్ రాజ్. అయితే ఈ బిల్లును ఏపీ రాజకీయాలతో ముడి పెడుతూ ప్రకాష్ రాజ్ చేసిన ట్వీట్ సంచలనంగా మారింది. మహాప్రభు నాకు చిన్నపాటి సందేహం. ప్రస్తుత ముఖ్యమంత్రిని, మాజీ ముఖ్యమంత్రిని పక్కకు తప్పించి.. మీకు ఇష్టమైన డిప్యూటీ సీఎంను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకేనా ఈ బిల్లు అంటూ ప్రశ్నించారు. ఇది విపరీతంగా వైరల్ అవుతుంది. కేంద్రం ప్రవేశపెట్టిన బిల్లును ఏపీ రాజకీయాలకు ముడి పెడుతూ ప్రకాష్ రాజ్ సంధించిన ఈ ప్రశ్న ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో విపరీతమైన చర్చకు దారితీస్తోంది. ప్రస్తుతం చంద్రబాబు, పవన్ మధ్య మంచి బంధం కొనసాగుతోంది. కానీ పవన్ చర్యలపై అనుమానం కలిగేలా, కేంద్రంపై చంద్రబాబుకు సందేహం రేగేలా ప్రకాష్ రాజ్ ట్వీట్ ఉంది. ఇప్పటికే బిజెపి చాలా రాష్ట్రాల్లో మిత్రపక్షాల మధ్య అగాధం రేపింది. ఒక పక్షాన్ని నిలువరించేందుకు మరో మిత్రపక్షంతో కుట్ర చేసిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పుడు చంద్రబాబు విషయంలో సైతం పవన్ తో ఆ పని చేయిస్తుందని అర్థం వచ్చేలా ప్రకాష్ రాజ్ ట్వీట్ ఉంది.

# టీడీపి గూటికి వైసీపీ నేత కొడుకు

ఒంగోలు, ఆగస్టు 25,

ఏపీ రాజకీయాల్లో చంద్రబాబుకు సమకాలీకులు చాలామంది ఉన్నారు. కొందరు క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోగా వారి వారసులను బరిలో దించారు. అయితే ఇటువంటి నాయకులంతా ఎక్కువగా తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. ఒకరిద్దరు సైతం ఇతర పార్టీల్లో కొనసాగుతున్నారు. కానీ తమ పిల్లలకు సరైన రాజకీయ భవిష్యత్తు ఇవ్వలేదన్న బెంగ వారిని వెంటాడుతోంది. అటువంటి వారిలో సీనియర్ నేత కరణం బలరాం ఒకరు. ప్రకాశం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకున్నారు బలరాం. 1978లో చంద్రబాబుతో పాటు అసెంబ్లీలో ఎమ్మెల్యేగా అడుగుపెట్టారు. కానీ బలరాం కు ఒక లోటు ఉంది. మంత్రి పదవి నిర్వర్తించలేకపోవడం ఆయనకు ఉన్న లోటు. ప్రస్తుతం తన కుమారుడు వెంకటేష్ కు సరైన రాజకీయ భవిష్యత్తు కల్పించాలన్న ఆలోచనలో ఆయన ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్నారు. కానీ క్రియాశీలకంగా లేరు. వచ్చే ఎన్నికల నాటికి తన కుమారుడికి మంచి అవకాశం చూపించాలన్న ప్రయత్నంలో ఆయన ఉన్నారు.మొన్నటి ఎన్నికల్లో కరణం బలరాం కుమారుడు వెంకటేష్ చీరాల నుంచి పోటీ చేసి ఓడిపోయారు. అప్పటినుంచి ఫుల్ సైలెన్స్ పాటిస్తున్నారు కరణం బలరాం. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత ఓ వివాహ వేడుకలో చంద్రబాబును కలిశారు బలరాం. ఇద్దరూ కొద్దిసేపు ఏకాంతంగా మాట్లాడుకున్నారు. దీంతో బలరాం టిడిపిలోకి ఎంట్రీ ఇస్తారని తెగ ప్రచారం జరిగింది. ఆయన సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉండడంతో తిరిగి చేరిక ఖాయమని టాక్ నడిచింది. అయితే ఏడాది అవుతున్న బలరాం విషయంలో ఎటువంటి కదలిక లేదు. అయితే బలరాం ఒక నిర్ణయానికి వచ్చినట్లు ప్రచారం నడుస్తోంది.రాజకీయాల్లో కరణం బలరాం ది సుదీర్ఘ నేపథ్యం. ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవలందించారు. ప్రకాశం జిల్లాలో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. టిడిపి ఆవిర్భావం నుంచి పనిచేస్తూ వచ్చారు. ప్రకాశం జిల్లాలో పార్టీకి పెద్ద దిక్కుగా ఉండేవారు. కానీ 2019 ఎన్నికల్లో గెలిచిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైపు ఫిరాయించారు. అదే తన తప్పిదంగా బలరాం భావిస్తున్నారు. సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో ఉండి.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో వ్యాపార పరంగా ఇబ్బందులు ఎదురుకావడంతో ఆ పార్టీలో చేరారు. అప్పటినుంచి అయిష్టగానే ఆయన కొనసాగుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో ఆయన పునరాలోచనలో పడ్డారు. తెలుగుదేశం పార్టీని వీడడం తప్పుడు చర్యగా అభిప్రాయపడ్డారు. అందుకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండడం శ్రేయస్కరం కాదని భావిస్తున్నారు. పూర్వాశ్రమం తెలుగుదేశం పార్టీ వైపు ఆయన చూస్తున్నట్లు ప్రచారం నడుస్తోంది.కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు కరణం బలరాం. అప్పట్లో ఒంగోలు పర్యటనకు వచ్చిన ఇందిరా గాంధీ పై దాడికి ప్రయత్నం జరిగింది. ఆమెను కాపాడడం ద్వారా మరింత ప్రాచుర్యం పొందారు బలరాం. 1978లో కాంగ్రెస్ పార్టీ టికెట్ లభించడంతో ఒంగోలు నుంచి పోటీ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీలో అడుగు పెట్టారు. అదే సమయంలో చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి లాంటి నేతలు సైతం తొలిసారిగా ఎమ్మెల్యేలు అయ్యారు. టిడిపి ఆవిర్భావం తర్వాత ఎన్టీఆర్ పిలుపుమేరకు ఆ పార్టీలో చేరారు. వరుసగా ఆ పార్టీ నుంచి ఐదు సార్లు గెలిచారు. 1999లో ఒంగోలు ఎంపీ స్థానానికి పోటీ చేసి గెలిచారు. 2019 ఎన్నికల్లో చీరాల నుంచి చాన్స్ ఇచ్చారు చంద్రబాబు. అయితే జగన్ ప్రభంజనంలో టిడిపి కొట్టుకుపోయింది. కానీ చీరాల నుంచి బలరాం గెలిచారు. కొద్ది రోజులకే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. మొన్నటి ఎన్నికల్లో బలరాంకు బదులు కుమారుడు వెంకటేష్ పూర్తి చేసి ఓడిపోయారు.

గత కొద్దిరోజులుగా కరణం బలరాం తో పాటు కుమారుడు వెంకటేష్ సైలెంట్ గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం అంతంత మాత్రమే. తన పూర్వాశ్రమం అయిన తెలుగుదేశం పార్టీ నుంచి కుమారుడు వెంకటేష్ భవిష్యత్తుపై మంచి భరోసా వస్తే పార్టీ మారడం ఖాయమని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి సంతనూతలపాడు నియోజకవర్గం రిజర్వేషన్ మారుతుందని.. అదే జరిగితే ఆ స్థానం నుంచి తన కుమారుడిని పోటీకి దించాలని బలరాం భావిస్తున్నారట. అందుకే పార్టీ మారేందుకు సిద్ధపడుతున్నారట. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

# ఔటర్ రింగ్ రోడ్ అడుగులు

విజయవాడ, ఆగస్టు 25, అమరావతి ప్రాంత అభివృద్ధి వేగం పెరుగుతోంది. ముఖ్యంగా రాజధానిని చుట్టుముట్టే రహదారి ప్రాజెక్ట్ అయిన అమరావతి అవుటర్ రింగ్ రోడ్ ఇప్పుడు కొత్త దశలోకి అడుగుపెట్టింది. వట్టిచేరుకు, చేబ్రోలు, పరిసర గ్రామాల్లో భూసేకరణ ప్రక్రియ అధికారికంగా ప్రారంభమైంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పొడవు దాదాపు 190 కిలోమీటర్లు ఉండగా, ఇది అమరావతిని విజయవాడ, గుంటూరు, తెనాలి నగరాలతో బలమైన కనెక్టివిటీ కలిగేలా రూపుదిద్దుకుంటోంది. ఒకప్పుడు 70 మీటర్ల వెడల్పుతో ఆమోదం పొందిన ఈ రహదారి, ఇప్పుడు 140 మీటర్ల వెడల్పుతో నిర్మించబడబోతోంది. ఈ నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఆమోదం తెలిపింది, దీంతో ఈ ప్రాజెక్ట్ మరింత ఆధునికత, భవిష్యత్ అవసరాలకు సరిపోయేలా తీర్చిదిద్దబడుతోంది. అమరావతి అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ఈ కీలక నిర్ణయం వెనుక ఉన్న కారణం భవిష్యత్ దృష్టి. మొదట్లో 70 మీటర్ల వెడల్పుతో సిక్స్-లేన్ రోడ్‌గా నిర్మాణం జరగాల్సి ఉన్నప్పటికీ, భవిష్యత్‌లో ట్రాఫిక్ పెరుగుదల, రహదారి వినియోగం దృష్ట్యా సిఎం చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించి, 140 మీటర్ల వెడల్పు కలిగిన రహదారికి గ్రీన్ సిగ్నల్ తెప్పించారు. ఈ మార్పు వల్ల కేవలం రహదారిగా కాకుండా స్మార్ట్ రోడ్ గా మారబోతోంది. రోడ్ ఇరువైపులా సర్వీస్ లేన్లు, వాణిజ్య అభివృద్ధికి అనువైన జోన్లు, భవిష్యత్‌లో 8 లేన్ల విస్తరణకు తగిన స్థలాన్ని ఈ డిజైన్ కల్పిస్తోంది. ప్రస్తుతం వట్టిచేరుకు, చెబ్రోలు, పక్క గ్రామాల్లో సర్వే పనులు జరుగుతున్నాయి. గ్రామాల్లోని రైతులు, భూస్వాములతో చర్చలు జరిపి, నష్టపరిహారం ప్యాకేజీలపై అవగాహన కల్పిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ వల్ల వచ్చే మార్పులు స్థానికులకు కొత్త అవకాశాలను తెరవనున్నాయి. రియల్ ఎస్టేట్ రంగం ఇప్పటికే ఈ ప్రాంతాలపై దృష్టి పెట్టింది. కొత్త రహదారులు, మెరుగైన కనెక్టివిటీతో రాబోయే రోజుల్లో అమరావతి ప్రాంతం మరింత వేగంగా అభివృద్ధి చెందనుంది. అమరావతి ప్రాజెక్ట్‌లో ప్రత్యేకత ఏమిటంటే, ఇది కేవలం రాజధాని నగరాన్ని మాత్రమే కాదు, విజయవాడ, గుంటూరు, తెనాలి వంటి కీలక నగరాలను కూడా కలుపుతుంది. ఈ రహదారి ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. ఉదాహరణకు, గుంటూరులో నుండి అమరావతికి వెళ్లడానికి ఇంతకుముందు పట్టే సమయం సగానికి తగ్గిపోతుంది. అదనంగా, రెండు లింక్ రోడ్లు కూడా నిర్మించబడతాయి. ఒక లింక్ రోడ్ చినకాకాణి నుంచి తెనాలి వరకు, మరొకటి నరకోడూరు సమీపంలో గుంటూరును కలుపుతూ ఉంటుంది. ఈ లింక్ రోడ్లు ప్రాంతీయ రహదారి నెట్‌వర్క్‌ను బలోపేతం చేసి, ప్రజల రాకపోకలను మరింత సులభతరం చేస్తాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత, అమరావతి పరిసర ప్రాంతాల ఆర్థిక దృశ్యం పూర్తిగా మారిపోతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. పరిశ్రమలు, ఐటీ సెక్టార్, విద్యా సంస్థలు, హాస్పిటాలిటీ రంగం ఈ ప్రాంతాల వైపు ఆకర్షితమవుతాయి. భూసేకరణ వల్ల తక్షణం కొన్ని సవాళ్లు ఎదురైనా, దీర్ఘకాలిక దృష్టిలో ఇది ప్రాంత అభివృద్ధికి పునాది అవుతుంది. ఆధునిక రహదారులు కేవలం ప్రయాణ సౌకర్యాన్ని మాత్రమే కాదు, పెట్టుబడులను ఆకర్షించే శక్తిగా కూడా పనిచేస్తాయి. భూసేకరణ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా రాష్ట్ర ప్రభుత్వం పర్యవేక్షిస్తోంది. భూమి కోల్పోతున్న వారికి తగిన నష్టపరిహారం అందేలా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి సమన్వయంతో ముందుకు సాగుతున్న ఈ ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ఒక మైలురాయిగా నిలవనుంది. ప్రాజెక్ట్ భవిష్యత్‌లో విస్తరణకు అనువుగా డిజైన్ చేయబడింది. వచ్చే 20 నుంచి 30 ఏళ్లలో ట్రాఫిక్ పెరుగుదల, జనాభా వృద్ధి దృష్ట్యా ఈ రహదారి సామర్థ్యాన్ని రెట్టింపు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇది సస్టైనబుల్ డెవలప్‌మెంట్ కు ఒక మంచి ఉదాహరణగా నిలుస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్ట్ చుట్టూ ఉత్సాహం నెలకొంది. స్థానిక వ్యాపారులు, పెట్టుబడిదారులు ఈ ప్రాంతంలో ప్రాజెక్టులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ రహదారి వల్ల రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా, ఆర్థిక అవకాశాలు కూడా విస్తరించనున్నాయి. గుంటూరు, తెనాలి, విజయవాడ ప్రాంతాల రైతులు తమ పంటలను వేగంగా, తక్కువ ఖర్చుతో మార్కెట్లకు తీసుకెళ్లగలరు. రవాణా ఖర్చులు తగ్గడం వలన వ్యాపారాలు లాభాలు పొందుతాయి. సమగ్రంగా చూస్తే, అమరావతి ప్రాజెక్ట్ కేవలం ఒక రహదారి కాదు, ప్రాంత అభివృద్ధి పథానికి మార్గదర్శకం. భవిష్యత్ అవసరాలకు సరిపోయేలా, సాంకేతికత, ఆధునికత కలగలిసిన ప్రణాళికతో అమరావతి ప్రాంతానికి కొత్త ఊపిరి ఇస్తోంది. రాబోయే సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్ పూర్తి అయిన తర్వాత, అమరావతి రాజధాని ప్రాంతం దేశంలోని ఆధునిక నగరాల సరసన నిలుస్తుందనడం అతిశయోక్తి కాదు.

## శ్రీవారి సుప్రభాత సేవలో నటుడు జయం రవి

తిరుమల

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని సినీ నటుడు జయం రవి దర్శించుకున్నారు.ఈరోజు ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు చేతలు మీదుగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

తిరుపతి

ఎమ్మెల్యే అరణి శ్రీనివాసులు చేతలు మీదుగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ ప్రారంభం కానుంది. క్యూఆర్ కోడ్ తో స్మార్ట్ కార్డులను ప్రభుత్వం తయారు చేసింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ క్యూఆర్ కోడ్ తో అక్రమాలకు చెక్ పెట్టవచ్చు. నగరంలో 66,243 స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నామని అన్నారు. నగరంలోని 102 చౌకదుఖాణాల ద్వారా రేషన్ సరుకులు లబ్దిదారులకు చేరవేస్తున్నాం. రేషన్ సరుకులు పారదర్శకంగా అందించేందుకు స్మార్ట్ కార్డులను ప్రభుత్వం తీసుకొచ్చింది:. కొత్త రేషన్ కార్డులు వచ్చే నెల ( సెప్టంబర్ ) నుంచి అందిస్తాం. కొత్త రేషన్ కార్డుల నమోదు నిరంతర ప్రక్రియ...ఆందోళన చెందాల్సిన పని లేదని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం కొత్త కార్డులు ప్రజలకు ఇవ్వలేదు. వైసిపి పాలనలో రేషన్ బియ్యం అక్రమంగా తరలించి పేదల పొట్ట కొట్టారు:. రేషన్ అక్రమాలకు తావు లేకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం స్మార్ట్ కార్డులు తీసుకొచ్చిందని అన్నారు.

## శ్రీవారి సేవలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తిరుమల

తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దర్శించుకున్నారు.ఈరోజు ఉదయం శ్రీవారి సుప్రభాత సేవలో కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా?.. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.అనతరం ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ..

స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, .ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అలాగే... పేహేల్గం సంఘటన తర్వాత ఆపరేషన్ సింధూర్ తో మన దేశ సైనికులు వీరోచిత పోరాటంతో ఉగ్రవాదులని మట్టికరిపించి దేశ ప్రతిష్ఠని పెంచారన్నారు. వారికి శ్రీవారి అశిస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు.

## భారీ చోరీ.. కంటైనర్ నుంచి 255 ల్యాప్ టాపులు మాయం

బాపట్ల

బాపట్ల జిల్లా మేదరమెట్ల వద్ద భారీ చోరీ జరిగింది. ముంబయి నుంచి చెన్నైకి ఒక కంపెనీకి చెందిన ఎలక్ట్రానిక్ వస్తువులను తరలిస్తున్న ఓ కంటైనర్లోని 255 ల్యాప్ ట్యాప్ లను దుండగులు అపహరించారు. చిన్న కొత్తపల్లి వద్ద కంటైనర్ అలారం బ్రేక్ అయినట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. అప్పటికే లారీ డ్రైవర్, క్లీనర్ పరారయ్యారు. చోరీకి గురైన ల్యాప్ ట్యాపుల విలువ సుమారు రూ. 1.85 కోట్లు ఉంటుందని వెల్లడించారు.

## కుక్కలకే కాదు.. ఆవుకు కూడా ఇంత ప్రేమ ఉంటుందా..!

వికారాబాద్

ప్రేమ, అనుబంధం, అప్యాయత అనే బంధాలు మనుషుల మధ్యనే ఉంటాయనుకోవడం తప్పు. సాధారణంగా అందరూ కుక్కలను విశ్వాసానికి ప్రతీకగా భావిస్తాం. అయితే కుక్కల తరహాలోనే ఓ రైతు కుటుంబంపై ఆవు ముందు మనుషుల ప్రేమ కూడా తక్కువే అని జంతు ప్రేమికులు భావిస్తున్నారు. ఇది ఎక్కడ అంటే.. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం గుంతబాప్పల్లి గ్రామంలో

మనుషుల కంటే స్వచ్ఛంగా, కల్మషరిహితంగా ఆవు,లెక్కడుదల మధ్యనే ఆ రైతు దస్తప్ప గౌడ్ అనే వ్యక్తి కుటుంబం బంధాలు ఉంది.ఆ రైతు కుటుంబంలో ఓ మనిషిలా కలిసి మెలిసి ఉంటుంది.పిల్లలు స్టడీ చేసేటప్పుడు డిస్టర్బ్ చేయకుండా పిల్లలు పక్కలొచ్చి పండుకుంటాయి. ఆ రైతు కుటుంబ సభ్యుల చాపపై నిద్రిస్తున్న సమయంలో వారికి డిస్టర్బ్ చేయకుండా మధ్యనే ఆవు కూడా వారితో కలిసి నిద్రిస్తుంది.పిల్లలు అమ్మ పాలు తాగే మాదిరిగా ఆవుకు కూడా తాగుతున్నారు. ఆ రైతు కుటుంబం సైతం ఆవును అంతే ప్రేమగా చూసుకుంటుంది. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.ఆవుకు రైతు కుటుంబం మధ్య ఉన్న అప్యాయతకు నెటిజన్లు ఫిదా అయ్యారు.

## ప్లైవుడ్ గోడౌన్లో భారీ అగ్నిప్రమాదం

రంగారెడ్డి

మైలార్దేవ్పల్లిలో కాటేదాన్ ప్రాంతంలో ఓ ప్లైవుడ్ గోడౌన్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా ప్రయత్నించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## స్కూల్ బస్సు ఢీకొని వ్యక్తి మరణం

బాపట్ల

స్కూల్ బస్సు ఢీకొన్న ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు... బాపట్ల పట్టణంలోని సోమవారం ఉదయం నారాయణ స్కూల్ బస్సు వేగంగా దూసుకు వచ్చి బైక్ పై వెళుతున్న వ్యక్తిని ఢీ కొట్టింది ఈ ఘటనలో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. నారాయణ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్య కారణంగా ఒక ఇంటిలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటన జరిగిన వెంటనే స్కూల్ బస్సు డ్రైవర్ బస్సును అక్కడ వదిలేసి పారిపోయాడు. బాపట్ల పట్టణంలో నారాయణ స్కూల్ బస్సు లు వల్ల ట్రాఫిక్ అంతరాయం ప్రతిరోజు జరుగుతూనే ఉంది.. డ్రైవర్లు నిర్లక్ష్యంగానే ప్రజలతో గొడవ పడుతూ ప్రతిరోజు ఇదే తంతు. ఏమైనా అంటే మాది నారాయణ స్కూల్ అని అహంకారంగా జవాబు ఇచ్చే వారు. జిల్లాలో స్కూల్ ఫిట్నెస్ బస్సులు ఎన్ని ఉన్నాయి ఫిట్నెస్ లేని బస్సులు ఎన్ని ఉన్నాయని ఇంకా లెక్క తేలాల్సి ఉంది. ఘటన స్థలానికి వెంటనే చేరుకుని బాపట్ల పట్టణ సీఐ పీ రాంబాబు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. స్కూల్ బస్సును స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు..

## కొండా సురేఖ ముఖ్యఅనుచరుడిపై వరుస పిర్యాదులు గన్ మెన్ల తొలగింపు

వరంగల్ మంత్రి కొండా సురేఖ ముఖ్య అనుచరుడు నవీన్ రాజ్ ఆడియో కాల్ లీక్ కలకలం రేపింది. లారీ ఓనర్స్ అసోసియేషన్ మాజీ ప్రెసిడెంట్ ఫిరోజ్ అలీకి ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేసి, నవీన్ రాజ్ బూతులు తిట్టాడు. గత మంగళవారం విధుల్లో ఉన్న హన్మకొండ సీఐపై దురుసుగా ప్రవర్తించాడు. దీంతో నవీన్ రాజ్కు ఉన్న 1+1 ఇద్దరు గన్మెన్లను తొలగించి, హెడ్ క్వార్టర్స్లో రిపోర్ట్ చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలు ఇచ్చారు. పలు భూ తగాదాలు, వ్యాపార తగాదాలలో తల దూర్చుతున్న నవీన్ రాజ్ పై వరంగల్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు వరుస ఫిర్యాదులు చేసారు.

## గ్రీవెన్స్ డే బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

జగిత్యాల,అనేక రకాల సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితులకు సత్వర న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవడమే గ్రీవెన్స్ డే ముఖ్య లక్ష్యమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో ఎస్పీ గారు స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# నోట్లో గుడ్డలు కుక్కి భర్తను చితక్కొటిన భార్య

### భార్య చేతిలో చావు దెబ్బలు తిన్న భర్త

### భార్య దెబ్బలు తాళ్లలేక ఆసుపత్రి పాలైన గంగారాం

సత్తుపల్లి: .ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వీఎం బంజర్ పంచాయితీలోని జంగాల కాలానికి చెందిన 51 ఏళ్ల గంగారాం తన భార్య చేతిలో చావు దెబ్బలు తిన్నాడు. గంగారాం,లక్ష్మి ఇద్దరు దంపతులు జంగాల కాలనీ లో 35 ఏళ్లుగా నివాసం ఉంటున్నారు.అయితే గంగారాం మద్యానికి బానిస కావటం తో గత కొంతకాలంగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి.

రెండు రోజుల క్రితం లక్ష్మి తనకు దెయ్యం పట్టింది అని పెద్ద పెద్దగా కేకలు వేస్తూ భర్త పడుకున్న సమయంలో నోటిలో గుడ్డలు కుక్కి చితక కొట్టింది. చేతులతో కర్రతో దాడి చేసింది.భార్య దాడితో తీవ్రంగా గాయపడి కేకలు వేయడంతో బంధువులు గమనించి గంగారాం ను హాస్పటల్ కు తరలించారు.

తన భార్య తనను తీవ్రంగా కొట్టిందని,చిత్ర హింసలకు గురి చేసిందని,నోట్లో గుడ్డలు కుక్కి చేతులు విరిచి ఇనుప రాడ్డు తో దాడికి పాల్పడింది అని వీ.ఎం. బంజర్ పోలీస్ లకు భర్త గంగారాం పిర్యాదు చేశాడు.బాధితుడి పిర్యాదు తో భార్య లక్ష్మి పై పోలీస్ లు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. గంగారాం కు పక్కటెముకలు విరిగి తీవ్ర గాయాలు అవ్వటం తో చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు..

# గణేశ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి. ఎస్సై కొట్టే ప్రసాద్.

కమాన్ పూర్

వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాల్లో ఏర్పాటు చేసే వారు తప్పకుండా అనుమతి తీసుకోవాలి అని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఏర్పాటు చేసుకునేవారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి



తీసుకోవాలన్నారు. విగ్రహాలకు జియో టాకింగ్ చేయడం జరుగుతుందని నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకునే బాధ్యత ఆయా గణేశ కమిటీల పై ఉందని అన్నారు. గణేష్ మండపాల వద్ద మూడు ముక్కలాట గాని రాత్రిపూట డీజే సౌండ్ గానీ ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలకు ఆజ్యం పోస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ మండపాలకు తప్పనిసరిగా విద్యుత్ శాఖ అధికారులతో అనుమతి తీసుకొని పెట్టాలని అన్నారు. లక్కీ డ్రా లు గాని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ రహీం తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

మంథని నకాలంలో రైతులకు ఎరువులను అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ విమర్శించారు. సోమవారం మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎదుట సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ రైతులకు ఎరువుల సరఫరా విషయంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకుంటున్నాయని,కానీ క్షేత్రస్థాయిలో రైతాంగానికి ఎరువులు అందడం లేదని విమర్శించారు. రైతు సహకార సంఘంలో యూరియా అందుబాటులో ఉన్నదని యూరియా కొరత లేదని రాష్ట్రంలో మంత్రులు, అధికార పార్టీ నాయకులు, అధికారులు పత్రికలలో ప్రకటనలు ఇస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని కానీ ఈరోజు మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో ఒక్క యూరియా బస్తా లేదని ఆరోపించారు.రైతులు వ్యవసాయ పనులు వదులుకొని ఉదయం నుండి సహకార సంఘాల చుట్టూ తిరుగుతూ పడిగాపులు కాస్తున్నారని అన్నారు. కోరమండల్ మరియు ఇతర ఫెర్టిలైజర్ షాపు యజమానులు ఇతర ఎరువుల బస్తాలు కొనుగోలు చేస్తేనే యూరియా బస్తాలు ఇస్తామని షరతులు పెడుతున్నారని ఇతర పెస్టిసైడ్ మందులను అంటగడుతున్నారని ఆరోపించారు. అధికారులు ఫెర్టిలైజర్ షాప్ యజమానులు కుమ్మక్కై రైతుల నోట్ల మట్టి కొడుతున్నారని అన్నారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని ఇప్పటికైనా అధికార యంత్రాంగం దృష్టిసారించి రైతాంగానికి యూరియా అందించాలని లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# బెట్టింగ్ యాప్.. ఫస్ట్ వికెట్ కాంగ్రెస్ ఎమ్మెల్యే

బెంగళూరు, ఆగస్టు 25

కళ్ళు చెదిరే నోట్ల కట్టలు. అన్ని 500 రూపాయలే. ఇదేదో మాఫియా వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసి స్వాధీనం చేసుకున్న డబ్బు కాదు. సంఘ విద్రోహ శక్తుల నుంచి స్వీకరించింది కాదు.. ఒక ఎమ్మెల్యే డెన్ నుంచి బయటికి లాగింది.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 12 కోట్లు.. మొత్తం నగదే. దీనికి తోడు ఆరు కోట్ల బంగారు ఆభరణాలు కూడా.. ఈ స్థాయిలో నగదు, బంగారం ఒక ఎమ్మెల్యే దగ్గర్నుంచి లభించింది. ఆ ఎమ్మెల్యే పేరు కేసి వీరేంద్ర పప్పీ.. అతడు కర్ణాటక కాంగ్రెస్ పార్టీ నుంచి గత ఎన్నికల్లో గెలిచాడు. మొదటినుంచి కూడా ఆన్లైన్ బెట్టింగ్ నిర్వహించడంలో పప్పీ సిద్ధహస్తుడు. సరిగ్గా నరేంద్ర మోడీ తీసుకొచ్చిన చట్టాన్ని నిన్ననే రాష్ట్రపతి ఆమోదించారు. ఆన్లైన్ బెట్టింగ్ బిల్లుపై సంతకం చేశారు. సంతకం చేయడం ఆలస్యం ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ విరుచుకుపడింది. భారీ స్థాయి నెట్వర్క్ ను బద్దలు కొట్టింది.పప్పీ సిక్కిం లో అరెస్టయ్యారు. గత కొద్దిరోజులుగా కేంద్ర దర్యాప్తు సంస్థ విస్తృతంగా దేశవ్యాప్తంగా సోదాలు చేస్తోంది. ఇందులో భాగంగానే పప్పీ బాగోతం బయటపడింది. ఈ దర్యాప్తులో భారీగా అక్రమ నెట్వర్క్ బయటపడింది. దుబాయిలో అంతర్జాతీయంగా నిర్వహిస్తున్న క్యాసినోలు.. గేమింగ్ కార్యకలాపాలు.. అక్రమ వ్యవహారాలు చాలావరకు బయటపడ్డాయి.. కేంద్ర దర్యాప్తు సంస్థ గత కొద్దిరోజులుగా సిక్కిం, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, గోవా వంటి ప్రాంతాల్లో సిద్ధంగా దాడులు నిర్వహించింది. ముఖ్యంగా గోవాలోని పప్పీస్ క్యాసినో గోల్డ్, ఓషన్ రివర్స్ క్యాసినో, పప్పీస్ క్యాసినో ప్రైడ్, ఓషన్ సెవెన్ క్యాసినో, బిగ్ డాడి క్యాసినో వంటి వాటిపై దాడులు చేసింది.. ఈ దాడుల్లో కేసి వీరేంద్ర బాగోతాలు బయటపడ్డాయి. అతడు కింగ్ 567, రాజా 567 వంటి బెట్టింగ్ వెబ్ సైట్ లు నిర్వహిస్తున్నాడు.తడు సోదరుడు తిప్పేస్వామి దుబాయ్ కేంద్రంగా కాల్ సెంటర్ సేవలు.. గేమింగ్ కార్యకలాపాలు.. ఇతర వ్యవహారాలకు సంబంధించిన సంస్థలను చూసుకుంటున్నాడు.. అధికారులు స్వాధీనం చేసుకున్న పన్నెండు కోట్ల నగదులో కోటి వరకు విదేశీ కరెన్సీ ఉంది.. ఆరు కోట్ల విలువైన బంగారు ఆభరణాలలో 10 కిలోల వెండి ఆభరణాలు ఉన్నాయి. విలాసవంతమైన వాహనాలు ఉన్నాయి.. దీనికి తోడు ఎంజీఎం, బిల్లా జియో, మెట్రోపాలిటన్, మెరీనా, క్యాసినో జువెల్ వంటి అంతర్జాతీయ క్యాసినో మెంబర్షిప్ కార్డులు ఉన్నాయి. తాజ్, హయత్, దీ లీలా వంటి లగ్జరీ హోటల్లో మెంబర్షిప్ కార్డ్స్ లు కూడా ఉన్నాయి.అత్యధిక వ్యాల్యూ ఉన్న క్రెడిట్, డెబిట్ కార్డులు కూడా ఉన్నాయి. ఇంతే కాదు సిక్కిం రాజధాని గ్యాంగ్ టాక్ లో ఒక కాసినో ను లీజుకు తీసుకొని.. నడిపించే ప్రయత్నాలలో వీరేంద్ర ఉన్నట్టు తెలుస్తోంది. వీరేంద్రకు సోదరుడైన కేసీ నాగరాజ్, మేనల్లుడు పృథ్వీ ఎన్ రాజ్ కు సంబంధించిన 17 బ్యాంకు ఖాతాలను, రెండు లాకర్లను కేంద్ర దర్యాప్తు సంస్థ స్తంభింపజేసింది.. వారికి సంబంధించిన ఆస్తి పత్రాలను కూడా తమ స్వాధీనం చేసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యేను సిక్కిం రాజధాని మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. విచారణ కోసం కర్ణాటక రాజధానికి తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

# పదేళ్లలో 32 వేల కిలోల బంగారం సీజ్

ముంబై, ఆగస్టు 25,

క్కలు చూస్తే చుక్కలు కనిపిస్తాయి. మాకో లెక్కుంది.. కానీ బంగారం మాత్రం లెక్క పెట్టలేనంత ఉంది అంటోంది కేంద్ర ఆర్థిక శాఖ. ఒకటి కాదు రెండు కాదు?వేల కిలోల బంగారం పట్టుబడింది. అది కూడా మన దేశంలోనే! నమ్మలేకపోతున్నారా? ఇది కేంద్ర ఆర్థిక శాఖ చెప్పిన పచ్చి నిజం. గత పదేళ్లలో అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ పసిడి కొండకు సంబంధించిన లెక్కలను వెల్లడించింది. వేల కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది.కిలో బంగారం చూసి ఉంటారు. నగల షాపుకు వెళితే పది కిలోల నుంచి మహా అయితే వంద కిలోల బంగారు నగల దాకా చూసి ఉంటారు. అయితే కేంద్ర ఆర్థిక శాఖ దగ్గరున్న పసిడి కొండను చూస్తే కళ్లు తిరిగి పడిపోవడం ఖాయం. దేశవ్యాప్తంగా అక్రమంగా తరలిస్తూ పట్టుబడ్డ బంగారం?ప్రభుత్వం దగ్గర గుట్టలుగుట్టలుగా పేరుకుపోయింది. అది ఏకంగా పుత్తడి కొండంత అయింది. గత పదేళ్లలో అధికారులు సీజ్ చేసిన బంగారం?అక్షరాలా 31,772.34 కిలోలట..! 2015 నుంచి 2025దాకా పట్టుబడ్డ గోల్డ్ ఇది. అత్యధికంగా 2023?24లో 4,971.68 కిలోల బంగారం సీజ్ చేశారు అధికారులు. దీనికి సంబంధించి 35,888 కేసులు నమోదు చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ?తాజాగా విడుదల చేసిన లెక్కల్లో తెలిపింది.

ఏ సంవత్సరంలో ఎంత మొత్తంలో సీజ్ చేశారంటే

| | |
|---|---|
| 2015-16 | 2,972.07 కిలోల గోల్డ్ సీజ్ |
| 2016?17 | 1,520.24 కిలోలు |
| 2017?18 | 3,329.46 కిలోలు |
| 2018?19 | 4,292.29 కిలోలు స్వాధీనం |
| 2019?20 | 3,626.85 కిలోలు |
| 2020?21 | 1,944.39 కిలోల బంగారం |
| 2021?22 | 2,172.11 కిలోలు |
| 2022?23 | 4,342.85 కిలోలు |
| 2023?24 | 4,971.68 కిలోల గోల్డ్ సీజ్ |
| 2024?25 ? | 2,600.40 కిలోల బంగారం సీజ్ |

బంగారం అక్రమ తరలింపునకు సంబంధించి? 2015?16లో 2,815 కేసులు నమోదు కాగా, 2,972.07 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2016?17లో కేసుల సంఖ్య 1,573కి తగ్గినా, 1,520.24 కిలోల బంగారం పట్టుబడింది. 2017?18లో 3,131 కేసులతో పాటు 3,329.46 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2018?19లో కేసులు 5,092కి పెరిగి, 4,292.29 కిలోల బంగారం సీజ్ చేశారు. 2019?20లో 4,784 కేసులు నమోదై 3,626.85 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2020?21లో కేసుల సంఖ్య 2,034కి తగ్గి, 1,944.39 కిలోల బంగారం మాత్రమే పట్టుబడింది. 2021?22లో 2,236 కేసులతో 2,172.11 కిలోల బంగారం స్వాధీనం కాగా, 2022?23లో కేసులు 4,619కి పెరిగి, 4,342.85 కిలోల బంగారం సీజ్ చేశారు. అత్యధికంగా 2023?24లో 6,599 కేసులు నమోదు కాగా, 4,971.68 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు. 2024?25లో కేసుల సంఖ్య 3,005గా ఉండగా, 2,600.40 కిలోల బంగారం స్వాధీనం చేసుకున్నారు.సాధారణ సమయాల్లో అక్రమంగా తరలించే బంగారం పట్టుబడితే దాన్ని ఇన్‌కంట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కు అప్పగిస్తారు పోలీసులు. అలాగే స్మగుల్డ్ గోల్డ్, ఇక ఎన్నికల సమయాల్లో పట్టుబడ్డ గోల్డ్‌ని కూడా ఐటీ శాఖకు అప్పగిస్తారు. ఐటీ డిపార్ట్‌మెంట్ దానిపై విచారించి, అది సక్రమమే అని తేలితే, ఓనర్లకు ఆ బంగారాన్ని అప్పగిస్తుంది. అయితే గత పదేళ్లలో దాదాపు 32 వేల కిలోల బంగారం ఐటీ శాఖ దగ్గరే ఉండిపోయిందంటే, ఆ గోల్డ్‌ని ఎవరూ క్లెయిమ్ చేసుకోలేదనే అర్థం. అంటే దేశంలో అక్రమంగా ఎంత బంగారపు లావాదేవీలు జరుగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. దీని విలువ 32 వేల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా.ఈ గణాంకాలు చూస్తే, కొన్ని సంవత్సరాల్లో కేసుల సంఖ్య తగ్గినా, బంగారం స్వాధీనం పరిమాణం ఎక్కువగా ఉండటం గమనించదగ్గ విషయం. ఇది అక్రమ రవాణా మార్గాల్లో మార్పులు, తనిఖీల తీవ్రత, అంతర్జాతీయ ధరల ప్రభావం వంటి అంశాల మీద, గోల్డ్ స్మగ్లింగ్ ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# కస్టమర్లకు టెలికాం ప్రొవైడర్ల షాక్...

ముంబై, ఆగస్టు 25,రోజులు పెరుగుతున్న కొద్ది ఇంటర్నెట్ ధరలు పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొన్నటి వరకు అతి తక్కువ ధరకే అన్లిమిటెడ్ డేటాను పొందిన వినియోగదారులు రానున్న రోజుల్లో ఎక్కువ ధర పెట్టి డేటాను వినియోగించే పరిస్థితి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కొందరు టెలికాం నిపుణులు చెబుతున్నారు. రెండేళ్ల కింద ఉన్న టెలికాం ధరలకంటే ఇప్పుడు ఎక్కువగా పెరిగాయి. ఇప్పుడు మళ్లీ పెరిగే అవకాశం ఉందని తెలుస్తుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. త్వరలో జియో, ఎయిర్టెల్ రీఛార్జ్ ధరలు పెంచే అవకాశాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కొన్ని ముఖ్యమైన ప్లాన్లను రద్దు చేశాయి. ఆ వివరాల్లోకి వెళితే..జియో మార్కెట్లోకి వచ్చినా కొత్తలో అతి తక్కువ ధరకే రీఛార్జ్ ప్లాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో చాలామంది ఇతర నెట్వర్క్ ఉన్నవారు జియో కి మారి తక్కువ ధరకే రీఛార్జ్ ను పొందారు. అయితే కొందరు ఎయిర్టెల్ నెట్వర్క్ ను కూడా వాడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో మిగతా నెట్వర్క్ లు అన్ని తగ్గిపోయి జియో, ఎయిర్టెల్ మధ్య పోటాపోటీ నెలకొంది. ధరలు సైతం ఈ రెండు నెట్వర్క్ లు సమానంగా పెంచుతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఒక నెట్వర్క్ ధరలు పెంచితే.. మరో నెట్వర్క్ వినియోగదారులు మారేవారు. కానీ ఇప్పుడు సంస్థలు అన్నీ కలిసి ఒకేసారి ధరలు పెంచుతున్నాయి .వచ్చే ఆరు నెలల్లో ఈ రెండు నెట్వర్క్ ల ధరలు పెరిగే అవకాశాలు ఉన్నాయని టెలికాం నిపుణులు తెలుపుతున్నారు. అయితే తాజాగా ఈ రెండు సంస్థలకు చెందిన ముఖ్యమైన రీఛార్జ్ ప్లాన్లను రద్దు చేశారు. జియో లో రూ. 209 రీఛార్జ్ ను రద్దు చేసింది. ఈ అమౌంట్ తో రీఛార్జ్ చేసుకుంటే ప్రతిరోజు ఒక జిబి డేటా వచ్చేది. ఇలా 22 రోజులపాటు గడువు ఉండేది. అలాగే రూ.249 రీఛార్జ్ ప్లాన్ కూడా రద్దు చేసింది. దీనిని రీచార్జ్ చేసుకుంటే ప్రతిరోజు ఒక జీబీ డేటా తో 28 రోజులపాటు వ్యాలిడిటీ ఉండేది. అయితే వీటి స్థానంలో ప్రస్తుతం రూ. 299 చేర్చింది. దీన్ని రీఛార్జ్ చేసుకుంటే ప్రతిరోజు 1.5 జిబి తో 28 రోజుల గడువు ఉంటుంది. గతంలో కంటే ఇప్పుడు వినియోగదారులు దాదాపు 50 రూపాయలు ఎక్కువ చెల్లించాల్సి వస్తుంది. గడువు తేదీ అలాగే ఉన్నా.. 500 ఎంబి డేటాను పెంచారు.

సంస్థ కూడా రూ.299 ప్లాన్ ను ఇప్పటికే అందుబాటులోకి తీసుకువచ్చింది. అయితే ఇప్పుడు ఎయిర్టెల్ సిమ్ ఉన్నవారు దీనినే రీఛార్జ్ చేసుకోవచ్చని అంటున్నారు. ప్రస్తుతం ఉన్న ప్లాన్ల ధరలు మరో ఆరు నెలల్లో పెరిగే అవకాశం ఉందని టెలికాం నిపుణులు తెలుపుతున్నారు.

# పీసీసీ చీఫ్ వ్యాఖ్యలపై భగ్గుమన్న కొత్తపల్లి బిజెపి శ్రేణులు

### మహేష్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం

కరీంనగర్ ఆగస్టు 25

బిజెపి పార్టీపై , కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై కొత్తపల్లి బిజెపి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు భగ్గుమన్నారు. మహేష్ గౌడ్ వ్యాఖ్యలను నిరసిస్తూ, ఖండిస్తూ సోమవారం రోజున ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కుంట తిరుపతి మాట్లాడుతూ పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ కు మతిభ్రమించినట్లు ఉందన్నారు. బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలను మండల శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఓట్ చోరీతో బిజెపి గెలిస్తే, కాంగ్రెస్ కూడా ఓట్ చోరీతో గెలిచిందా అనే విషయంపై మహేష్ గౌడ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మహేష్ గౌడ్ వి దిమాక్ లేని మాటలని , ఓట్ చోరీ జరిగితే తెలంగాణలోబీజేపీ 8 పార్లమెంట్ సీట్లు ఎందుకు వస్తాయి..?అని ఆయన ఘాటుగా



విమర్శించారు. ప్రజల కోసం, హిందుత్వం కోసం , దేశం కోసం , దేవుళ్ళ కోసం బిజెపి ఆలోచన చేస్తుంది , కొట్లాడుతుంది. వీటి కోసం బీజేపీ పని చేయడం తప్పు...? బిజెపి గురించి దేశ ప్రజలకు అర్థమైంది కాబట్టి వరుసగా మూడోసారి కేంద్రంలో అధికారంలోకి వచ్చిందని తెలిపారు. 55 ఏళ్లు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ గురించి ప్రజలకు అర్థమైంది కాబట్టి కాంగ్రెస్ అడ్రస్సును ప్రజలు దేశవ్యాప్తంగా గల్లంతు చేశారన్నారు. ఆరూ గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలను నమ్మించి మోసం చేసి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ మోసం ప్రజలకు అర్థమైందని, ప్రజలు కాంగ్రెస్ పై తిరగబడే స్థితులు నేడు రాష్ట్రంలో ఉన్నాయన్నారు. అందుకే ప్రజల దృష్టిని మరల్చడానికి జనహిత యాత్ర పేరిట కాంగ్రెస్ దొంగ నాటకాలు మొదలుపెట్టిందని ఆయన మండిపడ్డారు. యాత్రలో కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి, ప్రజలకు చేసిన మేలు ఏది లేక , బిజెపిపై అనవసర వ్యాఖ్యలు చేస్తున్నారన్నారు. ముఖ్యంగా కరీంనగర్లో కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ గెలుపు పై మహేష్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు ఆక్షేపనీయమన్నారు. కరీంనగర్ పార్లమెంటు సర్వతో ముఖ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, వేలకోట్ల నిధులతో కరీంనగర్ పార్లమెంటు ముఖచిత్రాన్ని బండి సంజయ్ కుమార్ మారుస్తున్నారని తెలిపారు. కరీంనగర్ పార్లమెంట్ ప్రజల ఆశీస్సులుబండి సంజయ్ కుమార్కు ఉండడంతోనే రెండవసారి భారీ మెజారిటీ తో గెలుపొందారని తెలిపారు. అలాంటి గెలుపును , కరీంనగర్ పార్లమెంట్ ప్రజల తీర్పును అపహాస్యం చేసే విధంగా మహేష్ గౌడ్ వ్యాఖ్యలు చేయడానికి సిగ్గుండాలన్నారు. మహేష్ గౌడ్ వెంటనే కరీంనగర్ పార్లమెంటు ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఉప ముఖ్యమంత్రి తో ఎంపి ఓవైసీ భేటీ

హైదరాబాద్

హైదరాబాద్లో డిప్యూటీ సీఎం తో హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, మలక్పేట్ ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా సమావేశమయ్యారు. కేబుల్ ఆపరేటర్లు, ఇంటర్నెట్ ప్రొవైడర్లకు సమయం కేటాయించి వైర్లు సక్రమంగా అమర్చేందుకు అవకాశం కల్పించాలని డిప్యూటీ సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి పనులపై కూడా ఈ భేటీలో చర్చించారు

# గుండారంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవ వైభవం గ్రామంలో ఆధ్యాత్మికత అనుభూతి

కమాన్ పూర్ కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఆదివారం రాత్రి సత్యసాయి వారి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.శ్రీసత్యసాయిబాబా వారి శతజయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమం శ్రీ సత్యసాయి గ్రామోత్సవం 8వ కాలనీ సమితి ఆధ్వర్యంలో గుండారం లో భక్తి, సేవా భావంతో వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున గ్రామ వీధుల గుండా భగవాన్ నామసంకీర్తన భజన కార్యక్రమం, జి. రాజయ్య గారి ఇంటి నుండి హనుమాన్ దేవస్లయ్ వరకు నిర్వహించిన స్వామివారి పల్లకీ సేవకు గ్రామస్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇంటింటా సాయి ప్రతి ఇంట సాయి కార్యక్రమంలో భాగంగా నూతన భక్తులకు స్వామివారి చిత్రపటాలను అందించారు. తదుపరి హనుమాన్ ఆలయంలో నిర్వహించిన శ్రీ సత్యసాయి గాయత్రి కర్పూర హోమం, కుంకుమ పూజ, బాలవికాస్ వారిచే వేద పారాయణం, అష్టోత్తరం, తధితర ఆధాత్మిక కార్యక్రమాలను తిలకిస్తూ భక్తిలో లీనమయ్యారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య, ఆశా కార్మికులు, వైద్య సేవకులు ఏఎన్ఎం ఆలయ అర్చకులు, సేవకులు, ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలను కొనియా సన్మానించారు. భీమరథ శాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఒకా జంటకు పాద పూజా చేసి ఘనంగా సన్మానించారు. భక్తి పారవశ్యంలో లీనమై అందరూ సంతోష సంబరాలతో జరుపుకున్న ఈ వేడుక అందరికి ఆధ్యాత్మికత అనుభూతినిచ్చింది. భక్తితో స్వామివారిని వేడుకొని, నిర్వాహకులు ఏర్పాటు



చేసిన ప్రసాదం ఆరగించినారు. 8వ కాలనీ సత్యసాయి సమితి ప్రాథమిక సభ్యులు, భజన మండలి, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి నిర్వహించిన ఈ ఉత్సవ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సమితి 8వ కాలనీ సమితి కన్వీనర్ నూక రమేష్ సందేశం ఇస్తూ అందరూ సామూహికంగా పెదవులతో ప్రార్థిస్తూ, తమ చేతులతో సేవ చేయాలని, లవ్ ఆల్-సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్-హర్ట్ నెవెర్ అనే సత్యసాయి నినాదంతో ముందుకు నడుస్తున్న సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతు గ్రామ సేవచేసి ముక్తిని పొందాలనే సత్యాన్ని, సాయి బోధనలు, సంస్థ సేవలను వివరించారు. ఇంకా ఈ గ్రామోత్సవంలో సత్యసాయి సమితి పెద్దపెల్లి జిల్లా కోఆర్డినేటర్లు రాజేశం, సుబ్బారావు, ఉదయ్, ఇందిరా కుమారి, సేవదల్ కే బుగ్గాజి, మహేందర్ రెడ్డి, భక్తులు, బాల వికాస్ చిన్నారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎట్టకేలకు మూసి ప్రక్షాళన నిధులు

హైదరాబాద్, ఆగస్టు 25,

ప్రతిపక్షాల నుంచి ఎన్ని విమర్శలు వచ్చినా మూసీ నది ప్రక్షాళణకు తెలంగాణ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. ఈ క్రమంలోనే మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుగాను రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించిన రూ.1500 కోట్లలో ప్రస్తుతానికి రూ.375 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. మూసీ ప్రక్షాళనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సర్కార్ ఇప్పటికే నది పరివాహక ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలను ఇప్పటికే సంగ వరకు తొలగించింది. ప్రస్తుతం మూసీ నదిలో పేరుకుపోయిన చెత్తను తొలగించే కార్యక్రమం చేపట్టారు. మూసీ ప్రక్షాళన కోసం రాష్ట్ర మంత్రులు, అధికారుల బృందం విదేశాలలో పర్యటించి అక్కడ నది మధ్య ఉన్న నగరాలను పరిశీలించడం తెలిసిందే. తాజాగా నిధుల విడుదలకు పరిపాలనా పరమైన నిర్ణయానికి సంబంధించి ఉత్తర్వులు జారీ చేయడంతో మూసీ ప్రక్షాళన మరింత వేగం పుంజుకునే అవకాశం ఉంది.మూసీ నది సుందరీకరణ, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు కోసం రూ.4,100 కోట్ల రుణం ఇచ్చేందుకు ఆసియా అభివృద్ధి బ్యాంక్ ఆమోదం తెలపడం తెలిసిందే. మూసీ ప్రక్షాళన, అభివృద్ధి కోసం నియమించిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ అధికారులు రాష్ట్రానికి వచ్చిన ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంక్ బృందానికి మూసీ నది ప్రక్షాళనతో పాటుగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టనున్న హరిత కర్యాక్రమాలు, పర్యావరణ కార్యక్రమాల గురించి సైతం వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనల్ని అర్థం చేసుకున్న ఏషియా డెవలప్‌మెంట్ బ్యాంకు మూసీ నది ప్రక్షాళనకు నిధులు విడుదలకు నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ప్రభుత్వం మూసీ ప్రాజెక్టుకు రూ.375 కోట్లు విడుదల చేసింది. ఈ మూసీ ప్రక్షాళన ప్రాజెక్టులో భాగంగా నదికి ఇరువైపులా రోడ్లతో పాటు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కల్పించేలా ప్రభుత్వం ప్లాన్ చేసింది. మూసీ నదిలో వరద నీరుతో పాటు డ్రైనేజీ నీరును వేరు చేసేందుకు ఇంటర్ సెప్టర్ ఛానెల్ నెట్‌వర్క్ విధానంలో మూసీ రివర్ ఫ్రండ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూపకల్పన చేశారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

## ప్రజావాణి ఫిర్యాదులు 48

## జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల,

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ




ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్,జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు,కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహేందర్ రెడ్డి ఇంటిముందు స్వాతి కుటుంబం అందోళన

వికారాబాద్వికారాబాద్ కామారెడ్డి గూడ లో మహేందర్ రెడ్డి ఇంటి ముందు స్వాతి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. న్యాయం జరిగేంతవరకు ఇక్కడి నుంచి లేచేది లేదంటూ ఆందోళన చేసారు. నిందితుని తోటి అంత్యక్రియలు జరిపించాలని డిమాండ్ చేసారు. స్వాతి తల్లి స్వరూప మాట్లాడుతూ నా కూతురుతో సమానంగా నా ప్రేమ అల్లుడిని నా చేతులతో చంపితేనె మాకు మనశ్శాంతి దొరుకుతుంది. ఇలా చేయకపోతే నా కుటుంబానికి మళ్లీ ప్రమాదం. నా కూతురి నరికినట్టుగానే అతన్ని ముక్కలు ముక్కలుగా నరికి చంపాలని అన్నది.

# కోమటిరెడ్డి రహస్య సమావేశం... ఏం జరుగుతోంది...

హైదరాబాద్, ఆగస్టు 25,

కాంగ్రెస్ అంటేనే కలహాల పార్టీ. ఒకరి ఎదుగుదలను మరొకరు ఓర్వలేరు. అనైక్యత కారణంగా పదేళ్లు తెలంగాణలో అధికారానికి దూరమైంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చినా.. దానిని నిలబెట్టుకోవడం ఓ సవాల్‌గా మారింది. ఏడాదిపాటు పాలన సాఫీగా సాగింది. ఇప్పుడు అంతర్గత కలహాతో సతమతమవుతోంది. మంత్రివర్గ విస్తరణ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అసంతృప్తికి కారణమైంది. అది క్రమంగా పార్టీ చీలికకు దారితీసే అవకాశం కనిపిస్తోంది. తాజాగా ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా 25 మంది ఎమ్మెల్యేలతో రహస్య సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది. ఈ సమావేశం గురించి ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం రేవంత్ రెడ్డికి చేరడంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది. ఈ ఘటన తెలంగాణ రాజకీయాల్లో కొత్త మలుపులకు దారితీసే అవకాశం ఉంది. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గత కొంతకాలంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అసంతృప్తితో ఉన్నారు. ఈ అసంతృప్తికి ప్రధాన కారణం మంత్రి పదవి రాకపోవడం. 2023లో రాజగోపాల్ రెడ్డి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లోకి తిరిగి చేరినప్పుడు, మంత్రి పదవి హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, 2023 డిసెంబర్‌లో, 2024 జూన్‌లో కేబినెట్ విస్తరణలో ఆయనకు అవకాశం దక్కలేదు. ఈ నేపథ్యంలో, రాజగోపాల్ రెడ్డి రేవంత్ రెడ్డి నాయకత్వ శైలిని, ఆంధ్రప్రదేశ్ కాంట్రాక్టర్లకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, తీవ్ర విమర్శలు చేశారు. ఈ అసంతృప్తే రహస్య సమావేశానికి దారితీసినట్లు తెలుస్తోంది.రెండు రోజుల క్రితం జరిగిన ఈ రహస్య సమావేశంలో 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పాల్గొన్నట్లు సమాచారం. ఈ సమావేశం గురించి ఇంటెలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం రేవంత్ రెడ్డికి చేరడంతో, పార్టీలో అప్రమత్తత నెలకొంది. రాజగోపాల్ రెడ్డి ప్రస్తుతం ఢిల్లీలో ఉన్నట్లు తెలుస్తోంది, ఇది పార్టీ అధిష్ఠానంతో చర్చలు జరుపుతున్నారనే ఊహాగానాలకు దారితీస్తోంది. గతంలో కూడా కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రహస్య సమావేశాలు నిర్వహించినట్లు సమాచారం. మరోవైపు రాజగోపాల్ రెడ్డి తన సోదరుడు, రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహాయం కూడా పొందలేకపోయారు, దీనివల్ల ఆయన అసంతృప్తి మరింత పెరిగినట్లు కనిపిస్తోంది. ఇటీవల ఆయన కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌తో సమావేశమైనట్లు వార్తలు రావడం, ఢిల్లీలో ఉన్నట్లు తెలియడం పార్టీ అధిష్ఠానంతో చర్చలు జరుగుతున్నాయనే అనుమానాలను రేకెత్తిస్తోంది. ఈ రహస్య సమావేశం తెలంగాణ కాంగ్రెస్‌లో రాజకీయ సంక్షోభాన్ని సృష్టించే అవకాశం ఉంది. రాజగోపాల్ రెడ్డి గతంలో బీజేపీలో చేరిన చరిత్ర ఉన్నందున, ఆయన మళ్లీ పార్టీ మారతారా అనే ఊహాగానాలు కూడా వినిపిస్తున్నాయి. అయితే, ఆయన తన నియోజకవర్గం మునుగోడు కోసం పోరాడుతానని, అవసరమైతే మళ్లీ రాజీనామా చేసి ఉప ఎన్నికలకు వెళతానని పేర్కొన్నారు. ఈ పరిణామాలు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి సవాల్‌గా మారనున్నాయి. మరోవైపు కాంగ్రెస్ క్రమశిక్షణ కమిటీ ఈ వ్యవహారంపై తీవ్రంగా స్పందించినట్లు తెలుస్తోంది. కమిటీ చైర్మన్ మల్లు రవి, రాజగోపాల్ రెడ్డితో మాట్లాడి, విషయాన్ని పరిశీలిస్తామని పేర్కొన్నారు.

# రేవంత్ కు లోకల్ సవాల్

హైదరాబాద్, ఆగస్టు 25,

తెలంగాణ కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికలు సవాల్ గా మారాయి. నిజానికి ఇరవై నెలల కాంగ్రెస్ పాలనకు ఈ ఎన్నికలు ఒక రెఫరెండంగా చూడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వస్తుంది. అయితే అవి ఏ మేరకు ప్రజల్లో సంతృప్తి నిచ్చాయన్నది ఈ ఎన్నికల్లో తేలనుంది. ఎందుకంటే గ్రామ స్థాయిలోనూ, పట్టణ, నగర స్థాయిలో జరిగే ఎన్నికలు కావడంతో పాటు పార్టీ గుర్తు ఉన్న మున్సిపల్, కార్పొరేషన్ ఎన్నికలు కూడా జరగనుండటంతో ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ఇరవై నెలల పరిపాలనకు రెఫరెండంగానే భావించాలి. ఎవరు అవునన్నా... కాదన్నా రాష్ట్ర వ్యాప్తంగా జరగనున్న ఈ ఎన్నికలు ప్రజల మూడ్ ను తెలియజేయనున్నాయి.అందులోనూ ప్రస్తుతం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పరిస్థితులు అనుకూలంగా లేవు. యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. తెల్లవారు జాము నుంచి క్యూ లైన్ లో నించుని యూరియా బస్తాల కోసం ఎదురు చూపులు చూస్తున్నారు. ఎవరు అవునన్నా కాదన్నా యూరియా కొరత త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రభావం చూపడం ఖాయంగా కనిపిస్తుంది. మరొకవైపు పాలన విషయంలోనూ ప్రజల్లో కొంత అసంతృప్తి ఉందన్నది వాస్తవం. కాంగ్రెస్ ప్రభుత్వం కావడంతో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా ఢిల్లీవైపు చూడాల్సి వస్తుంది. అందుకే రేవంత్ రెడ్డి స్వేచ్ఛగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేకపోతున్నారు. అదే సమయంలో సంక్షేమ పథకాలను కూడా అర్హులైన వారందరికీ అందచేయడంలో ప్రభుత్వ వైఫల్యాన్ని సొంత పార్టీ నేతలే బయటపెడుతున్నారు. రైతు భరోసా వంటి పథకాలు చేపట్టినా దానిపై యూరియా వచ్చి ఇబ్బందిపెట్టినట్లయింది. ఇది ఖచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి అననుకూల మైన కాలమేనని చెప్పాలి. పల్లె ప్రాంతాల్లో ఇలా ఉంటే హైదరాబాద్ వంటి నగరాల్లో హైడ్రా కూల్చి వేతలు రేవంత్ సర్కార్ పై కొంత మంది ప్రజల్లో అసంతృప్తి ఉంది. అదే సమయంలో మూసీ అభివృద్ధి పథకం కూడా హైదరాబాద్ దాని చుట్టు పక్కల ప్రాంతాల ప్రజల ఎఫెక్ట్ ఎక్కువగా ఉండే అవకాశముంది. ఇక బీసీ రిజర్వేషన్లను చట్టపరంగా అమలు చేయకుండా పార్టీ పరంగా చేసి ముందుకు వెళ్లాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుంది. కానీ బీసీలు ఎంత మేరకు కాంగ్రెస్ కు అండగా నిలబడతారన్నది మాత్రం సందేహమే. ఇక అనేక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ నేతల మధ్య వైరుధ్యాలు, గ్రూపులు కూడా ఈ ఎన్నికల ఫలితాలపై ప్రతిబింబించే అవకాశముంది. అందుకే రేవంత్ రెడ్డికి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలు అంత సులువు కాదన్నది వాస్తవం. మరి గెలిచి పరువు నిలబెట్టుకుంటారా? ఓడి తమ పనితీరును ఇది అని చెప్పదలచుకున్నారా? అన్నది త్వరలోనే తెలియనుంది.

42 శాతంపై ఏం చేద్దాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంపై మంత్రుల కమిటీ సమావేశమైంది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆదివారం ప్రజాభవన్‌లో జరిగిన సమావేశంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ హాజరై, బీసీ రిజర్వే షన్ల అమలుపై ఎలా ముందుకెళ్లాలనే అం శంపై ప్రత్యేక కసరత్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు ఎలాంటి న్యాయపరమైన వివాదాలు ఏర్పడకుండా సలహా ఇవ్వాల్సిందిగా అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డిని ఫోన్‌లో అభిప్రాయం కోరారు. ఇదే అంశంపై సోమవారం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ఢిల్లీలోని ప్రముఖ న్యాయ కోవిదుల అభిప్రాయం సైతం తీసుకోవాలని మంత్రుల కమిటీ నిర్ణయించింది. కాగా, రాష్ట్రంలో ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయం అంశాలతో ప్రభుత్వం కులగణన చేపట్టిన విషయం తెలిసిందే.ఈ విషయంపై ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్ర ప్రజలకు వాగ్దానం కూడా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు ఓబీసీ కులగణనను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపట్టినట్టు మంత్రుల కమిటీ తెలిపింది. సోషియో, ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్, పొలిటికల్ అండ్ కాస్ట్ సర్వేలో వచ్చిన ఎంపిరికల్ డాటాను శాసనసభలో ప్రవేశపెట్టి, స్థానిక సంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదింపజేసి గవర్నర్‌కు పంపా మని మంత్రుల కమిటీ తెలిపింది.ఆ బిల్లు గవర్నర్ నుంచి రాష్ట్రపతి వద్దకు వెళ్లిందని.. ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద 5 నెలలుగా పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. మరోవైపు సెప్టెం బర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. దీంతో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుతోనే ఎన్నికలకు వెళ్లాలని ప్రభుత్వం గట్టి సంకల్పంతో ఉంది. పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించడం, వివరణ ఇవ్వాలంటూ స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ నేపథ్యంలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో ఎలా ముందుకు వెళ్లాలనే అంశంపై సీఎం చర్చించనున్నారు. ఇక ఓటుచోరీపై కాంగ్రెస్ పార్టీ చేపట్టనున్న ఆందోళనలో సీఎం రేవంత్‌రెడ్డికి పాల్గొననున్నారు.

# జూబ్లీ ఎన్నికలు లిట్మస్ టెస్ట్

హైదరాబాద్, ఆగస్టు 25, (

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను కాంగ్రెస్ పార్టీ సీరియస్ గా తీసుకుంది. ఈ ఎన్నికల్లో గెలిచి హైదరాబాద్ నగరంలో పార్టీ ఎమ్మెల్యే ఉండేలా ప్లాన్ చేసింది. గత ఎన్నికల్లో హైదరాబాద్ నగరంలో ఒక్క సీటు కూడా రాలేదు. అయితే తర్వాత జరిగిన కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో మాత్రం సీటు గెలిచింది. అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విషయంలో మాత్రం కాంగ్రెస్ అధినాయకత్వం కూడా ఫోకస్ పెట్టింది. ఉప ఎన్నికల్లో గెలిచి గత రెండేళ్లుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ప్రజలు తమ వైపు మొగ్గు చూపుతున్నారన్న సంకేతాలు ప్రజల్లోకి బలంగా వెళుతుంది. అందుకే జూబ్లీ హిల్స్ ఎన్నికలలో నేడు గాంధీ భవన్ లో జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ లో కూడా చర్చ జరిగే ఛాన్స్ ఉంది.... జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ పార్టీ నుంచి అనేక మంది ఆశావహులు పోటీ పడుతున్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో ఉప ఎన్నిక అనివార్యమయింది. అయితే త్వరలోనే కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసే అవకాశముంది. ఈ ఎన్నికలో గెలిస్తే మంత్రి పదవి దక్కుతుందన్న భావన ఎక్కువగా కలగడంతో ఎక్కువ మంది జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయడానికి ఉత్సాహం చూపుతున్నారు. అంతేకాకుండా తమ ప్రభుత్వం సినిమా ఇండ్రస్ట్రీకి చేస్తున్న ప్రయోజనాలు, గద్దర్ అవార్డులు, కార్మికులు సమ్మెను పరిష్కరించడం వల్ల తమకు అక్కడ ఓట్లు పడతాయని భావిస్తున్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో గెలుపు ఖాయమని భావించి పోటీకి సిద్ధమవుతున్నారు గత ఎన్నికల్లో జూబ్లీ హిల్స్ నియోజకవర్గం నుంచి మాజీ క్రికెటర్ అజారుద్దీన్ పోటీ చేశారు. ఆయన మాగంటి గోపీనాథ్ చేతిలో ఓటమి పాలయ్యారు. ఇప్పటికే బయట నియోజకవర్గాల నుంచి వచ్చి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేయాలని వచ్చిన నేతలకు టిక్కెట్ దక్కదని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పడంతో లోకల్స్ కే టిక్కెట్ దక్కే అవకాశాలున్నాయి. గత ఎన్నికల్లో పోటీ చేసిన అజారుద్దీన్ హస్తిన స్థాయిలో తన ప్రయత్నాలు తాను చేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలు కావడంతో ఆయనకు అవకాశాలు ఎక్కువ అని అంటున్నారు. హైకమాండ్ ఆశీస్సులు కూడా ఉన్నాయంటున్నారు. అయితే సర్వే చేయించిన తర్వాత అభ్యర్థిని ఖరారు చేసేందుకు అవకాశాలున్నాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మంత్రులు అక్కడ తరచూపర్యటిస్తుండటం చేయాలని సమావేశం నిర్ణయించే అవకాశముంది.

=================

# నిద్రపోతున్న అధికారులు

రంగారెడ్డి, ఆగస్టు 25,

మున్సిపల్ స్థలం కాపాడటంలో అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. మనకెందుకులే అన్నట్లు చూసీచూడనట్లు మౌనం పా టించడం పట్ల స్థానికంగా పలు అనుమానాలకు తావిస్తోంది.వివరాల్లోకి వెళితే.. ఆదిభ ట్ల మున్సిపాలిటీ పరిధిలోనీ కొంగరకలాన్ లో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ తో పాటు కే న్స్, ఫాక్స్ కాన్ వంటి ఇంటర్నేషనల్ కంపెనీల రాకతో ఈ ప్రాంతం భూముల ధరలకు రెక్కలొచ్చాయి. కొంగరకలాన్ సమీపంలోని శ్లోక కన్వెన్షన్ హాల్ నిర్వాహకులు గతంలో మున్సిపాలిటీకి గిఫ్ట్ డీడ్ చేసిన స్థలాన్ని ఆక్రమించి సీసీ రోడ్డుతో పాటు అక్రమంగా ప్ర హారి గోడను నిర్మించారు. ఇదంతా 388, 389, 390 సర్వే నెంబర్లు గల భూమిలో 668.31 గజాలు, అదేవిధంగా 680.03 గ జాలు ఈ రెండు కలిపి 1348.34 గజాల స్థలాన్ని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2021డిసెంబర్‌లో గిఫ్ట్‌డీడ్ చేశారు. 2021 నవంబర్ లో 726.93 గజాల స్థలాన్ని హెచ్ఎండీఏ కు మార్టిగేజ్ చేసి, 20 23 జూలై 1న హెచ్ఎండీఏ నుంచి రిలీజ్ చేశారు. అనంతరం 2023 సెప్టెంబర్ లో గిఫ్ట్ డీడ్ చేసిన స్థలాన్ని కూడా కలిపి తన భా ర్య పింది అర్చన పేరున లీజ్ డీడ్ చేశారు. అయితే గిఫ్ట్ డీడ్ చేసిన 1348.34 స్థలం వి లువ సుమారుగా రూ.15 కోట్ల పైమాటే. అయినప్పటికీ మున్సిపల్ అధికారుల చర్య లు మాత్రం శూన్యం. కోట్ల స్థలం అన్యాక్రాంతం అవుతున్నా అధికారులపై సర్వత్రా విమర్శలు గుప్పుమంటున్నాయి.నిబంధనలకు విరుద్ధంగా జరిగిన అక్రమాలపై చర్యలు తీసుకోవడంలో మున్సిపల్ అధికారుల పూర్తిగా విఫలమవుతున్నారు. అక్రమం ఉన్న చోట అందినకాడికి దండుకుని, ఆ తర్వాత అక్రమం అని ఫిర్యాదులొస్తే అటువైపు కన్నెత్తి కూడా చూడరని స్థానికంగా ఆరోపణలు ఉన్నాయి. అయితే గిఫ్ట్ డీడ్ చేసిన స్థలం అక్రమంగా సీసీ రోడ్డు, ప్రహరీ గోడ నిర్మించడమే కాకుండా, శ్లోక యజమాని, తన భార్య పేరిట లీజ్ డీడ్ చేసి దీనిపై బ్యాంకు లోన్ సైతం పొందారు. ఇం త జరుగుతున్న మరి మున్సిపల్ అధికారు లు ఏం చేస్తున్నట్టు అనేది స్థానిక ప్రజలు ఇట్టే అర్థం చేసుకోవచ్చు. అభివృద్ధి ముసుగులో అక్రమాలను ప్రోత్సహించి మున్సిపా లిటీనీ అక్రమాలకు అడ్డాగా మార్చవద్దని స్థానికులు కోరుతున్నారు.

# ఉచితంగా వినాయక మండపాలకు లడ్డూ పంపిణీ

హైదరాబాద్

గోల్కొండ జిల్లా కౌన్సిల్ మెంబర్ పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గంజి రఘునాథ్.. ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వినాయక లడ్డు ప్రసాదాన్ని తయారు చేసి వినాయక మండపాల నిర్వాహకులకు ఉచితంగా అందజేస్తున్నారు. ప్రతి సంవత్సరం వినాయక లడ్డూలను వినాయక మండపాలు నిర్వాహకులకు ఉచితంగా అందజేయడం ఆనవాయితీగా వస్తుందని గంజి రఘునాథ్ తెలిపారు.

లడ్డు తయారీ ప్రత్యేకత...

లడ్డు తయారీ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి లడ్డు తయారీని ప్రారంభిస్తారు. ఇందులో ఆవు నెయ్యి. రిఫండ్ ఆయిల్. కాజు. కిస్మిస్. సారా పలుకులు. శెనగపిండి చక్కెర తో కూడిన మిశ్రమాన్ని తయారుచేసి లడ్డుగా తయారుచేస్తారు. తయారు చేసినటువంటి లడ్డులకు ప్రత్యేక పూజలు నిర్వహించి మండపాల నియోజకవర్గం అందజేయడం జరుగుతుంది.

1000 కేజీల లడ్డుప్రసాద్...

1000 కేజీల లడ్డు మిశ్రమాన్ని ప్రత్యేకంగా తయారుచేసి 150 లడ్డూలను తయారు చేయడం జరుగుతుంది. 1 కేజీ లడ్డు నుండి25 ఎణ లడ్డూలను తయారుచేస్తారు. చిన్న గణనాధులను ఏర్పాటు చేసే వారికి చిన్న లడ్డూలను పెద్ద గణనాధులు ఏర్పాటు చేసే వారికి పెద్ద లడ్డూలను అందజేస్తారు.

11 రోజులు వరకు చెడిపోదు..

ప్రత్యేకమైన మిశ్రమాలను ఉపయోగించి లడ్డూలను తయారు చేయడం వల్ల 11 రోజుల వరకు అవి చెడిపోవని నిర్వాకులు తెలిపారు. ఎంతగానో భక్తిశ్రద్ధలతో లడ్డూలను తయారు చేయడం జరుగుతుందని వారు తెలిపారు..

# సైదాపూర్ మండలం రాయికల్ లో విషాదం...

కరీంనగర్


కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం రాయికల్ పసి బాలుడు వ్యవసాయ బావిలో పడి ప్రాణాలు కోల్పోవడం కలకలం సృష్టించింది.గ్రామానికి చెందిన చిరాల వెంకటయ్య కావ్య దంపతులకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు. 18 నెలల కుమారుడు కౌశిక్ నంద ను తీసుకొని తల్లి కావ్య ఇంటి సమీపంలోని వ్యవసాయ పొలానికి వెళ్ళింది. కౌశిక్ ను పొలం గట్టు మీది వదిలి పొలంలోకి కావ్య వెళ్ళగా బాలుడు ఆడుకుంటూ సమీపంలో ఉన్న వ్యవసాయ బావిలో పడ్డాడు. తల్లి కళ్ళ ముందే బాలుడు బావిలో పడడంతో కేకలు వేసింది. స్థానికులకు సమాచారం ఇవ్వడం తో గజ ఈతగాళ్లు బాలున్ని తీసే ప్రయత్నం చేశారు. బావిలో ఫుల్లుగా నీళ్ళు ఉండడంతో పంపులు పెట్టీ నీటిని తోడేసి బాలుడి మృతదేహాన్ని వెలికితీశారు. కళ్ళముందే బాలుడు బావిలో పడి ప్రాణాలు కోల్పోవడంతో కన్నవారితో పాటు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాదం అలుముకుంది.

## గౌరవ వేతనం, కమిషన్ విడుదలపై బైంసా సబ్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన బైంసా డివిజన్ రేషన్ డీలర్లు.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్లు తమకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన గౌరవ వేతనం రూ.5,000/- మరియు క్వింటల్‌కు రూ.300/- కమిషన్ తక్షణవే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ నెల నుండి ఆగస్టు వరకు ఐదు నెలలుగా బియ్యం పంపిణీ చేసినప్పటికీ ఇప్పటివరకు ఒక్క నెల కమిషన్ కూడా వారి ఖాతాలో జమ కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భైంసా డివిజన్ డీలర్లు ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పారదర్శకంగా బియ్యం పంపిణీ చేసి ప్రజలకు సేవలందిస్తున్నప్పటికీ, ఐదు నెలలుగా కమిషన్ విడుదల కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు రేషన్ డీలర్లు తెలిపారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేరు వేరుగా కాకుండా, పాత విధానంలో ఒకేసారి కమిషన్ విడుదల చేసి నేరుగా రేషన్ డీలర్ల ఖాతాలో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భైంసా రూరల్ డీలర్స్ రూరల్ అధ్యక్షులు చంద్రశేఖర్, నరసయ్య, ఉపాధ్యక్షులు యాయాఖాన్,సెక్రటరీ సాయినాథ్,కోశాధికారి చంద్రకాంత్, మరియు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 25: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు. మట్టి గణేష్ విగ్రహాల గురించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వారు రూపొందించిన పోస్టర్లను సోమవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఎర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలొ భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతి లను అందించి పర్యావరణం పై పెద్ద ఎత్తున అహగహన కార్యక్రమాలు టి జి పి సి బి నిర్వహంచడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అవగాహన కార్యక్రమాలలొ బాగంగా రాష్ట్ర వ్యాప్తం గా పర్యావరణ గణేష్ పోస్టర్ల ప్రదర్శన ద్వారా ప్రచార కార్యక్రమాలు చేపట్టి చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్బంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టితో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతి పంపిణీ



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 25: సంగారెడ్డి పట్టణ మున్సిపల్ కార్యాలయంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతిలు పంపిణీ చేశారు. కాలుష్య నియంత్రణ మండలి పద్మ మట్టి వినాయకులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి అందజేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలుపుతూ అందరూ మట్టి వినాయకులను పూజించి పట్టణ నీటి కాలుష్యాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి పద్మ , మేనేజర్ సూర్య ప్రకాష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పవర్ విద్యుత్ మంత్రిత్వ శాఖ, గోల్, పవర్‌గ్రిడ్ సహకారంతో విద్యుత్ సంస్థల కోసం సైబర్ భద్రతా అవగాహన వర్క్‌షాప్




విశాఖపట్నం, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 25:కొనసాగుతున్న సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలలో భాగంగా, దక్షిణ ప్రాంత యుటిలిటీలకు చెందిన విద్యుత్ రంగ నిపుణుల కోసం సైబర్ భద్రతా అవగాహనపై ప్రాంతీయ సమావేశం-కమ్-వర్క్‌షాప్‌ను విశాఖపట్నంలో నిర్వహించింది. పవర్‌గ్రిడ్ సహకారంతో భారత ప్రభుత్వం, విద్యుత్ మంత్రిత్వ శాఖ, విద్యుత్ రంగానికి చెందిన కంప్యూటర్ సెక్యూరిటీ ఇన్సిడెంట్ రెస్పాన్స్ టీం (%CSIRT-పవర్) ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది.అధునాతన సైబర్ ముప్పులకు విద్యుత్ రంగం ప్రధాన లక్ష్యంగా పెరుగుతున్నందున, సైబర్ భద్రతా సవాళ్లను ఊహించి, తగ్గించి, వాటికి ప్రతిస్పందించగల నైపుణ్యం కలిగిన మరియు అప్రమత్తమైన శ్రామిక శక్తిని నిర్మించడం అత్యవసరం. విద్యుత్తు సంస్థలలోని IT మరియు OT నిపుణులను శక్తివంతం చేయడానికి ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరియు సామర్థ్య నిర్మాణ వర్క్‌షాప్‌లు చాలా ముఖ్యమైనవి.

ఈ వర్క్‌షాప్‌లో శ్రీ పృథ్వీ తేజ్ ఇమ్మడి ( IAS), APEPDCL, CMD, శ్రీ ఎల్‌కెఎస్ రాథోడ్, డైరెక్టర్ (సైబర్ సెక్యూరిటీ), CSIRT-పవర్, MoP, శ్రీ దోమన్ యాదవ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, SR-I, పవర్‌గ్రిడ్, శ్రీ సమీర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బాలజీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, బాలజీ శర్మ సమక్షంలో ఈ వర్క్‌షాప్ జరిగింది. SRLDC, శ్రీ శైలేష్ కుమార్ గుప్తా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఫైనాన్స్ & ఐటి), SECI, శ్రీ డి చంద్రం, డైరెక్టర్ (ఫైనాన్స్ & హెచ్ఆర్), APEPDCL మరియు దక్షిణాది రాష్ట్రాల పవర్ యుటిలిటీస్ నుండి 120 మందికి పైగా పాల్గొన్నారు.విశాఖపట్నంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశాన్ని కల్పించినందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖకు పవర్‌గ్రిడ్ SR-I ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ దోమన్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. పవర్‌గ్రిడ్‌లో సైబర్ భద్రతా సంసిద్ధత గురించి ఆయన వివరించారు.

CSIRT-పవర్ డైరెక్టర్ (సైబర్ సెక్యూరిటీ) శ్రీ LKS రాథోడ్ గౌరవనీయులైన అతిథులను మరియు పాల్గొన్నవారిని స్వాగతించారు. విద్యుత్ రంగంలో సైబర్ భద్రత యొక్క వ్యూహాత్మక ప్రాముఖ్యత గురించి ఆయన నొక్కిచెప్పారు, అలాగే విద్యుత్ రంగాన్ని సైబర్ స్థితిస్థాపకంగా మార్చడానికి సైబర్ భద్రతా రంగంలో విద్యుత్ మంత్రిత్వ శాఖ తీసుకున్న చొరవల గురించి మాట్లాడారు.

APEPDCL రెక్టర్ (ఫైనాన్స్ HR) శ్రీ డి. చంద్రం విద్యుత్ రంగాన్ని లక్ష్యంగా చేసుకునే అధునాతన ముప్పు శక్తులు మరియు వాటిని అధిగమించే చర్యల గురించి మాట్లాడారు. APEPDCL తీసుకుంటున్న సైబర్ భద్రతా చర్యల గురించి కూడా ఆయన వివరించారు.భారతదేశవ్యాప్తంగా సైబర్ భద్రతా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం అనే గొప్ప చొరవకు విద్యుత్ మంత్రిత్వ శాఖకు SECI ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఫైనాన్స్ & ఐటీ) శ్రీ శైలేష్ కుమార్ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు మరియు నిరంతర వృద్ధి మరియు ఇంధన మిశ్రమంలో పెరుగుతున్న చొరబాటు కారణంగా RE రంగంలో సైబర్ భద్రతపై ప్రాధాన్యతనిచ్చారు.

SRLDC ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ వి. బాలాజీ సైబర్ సెక్యూర్ గ్రిడ్ ఆపరేషన్‌పై తన అభిప్రాయాలను వివరించారు మరియు విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో CSIRT-పవర్ తీసుకుంటున్న ప్రయత్నాలను ప్రశంసించారు.

విద్యుత్ మంత్రిత్వ శాఖ CSIRT-పవర్‌ను ఏర్పాటు చేసిన స్వల్ప కాలంలోనే సాధించిన వృద్ధి మరియు విజయాలను NTPC ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ శ్రీ సమీర్ శర్మ ప్రశంసించారు. నిపుణులలో అవగాహన కల్పించడానికి ఇలాంటి వర్క్‌షాప్‌లు మరిన్ని నిర్వహించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.వర్క్‌షాప్ వేదికగా ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంను ఎంచుకున్నందుకు విద్యుత్ మంత్రిత్వ శాఖ మరియు POWERGRIDకి APEPDCL CMD శ్రీ పృథ్వీ తేజ్ ఇమ్మడి (IAS) కృతజ్ఞతలు తెలిపారు. అధునాతన రాష్ట్ర ప్రాయోజిత సైబర్ దాడులలో AI పాత్ర గురించి ఆయన మాట్లాడారు. సైబర్ భద్రతా రంగంలో APEPDCL తీసుకున్న చొరవ గురించి ఆయన మరింత తెలియజేశారు.ఈ కార్యక్రమం CSIRT-1వర్, %MoP డిప్యూటీ డైరెక్టర్ శ్రీ ఆశిష్ కుమార్ లోహియా అధికారిక ధన్యవాదాలతో ముగిసింది.

# మహిళలు, పిల్లల భద్రత, రక్షణ కోసం అంకితభావంతో కూడిన ప్రయత్నాలను కొనసాగిస్తున్నాం: డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్.

సైబరాబాద్, భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 25:సైబరాబాద్ మహిళా %డ% పిల్లల భద్రతా విభాగం తన అధికార పరిధిలోని మహిళలు మరియు పిల్లల భద్రత, రక్షణ మరియు శ్రేయస్సును నిర్ధారించడానికి అంకితభావంతో కూడిన ప్రయత్నాలను కొనసాగిస్తోందని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఉమెన్ మరియు చైల్డ్ సేఫ్టీ వింగ్ , సైబరాబాద్ తెలిపారు.గత వారంలో 17.08.2025 నుండి 23.08.2025 వరకు,సైబరాబాద్‌లోని షీటీమ్స్ 143డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించామని. 70మంది వ్యక్తులు బహిరంగ ప్రదేశాలలో అసభ్యకరమైన చర్యలకు పాల్పడుతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారని తెలిపారు. మొత్తం47 కేసుల్లో చిన్న చిన్న కేసులునమోదు చేయబడ్డాయని, ప్రతివాదులందరికీ కౌన్సెలింగ్ సెషన్‌లు నిర్వహించబడ్డాయని అన్నారు.షీ టీమ్స్ వివిధ పద్ధతుల ద్వారా మహిళా బాధితుల నుండి 15 ఫిర్యాదులనుకూడా స్వీకరించాయని నివారణ మరియు అవగాహన చర్యలలో భాగంగా, వివిధ ప్రదేశాలలో 75 అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయని మరియు సైబరాబాద్‌లోని మహిళలు %డ% పిల్లల భద్రతా విభాగంలో 3 కౌన్సెలింగ్ సెషన్‌లు నిర్వహించబడ్డాయని తెలిపారు.కుటుంబ సలహా కేంద్రం / %CDEW% కేంద్రంలో,భార్యాభర్తల కుటుంబ వివాదాలలో 34 కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇవ్వబడిందని మరియు వారిని తిరిగి కలిపేందుకు ప్రయత్నాలు జరిగాయని తెలిపారు.సైబరాబాద్‌లోని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ (AHTU)సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలోఅవగాహన కార్యక్రమాలను నిర్వహించిందని మరియు దాదాపు 140మంది సభ్యులుపాల్గొన్నారని అన్నారు.వీరికి మానవ అక్రమ రవాణా మరియు (పిల్లల అక్రమ రవాణా), ఈవ్‌టీజింగ్ , సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లల హక్కులు, బాల కార్మికులు, వెంటాడటం, యాచించడం, సైబర్ బెదిరింపు, సైబర్ మోసాలు మొదలైనవి, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100ప్రాముఖ్యత, నేరాలు 1930 మరియు ఇతర అంశాలపై అవగాహన కల్పించామని తెలిపారు.ఈ వారంలో, గచ్చిబౌలి, మాదాపూర్, నార్సింగి, కెపిహెచ్‌బి, కూకట్‌పల్లి, సనత్‌నగర్ తదితర పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి సమయంలో ఈ బృందం దాడులు నిర్వహించి వ్యభిచారం నిర్వహిస్తున్న 15 మంది ట్రాన్స్‌జెండర్లు, 16మంది మహిళలను రక్షించామని తెలిపారు. 20.08.2025న,%ూఎుఖ%టీమ్,రెస్క్యూ ఫౌండేషన్, ఢిల్లీతో కలిసి కొండూర్గ్ పీఎస్ పరిధిలోని మహారా పుష్ప అగ్రి ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో సహాయాన్ని నిర్వహించి ,అక్రమ రవాణాకు గురైన పిల్లలు/బాల కార్మికులను అంటే జార?ండ్రాష్ట్రానికి చెందిన 6 మందిబాలికలను,1 మందిబాలుడిని రక్షించి, వారిని %చీఎ=జ%, ఢిల్లీకి పునరావాసం కోసం అప్పగించినట్లు తెలిపారు.



:: సురక్ష కవచ్ కార్యక్రమం ::

విద్యార్థుల భద్రతను పెంచే దిశగా ఒక ప్రధాన అడుగులో భాగంగా , సురక్ష కవచ్ కార్యక్రమం అధికారికంగా అనేక పాఠశాలల్లో ప్రారంభించబడిందని, వీటిలో అజీజ్‌నగర్‌లోని ప్రతిష్టాత్మక శ్రీనిధి ఇంటర్నేషనల్ స్కూల్ కూడా ఉంది. విద్యార్థులను రక్షించడానికి మరియు భౌతిక, సైబర్, శారీరక, రహదారి %డ% మౌలిక సదుపాయాల భద్రతా భద్రత గురించి అవగాహన పెంచడానికి రూపొందించబడిన ఈ చొరవ, తరగతి గది లోపల మరియు వెలుపల పిల్లలకు సురక్షితమైన వాతావరణాన్ని సృష్టించడంలో సహాయపడటానికి అన్ని విద్యా సంస్థలలో అమలు చేయబడుతుందని తెలిపారు.

శేరిలింగంపల్లి ప్రాంతంలోని 25 మంది ఎస్ఎస్సి పాఠశాల అధ్యాపకులకు ఈ కార్యక్రమాన్ని పరిచయం చేయడానికి ఒక ఓరియంటేషన్ వర్క్‌షాప్ నిర్వహించబడిందని. ఉపాధ్యాయులకు అవసరమైన భద్రతా నైపుణ్యాలు మరియు జ్ఞానంతో సాధికారత కల్పించడం లక్ష్యంగా ఈ వర్క్‌షాప్, అత్యవసర ప్రతిస్పందన, ప్రథమ చికిత్స మరియు విద్యార్థులకు భద్రతా చర్యలను ఎలా సమర్థవంతంగా తెలియజేయాలి వంటి విస్తృత శ్రేణి అంశాలను కవర్ చేశాం.

:: POSH ( లైంగిక వేధింపుల నివారణ ) సెషన్ ::

ఆగస్టు 23,2025న (శనివారం)హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లోని డ్యూపాంట్‌లో 150 మంది క్యాబ్ డ్రైవర్లకుమహిళా భద్రత మరియు %ూూాఎ% (లైంగిక వేధింపుల నివారణ) సెషన్‌ను నిర్వహించారు.

POSH సెషన్ అనేదిలైంగిక వేధింపుల నివారణపై దృష్టి సారించిన అవగాహన శిక్షణ.ఈ సెషన్‌లు ఉద్యోగులు మరియు యజమానులకు లైంగిక వేధింపులు అంటే ఏమిటి, వారి చట్టపరమైన హక్కులు మరియు బాధ్యతలు మరియు అటువంటి సంఘటనలను నివేదించడం మరియు పరిష్కరించే విధానాల గురించి అవగాహన కల్పిస్తాయి, చివరికి సురక్షితమైన, గౌరవప్రదమైన మరియు సమగ్రమైన పని వాతావరణాన్ని పెంపొందిస్తాయని డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఉమెన్ మరియు చైల్డ్ సేఫ్టీ వింగ్ , సైబరాబాద్ తెలిపారు.

## ఫ్యాషన్ డిజైనింగ్ కు ఆదరణ పెరిగింది:ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)ఆగష్టు25:సమాజంలో ఆధునిక పోకడలకు అనుగుణంగా బోటిక్ రంగం దూసుకుపోతున్న నేపథ్యంలో ఫ్యాషన్ డిజైనింగ్ పై ఆదరణ పెరిగిందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. హన్మకొండ హంటర్ రోడ్డులోని నూతనంగా ఏర్పాటు చేసిన కౌమిది క్రియేషన్స్ డిజైనర్ బోటిక్, మగ్గం వర్క్ షాపును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బోటిక్ రంగం అభివృద్ధి చెందడంతో మగ్గం వర్క్ నుంచి కంప్యూటరైజ్డ్ రంగంలోకి అడుగుడిందని ఆయన తెలిపారు. నిర్వాహకులు బాసాని సంధ్యారాణి, కల్వ మాధవి లు మాట్లాడుతూ నేటి ఆధునికత కు అనుగుణంగా మహిళలు వారికి నచ్చిన డిజైన్లలో బ్లౌజులు, డ్రెస్సులను కంప్యూటరైజ్డ్ బోటిక్ ద్వారా కట్టించుకుంటున్నారని వారు తెలిపారు. వైవిధ్యాన్ని కోరుకునే వారికి సృజనాత్మకతను జతచేస్తూ కంప్యూటర్ ద్వారా నూతన ఫ్యాషన్ ను రూపొందిస్తున్నామని వారు తెలిపారు. ప్రస్తుతం కంప్యూటర్ బోటిక్ ఎంబ్రాయిడరీ బ్లౌజులు ధరించడానికి మహిళలు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు. ఎంచుకున్న డిజైన్లను బట్టి బ్లౌస్ లపై డిజైన్ వేయడానికి అందుబాటు ధరలకే చార్జీలను తీసుకుంటున్నామని వారు వివరించారు. తమ వద్ద మగ్గం వర్క్స్,కంప్యూటరైజ్డ్ మిషన్ ఎంబ్రాయిడరీ, ప్లాటిం బ్లౌజెస్, లాంగ్ ఫ్రాక్స్, లెహంగాన్ తదితర డిజైన్లు అందుబాటులో ఉన్నాయని నగర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రంజని తాండాలో ఘనంగా తిజ్ వేడుకలు -వెలుగులోకి గోర్ బంజారా సంప్రదాయాలు



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25 : కుబీర్ మండలంలోని రంజని తాండాలో గోర్ బంజారాల సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా తిజ్ పండుగను మహిళలు వైభవంగా జరిపారు. సంప్రదాయ పరంగా ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో నిర్వహించే తిజ్ పండుగ సందర్భంగా, ఆడబిడ్డలు రంగురంగుల వేషధారణలో పాలుపంచుకొని "ధోన అడుకుంటు" హర్షాతిరేకాలతో వేడుకలను జోరుగా జరిపారు.ఈ కార్యక్రమంలో మహిళలు పల్లకీలు, జానపద పాటలతో తాండాను కుదిపారు. పల్లకిలో వేషధారణతో, చేతుల్లో ఘంటలు పట్టుకొని ఊరేగింపు జరగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గోర్ బంజారా సంస్కృతిని ప్రతిబింబించే ఈ వేడుకలు స్థానికులను ఆనందానికి లోనిచేశాయి.ఇక వేడుకల ప్రత్యేక ఆకర్షణగా ప్రసిద్ధ గోర్ బంజారా అభిమాని, ఏపీఓ రాథోడ్ హరిలాల్ కుమారుడైన యూత్ హీరో రాథోడ్ కుల్దీప్ హాజరై, తన ఉనికితో వేడుకలకు మరింత జోష్ తీసుకువచ్చారు. తానూ దొన పట్టుకొని, మహిళలతో కలిసి ఆనందోత్సాహంగా పాల్గొనడం తాండా ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.తాండాలోని పెద్దలు, యువత, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్న ఈ వేడుకలు సామాజిక ఐక్యతకు నిదర్శనంగా నిలిచాయి. తిజ్ పండుగ ద్వారా గోర్ బంజారా సంప్రదాయాలను రక్షిస్తూ, భవిష్యత్ తరాలకు అందించాలన్న సంకల్పంతో ప్రతి ఒక్కరూ పాల్గొన్నారు.

## గోమంగిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

పాడేరు: ఆగస్టు25

అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం మారుమూల గ్రామాలైన, పెదబయలు మండలని కేంద్ర బిందువైన గోమంగిలో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గోమంగి మండల సాధన సమితి అధ్యక్షులు సల్లంగి ఉమామహేశ్వరరావు, మండల సాధన సమితి సహాయ కార్యదర్శి కొమ్మ బాలరాజు, మండల సాధన సమితి ఉపాధ్యక్షులు కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

# సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించాలి: జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



సంగారెడ్డి, భారతశక్తి ప్రతినిధి, ఆగస్టు 25: ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య , అధికారులకు సూచించారు. కలెక్టరేట్ కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ , మాధురి ,నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి ,డి ఆర్ ఓ పద్మజ రాణి , లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, ఫిర్యాదులను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నర్సన్నపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిదుర రాజిరెడ్డి అంతిమయాత్రలో పాల్గొన్న గంప గోవర్ధన్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి,ఆగస్టు 25: కామారెడ్డి మండలంలోని నర్సన్నపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిదుర రాజిరెడ్డి ఆకస్మికంగా మరణించడంతో, ప్రభుత్వ మాజీ విప్ గంప గోవర్ధన్ అంతిమయాత్రలో పాల్గొని, వారి పార్థివ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గోపి గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గూడెం బాలరాజ్, యువజన విభాగం అధ్యక్షుడు అనిల్ రెడ్డి, అధికార ప్రతినిధి బలవంతరావు, పాత హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఒత్తిడి నియంత్రణకు క్రీడలు అవసరం జిల్లా కలెక్టర్



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25: కలెక్టరేట్‌లో సోమవారం టేబుల్ టెన్నిస్ కోర్టును జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ప్రారంభించారు. యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ రెండవ అంతస్తులో ఏర్పాటు చేసిన కోర్టును కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించిన అనంతరం అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌తో కలిసి కాసేపు టేబుల్ టెన్నిస్ ఆడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగుల శారీరక, మానసిక ఆరోగ్య పరిరక్షణకు క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. కార్యాలయ పనిఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు ఉద్యోగులు, సిబ్బంది విధులు ముగిసిన తర్వాత కోర్టును వినియోగించుకోవాలని సూచించారు. టేబుల్ టెన్నిస్ ఆడటం ద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. అలాగే సాధారణ ప్రజల కోసం పట్టణంలో మరిన్ని టేబుల్ టెన్నిస్ కోర్టులను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి శ్రీకాంత్ రెడ్డి, సిపిఓ జీవరత్నం, ఇతర అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులును సద్వినియోగం చేసుకోండి:తహసిల్దార్ శివరాసుబ్బయ్య

తిరుపతి జిల్లా ప్రతినిధి, ఆగష్టు 25,(భారత శక్తి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డు రేషన్ కార్డులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చంద్రగిరి తాసిల్దార్ శివరామ సుబ్బయ్య తెలిపారు. డిసిఎంఎస్ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు స్వగ్రామం పనపాకం పంచాయతీలో సోమవారం ఆయన కూటమి ప్రభుత్వ నాయకులతో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. పాత రేషన్ కార్డు స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టడం వాటి ప్రయోజనాలను తాసిల్దార్ వివరించారు. ఇదివరకే రేషన్ కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరికి తమ సిబ్బంది స్మార్ట్ రేషన్ కార్డులను వారి ఇంటికి వద్దకే చేరుస్తారని తెలిపారు. ఎవరికైనా స్మార్ట్ రేషన్ కార్డులు అందని పక్షంలో మరియు కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తు చేసుకునేవారు దరఖాస్తు చేసుకోవాలని వాటిని పరిశీలించి అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డును ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించి ఉన్న దృష్ట్యా ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని తెలిపారు. జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేతల ప్రభుత్వమే కానీ మాటల ప్రభుత్వం కాదని



తెలిపారు. స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారని తెలిపారు. ఎటిఎం కార్డు తరహాలో రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్, టిడిపి మండల అధ్యక్షుడు బాలకృష్ణమూర్తి, జనసేన పార్టీ సీనియర్ నాయకుడు తపసి మురళి రెడ్డి, ఇసురుపాటి శంకర్, ఎంపీటీసీ మాజీ సభ్యులు గురవయ్య, మేడసాని కుమార్, మిట్టపాలెం మాజీ సర్పంచ్ బాలసుబ్రమణ్యం, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఎకో ఫ్రెండ్లీ గణేశ్ విగ్రహాల ప్రోత్సాహం

## స్వచ్ఛంద సంస్థల సహకారంతో పర్యావరణ పరిరక్షణ



సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఆగస్టు 25 :గణేష్ నవరాత్రి వేడుకలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు.కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కాలుష్య నియంత్రణ మండలి , వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ నిర్వహించారు..జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణ ఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి తో కలిసి మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడే దిశగా ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పిలుపునిచ్చారు.మట్టి గణపతులను ప్రతిష్ఠించడం వలన పర్యావరణానికి మేలు జరుగుతుందని, కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రజలు మట్టి గణపతులనే పూజించుకోవాలని సూచించారు.

ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాలను ప్రోచాహించాలని కాలుష్య నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు .మట్టి విగ్రహాలు సహజంగా కరిగి పోయి నీరు, నేల స్వచ్ఛతను కాపాడతాయని ,అందువల్లన ప్రతి కుటుంబం ఎకో ఫ్రెండ్లీ గణపతిని ప్రతిష్ఠించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి అని సూచించారు. స్వచ్ఛంద సంస్థలు ఎకో ఫ్రెండ్లీ మట్టి గణేశ్ విగ్రహాల పంపిణీ కార్యక్రమాలు చేపట్టి పర్యావరణ రక్షణకు తోడ్పాటును అందించిన స్వచ్ఛంద సంస్థల కు సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ ,మాధురి , డి ఆర్ ఓ పద్మజ రాణి , జడ్పీ సీఈఓ జానకిరెడ్డి ,వాసవి మా ఇల్లు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తోపాజి అనంతకిషన్, ,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

## నిమజ్జన వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 25 (భారతశక్తి) : వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వినాయక విగ్రహాల నిమజ్జనానికి సిరిసిల్లలోని మానేరు తీరంలోని ప్రేమ్ నగర్, బ్రిడ్జి వద్ద చేస్తున్న ఏర్పాట్లను కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితే పలు శాఖల అధికారులు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ మాట్లాడారు. వినాయక మంటపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు. ప్రజా ప్రతినిధులు, యువత ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందుకు వెళ్ళి, వేడుకలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. వినాయక నిమజ్జనానికి కావలసిన నీటి సౌకర్యం, స్టేజ్, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని, పారిశుధ్య పనులు చేయించాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, డి.ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, నీటి పారుదల శాఖ అధికారులు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ కి కొత్త మొబైల్స్ మంత్ర ఫింగర్ప్రింట్ డివైస్, స్క్రీన్ గార్డ్ అడాప్టర్ పంచ్ అండ్ కేబుల్ పూర్తి సెట్ ను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 25: సోమవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ కి కొత్త మొబైల్స్ మంత్ర ఫింగర్ప్రింట్ డివైస్ అండ్ స్క్రీన్ గార్డ్ అడాప్టర్ పంచ్ అండ్ కేబుల్ పూర్తి సెట్ ను పంపిణీ చేయడం జరిగింది, మొత్తము 211 సెట్స్ జిల్లాకు రావడం జరిగింది ఈ మొబైల్స్ ఉపయోగించి ఫేస్ రికగ్నైజేషన్ యాప్ ద్వారా పెన్షన్ పంపిణీ అనేది చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఎవరికైనా ఫేస్ రికగ్నైజేషన్ రానియెడల మంత్ర డివైస్ ద్వారా ఫింగర్ ప్రింట్ ద్వారా పెన్షన్ పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలియజేసినారు. వీటి ద్వారా పెన్షన్ పంపిణీ నేరుగా లబ్ధిదారులకు చేరుతుంది. అంతేకాకుండా చాలా తక్కువ సమయంలో ఎక్కువ పెన్షన్లు పంపిణీ చేయడానికి అవకాశం ఉంటుంది. ఎవరి పెన్షన్ వారే నేరుగా వచ్చి తీసుకొనడానికి ఒక మంచి సదవకాశంను ఈ ప్రభుత్వం పెన్షనర్స్ అందరికీ కల్పించిందన్నారు. ఈ కార్యక్రమంలో బాన్స్ వాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, అడిషన్ కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, డిఆర్డిఓ సురేందర్, అడిషనల్ డిఆర్డిఓ విజయలక్ష్మి, టీజీ ఆన్లైన్ డిస్టిక్ కోఆర్డినేటర్, డిపిఎం పెన్షన్స్ శోభా రాణి హాజరైనారు.

# మధ్యాహ్న భోజన నిధుల దుర్వినియోగంపై విచారణకు డిమాండ్

జయశంకర్ భూపాలపల్లి.

)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల దుర్వినియోగం పై ఆర్ డి ఓ స్థాయి అధికారితో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఉత్తర తెలంగాణ ఇంచార్జ్ కొరిపెల్లి ప్రశాంత్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్, భూపాలపల్లి జిల్లా చైర్మన్ భూక్య సురేష్ నాయక్ ల ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ కు వినతిపత్రం ఇచ్చి డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఆర్ సి ప్రతినిధులు మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన నిధుల్లో జరుగుతున్న అవకతవకలపై 2018వ సంవత్సరం నుండి 2025 వరకు గల ఆర్థిక సంవత్సరాలకు సంబంధించిన మహాదేవపూర్ మండల వనరుల కేంద్రానికి చెందిన నిధులు ఎన్ని విడుదల అయిన వాటి గురించి వాటి వివరాలు పూర్తిస్థాయిలో ఖర్చు అయినాయా ఖర్చు చేసినట్లైతే వాటికి సంబంధించిన భౌతిక ఆధార ప్రతులు బహిరంగంగా పెట్టాలని అన్నారు. అదేవిధంగా డిజిటలేషన్ లో భాగంగా వచ్చినటువంటి సాంకేతిక టివి, ఆధార్ కిట్లు, ప్రింటర్లు, ఎన్ని వచ్చాయి ఎన్ని వాడకలో ఉన్న, లేని వాటి వివరాలకు సంబంధించిన స్టాక్ రిజిస్టర్ వివరాలు తెలియజేయాలని అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్



(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, ఆగస్టు 25: ప్రజావాణి దరఖాస్తులను త్వరగా శనివారంలోగా వివరాలను అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నుండి ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై 92 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమంపై ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని అందుకు తగ్గట్టు వివిధ శాఖలకు అందిన అర్జీలను ఆయా శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా శనివారంలోగా వివరాలను అందజేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి, జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి: కలెక్టర్ సందీప్ కుమార్ ఝా.



రాజన్న సిరిసిల్ల,ఆగస్టు 25 (భారత శక్తి) : ప్రజల సమస్యలే పరిష్కార పరిష్కారంగా తీసుకున్న ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన బాధితుల సమస్యలపై అధికారుల అలసత్వం ప్రదర్శించవద్దని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. జిల్లా సిరిసిల్ల సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మొత్తం దరఖాస్తులు 206 వచ్చాయి.రెవెన్యూ శాఖకు సంబంధించి 77, గృహ నిర్మాణ శాఖకు 30, డీఆర్డీఓకు 26, జిల్లా విద్యాధికారి కార్యాలయం 12, శ్రీ రాజరాజేశ్వర ఆలయ ఈవో కు 9, ఉపాధి కల్పన శాఖకు 8, జిల్లా సంక్షేమ అధికారి, ఎస్డీసీకి 6 చొప్పున, మైనార్టీ సంక్షేమ శాఖ, సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయానికి ఐదు చొప్పున, జిల్లా పంచాయతీ కార్యాలయానికి 4, ఎస్పీ ఆఫీస్ కు 3, జిల్లా వ్యవసాయ అధికారి, డీసీఎస్ఓ, ఎల్డీఎం, జిల్లా నీటి పారుదల శాఖ, జిల్లా రవాణా శాఖకు రెండు చొప్పున, జిల్లా వైద్యాధికారి, ఎస్సీ కార్పొరేషన్, డీవైఎస్ఓ, డిస్ట్రిక్ట్ వెటర్నరీ కార్యాలయం, ఈ డీ ఎంకు ఒకటి చొప్పున వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, జెడ్పీ సీఈవో వినోద్ కుమార్, డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ కి వినతి పత్రం అందజేత.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఆగస్టు 25: వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ రాజేష్ బాబు మాట్లాడుతూ కొందరు తమ స్వార్థం కోసం తిరుమల శ్రీవారికీ అత్యంత ఆప్తుడైన భక్తుడుఅయినా హథీరాం బాబా యొక్క మఠం ను కూల్చటానికి మరియు హథీరాం బాబా మఠంకు సంబంధించిన కొన్ని 100 ఎకరాల భూములను కబ్జా చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు.

తెలంగాణ బిజెపి పార్టీ రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ ని కలిసి హథీరాం బాబా మఠంకు సంబంధించిన భూములను మరియు మఠం ను కాపాడాలని సీతారాం నాయక్, మాజీ ఎంపీ మహబూబాబాద్, మరియు జాదవ్ రాజేష్ బాబు ఒక వినతి పత్రాన్ని అందజేశారు.

# అంధకారంలో మణుగూరు ప్రధాన రహదారి

**-అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రమాదాలు**

**-మండిపడ్డ రేణుక అక్షర మహిళా మండలి**



మణుగూరు, ఆగస్టు 25 (భారతశక్తి): పినపాక నియోజకవర్గానికి కేంద్ర బిందువైన మణుగూరు పట్టణంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ అలంకార ప్రాయంగా మారిందని రేణుక అక్షర మహిళ మండలి ఆరోపించారు. సోమవారం అంబేద్కర్ సెంటర్లో గల రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో మహిళ మండలి సభ్యులు విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మహిళ మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ మాట్లాడుతూ కోట్లు ఖర్చు పెట్టి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసిన సంవత్సరం కాలంలోనే చీకటి మయంగా మారిందని విమర్శించారు. మున్సిపాలిటీ, సమితి సింగారం గ్రామ పంచాయితీ అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రధాన రహదారిపై అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని మండిపడ్డారు. సంబంధించిన అధికారులకు మరమ్మతులు చేయాలని ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసిన దరఖాస్తులు బుట్ట దాఖలాలు చేస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అంధకారంగా మారిన మణుగూరులో రాత్రి వేళల్లో ప్రమాదాలు, దాడులు, చోరీలకు నిలయంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. దింతో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారని మహిళ మండలి సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాధన దుర్వినియోగం చేస్తున్నానరని ప్రభుత్వం సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు నిధులు వెచ్చిస్తుంటే, అధికారుల అసమర్థతతో కోట్లాది రూపాయలు వృథా అవుతున్నాయని, కొందరు జేబులు నింపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి త్వరితగతిన మణుగూరులో సెంట్రల్ లైటింగ్ మరమ్మతులు చేయించాలని కోరారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సీనియర్ నాయకులు ఎండీ షబానా, కోరి శ్యామల, సౌజన్య, రేణుక, రమణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు పారితోషకాలు తగ్గిస్తే ఊరుకోం

**ఫిక్స్ డ్ వేతనం 18 వేలు నిర్ణయించి చెల్లించాలి**

**సీఐటీయు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్**




భారత శక్తి ప్రతినిధి, మంచిర్యాల, ఆగస్టు 25:ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశా వర్కర్ల సమస్య పరిష్కరించాలని సోమవారం రోజున జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లిదుంపల రంజిత్ కుమార్ సీఐటీయు జిల్లా కార్యదర్శిలి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న ఆశా వర్కర్ల సమస్యలు మాత్రం పరిష్కరం చేయట్లేదు. కరోనా సమయంలో తన ప్రాణాలను సైతం పణంగా పెట్టిన ఆశాలకు నేడు గుర్తింపు, గౌరవం కూడా లేదు. ధరలు పెరుగుతున్న వాటికీ అనుగుణంగా వేతనాలు మాత్రం ప్రభుత్వాలు పెంచడం లేదు. వేతనాలు పెంచుమని ఓట్లు వేసుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశాలను పట్టించుకున్న పరిస్థితి లేదు. ప్రభుత్వ సంక్షేమ పథకాలల్లో ఆశాలకు ఇందిరమ్మ ఇండ్లు, ఇతర పథకాలు వర్తింపచేయాలి. శోభ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 20 ఏళ్ళుగా పని చేస్తున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పారితోషకం పేరుతో వెట్టి చాకిరీ చేయించుకుంటుంది. పారితోషకాలు తగ్గిస్తామని చెప్పడం సరైంది కాదు. తగ్గిస్తే ఊరుకోం. సుప్రీం కోర్ట్ తీర్పు కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిగణలోకి తీసుకోకుండా కనీస వేతనాలు చలంచకుండా ఆశ వర్కర్లను శ్రమ దోపిడీకి గురిచేస్తుంది. ఏ.ఎన్సి.సి టార్గెట్స్ తో ఏ.ఎన్.ఎం లు మెడికల్ ఆఫీసర్ లు ఇబ్బందులు గురిచేస్తున్నారు.సబ్ సెంటర్ డ్యూటీలను తీసివేయాలి. జిల్లా మాత శిశు ఆసుపత్రిలో ఆశ వర్కర్లకు కేటాయించిన ప్రత్యేక గదిని ఆశాలకు ఇవ్వాలి. పీహెచ్సీలలో ఆశాలకు కనీస సౌకర్యాలు కల్పించాలి. ప్రతి నెల జీతం రిపోర్ట్ చేసే ఏ.ఎన్.ఎం లల్లో కొంతమంది ఆశాలతో వారి రిపోర్ట్ లు కూడా ఆన్లైన్ చేస్తేనే జీతం చేస్తామని బెదిరిస్తున్నారు.ఆశాల పట్ల అధికారుల బెదిరింపులు ఆపాలి. ప్రతి నెల నెల వేతనాలు, అన్ని రకాల పెండింగ్ బిల్లులు చెల్లించాలి. ఈ కార్యక్రమంలో జి ప్రకాష్ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు , చల్లూరి దేవదాస్ , అంబటి లక్ష్మణ్ సిఐటియు మండలల కన్వీనర్లు, పాయిరాల రాములు రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి , సరోజ, విజయలక్ష్మి కవిత లీలావతి సువర్ణ అరుంధతి లక్ష్మి ఆశా యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నియోజకవర్గం అభివృద్ధి విషయంలో బిజెపి, బీఆర్ఎస్ పార్టీల నాయకులతో బహిరంగ చర్చకు సిద్ధం : ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



భారత శక్తి ప్రతినిధి, మంచిర్యాల, ఆగస్టు 25:మంచిర్యాల పట్టణంలోని వారి నివాసం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఘాటుగా స్పందించారు.రాబోయే ఎన్నికల్లో కేంద్రంలోనూ ఇటు రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.మంచిర్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి హైదరాబాద్ కు సరి సమానంగా నిలబెడతానని అన్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని లేనటువంటి 400 మెగావాట్ల సబ్ స్టేషన్, మంచిర్యాల 220 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను లక్షెట్టిపేట్ లో 130 మెగా వాట్లా సబ్ స్టేషన్ ను నస్పూర్ లో ఏర్పాటు చేసేందుకు అనుమతులు వచ్చాయని అన్నారు.అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంది కాబట్టే నాపై కొందరు నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. అభివృద్ధికి అడ్డుపడితే సహించేది లేదని ఘాటుగా విమర్శించారు బతుకమ్మ కానుకగా మహిళలకు శ్రీ శక్తి భవనం నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నానని తెలిపారు.మంచిర్యాల పట్టణంలో శిథిలా వ్యవస్థలో ఉన్న బాయ్స్ హై స్కూల్ గర్ల్స్ హై స్కూల్ భవనాలను తొలగించి నూతన భవనాలు నిర్మిస్తామని అన్నారు. జిల్లాకు త్వరలోనే నవోదయ హై స్కూల్ మంజూరు అవుతుందని తెలిపారు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని అన్నారు.హాజీపూర్ మండలంలోని ముల్కల వద్ద నిర్మిస్తున్న ఇండస్ట్రియల్ హబ్ ద్వారా రెండు వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు.వచ్చే వినాయక చవితి సందర్భంగా వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించి మున్సిపాలిటీ ద్వారా త్రాగునీరు సానిటేషన్ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలను ఎవరైనా ఇబ్బందులకు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ప్రజలను కోరారు.నాకు గత 20 రోజు అనారోగ్యానికి గురి కావడం జరిగింది నేను ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేసిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మహిళా నాయకురాలకు, కార్యకర్తలకు అభిమానులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ కొక్కిరాల సురేఖ , తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 25 (భారత శక్తి) : ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 29 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా,నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# యూరియా కొరతతో రైతులు వేతలు

**-రైతు వేదిక ముందు టిఆర్ఎస్ ఆందోళన**

**-పరిష్కరించాలని మండల అధ్యక్షుడు డిమాండ్**



మణుగూరు, ఆగస్టు 25 (భారతశక్తి): రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు వేతలు పడుతున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, పిఏసిఎస్ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తంచేశారు. బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని గుట్టమల్లారం రైతు వేదిక వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారికి రైతుల పక్షాన వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కుర్రి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా నెలకొన్న తీవ్ర యూరియా కొరతల వలన రైతులు పడే ఇబ్బందులను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రైతులు విత్తనాలు వేసి పంటలకు ఎరువులు దొరక్క తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పంటలు ఎండిపోవడమే కాకుండా రైతులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని తెలిపారు. రైతు సమస్యలను పట్టించుకోవడంలో రేవంత్ సర్కార్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు. గత కేసిఆర్ ప్రభుత్వంలో ఎన్నడూ యూరియా కొరత అనేది రైతులకు తెలియదని, కానీ ప్రజలను మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని ఎద్దేవా చేశారు. ముందు చూపులేని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు యూరియా సకాలంలో సరఫరా చేయలేకపోవడంతో రైతులు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యూరియా కొరత వలన పంటల పెరుగుదల ఆగి, దిగుబడులు తగ్గుముఖం పట్టాయన్నారు. రైతులకు అవగాహన కల్పించి ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం జరిగితే బిఆర్ఎస్ పార్టీ తరపున పెద్ద ఎత్తున పోరాటాలు ఆందోళనలు నిరసనలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కుంట లక్ష్మణ్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల కృష్ణ, తాళ్లపల్లి యాదగిరి గౌడ్, జావిద్ పాషా, మేకల రవి, బీసీ సెల్ అధ్యక్షులు అక్కి నరసింహారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేర్పుల సురేష్, యువజన అధ్యక్షులు బోశెట్టి రవి, పట్టణ యువజన అధ్యక్షులు గుర్రం సృజన్, యువజన నాయకులు, తాళ్లపల్లి రాహుల్ జక్కం రంజిత్ కుమార్, పద్దం శ్రీనివాస్, మహిళా నాయకురాలు రేగులగడ్డ సుజాత, స్వరూప, సుప్రియ, జోష్ణ , రజిత, తదితరులు పాల్గొన్నారు.

# అంతరాష్ట్ర ద్విచక్రవాహనాల దొంగ అరెస్ట్.

**-08 ద్విచక్రవాహనాలు స్వాధీనం.**

**తెలుగు రాష్ట్రల్లో నిందుతునిపై మర్డర్,దొంగతనం,చీటింగ్ కేసులు.**

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.**




రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 25 (భారత శక్తి): అంతరాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగను అరెస్ట్ చేసి 08 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితె తెలిపారు. సోమవారం జిల్లా సెంట్రల్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, ఈస్ట్ గోదావరి జిల్లా బిక్కవోలు మండలం వులుపల్లి గ్రామానికి చెందిన అంబటి రాంబాబు అనే వ్యక్తి తెలుగు రాష్ట్రల్లో ఆన్లైన్ గేమ్స్/స్టాక్ మార్కెట్ డబ్బులు పెట్టి పెద్దమొత్తంలో డబ్బులు పోగొట్టుకోగా ఎలాగైనా సులభ మార్గంలో డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో దొంగతనాలు చేయాలని నిర్ణయించుకొని కాకినాడ లో 2019 సంవత్సరంలో ఒక ఇంటిలో దొంగతనికి పాల్పడగా అడ్డుగా వచ్చిన ఇద్దరు వ్యక్తులను హత్య చేయగా అట్టి హత్య కేసులో రిమాండ్ కాకా,అనంతరం హైదరాబాద్ పట్టనికి మకాం మార్చి ద్విచక్ర వాహనాలకు పాల్పడగా గుంటూరు జిల్లా కి చెందిన మంద్రు నారాయణ అనే వ్యక్తి యూనిమని లో చేస్తున్న ఉద్యోగ నిమిత్తం దాదాపు రెండు నెలల క్రితం రోజున సిరిసిల్లకి వచ్చి వెళ్లే దారిలో వెంట్రవుపల్లి గ్రామంలో టిఫిన్ చేయడానికి అగగా టిఫిన్ సెంటర్ ముందు వాహనం నిలిపి వెళ్లి టిఫిన్ చేసి వచ్చే సరికి వాహన లేనందున బోయినపల్లి పోలీస్ స్టేషన్ లో నారాయణ పిర్యాదు చేయగా బోయినపల్లి ఎస్.ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు లో భాగంగా జిల్లా టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్,టాస్క్ఫోర్స్ సిబ్బంది,బోయినపల్లి పోలీస్ సిబ్బందితో టీమ్ ఏర్పాటు చేసి దర్యాప్తు చేయగా సాంకేతికత ఆధారంగా హైదరాబాద్ లో అదుపులోకి తీసుకొని విచారించగా నాలుగు సంవత్సరాలు 22 ద్విచక్ర వాహనాలు దొంగలించనని,నాపై హత్య కేసు,చీటింగ్ కేసులు ఉన్నాయని ఒప్పుకోగా జిల్లా టాస్క్ఫోర్స్ పోలీసులు 08 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకోని అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. మిగతా వాహనాలు కూడా త్వతలో రికవరీ చేయడం జరుగుతుందని తెలిపగారు. అనంతరం ఈ కేసులో చాక్యచక్యంగా వ్యవహరించి దొంగను పట్టుకోవడంలో కృషిచేసిన టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్స్, సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఎస్పీ వెంట టాస్క్ఫోర్స్ ఇన్స్పెక్టర్ నటేష్,ఎస్.ఐ లు రమాకాంత్, శ్రీకాంత్,సిబ్బంది తిరుపతి, రాజేష్, శ్రీనివాస్, ఉమపతి, శ్రీనివాస్,మహిపాల్,శివ ఉన్నారు.

# మైదుకూరులో కుక్కలు బెడద

మైదుకూరు మైదుకూరు పట్టణంలో వీధి వీధిలో కుక్కల బెడద ఎక్కువచికెన్, మటన్ అంగడి దగ్గర వీధుల్లో ఉన్న కుక్కలు వల్లప్రయాణికులకు అటు వీధుల్లో నివాసం ఉంటున్న వ్యక్తులకు ఇబ్బందికరంగా మారడంరాత్రివేళ వాహనాలను వెంటపడుతూ ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారడం వీటిపై స్పందించిన మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టి వీధి కుక్కల నిర్మూలనకై మైదుకూరు పలు ప్రాంతాలలో కుక్కలను పట్టి ఆటో బోన్ లో బంధించడం జరిగింది. కుక్కల నిర్మాణపై స్పందించిన ప్రయాణికులు కుక్కలు పందుల బెడద మైదుకూరు ప్రాంతంలో ఎక్కువగా ఉన్నాయని గతంలో చిన్నపిల్లలను సహితం కుక్కలు పందులు కరవడం వల్ల చాలామంది హాస్పిటల్లో పాలు కావడం జరిగిందని వాటి నిర్మూలనకై ఇంకా మున్సిపాలిటీ అధికారులు తగు చర్యలు చేపట్టవలసిందిగా తెలపడం జరిగింది.

# విద్యార్థులకు సరిపడా నాణ్యమైన భోజనాన్ని అందించాలి

.జయశంకర్ భూపాలపల్లి.విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాల మరియు బీసీ బాలికల వసతి గృహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాలకు ఎమ్మెల్యే చేరుకున్నారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో మంచినీటి కొరకు ఒక ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థులు అడగ్గా, వెంటనే సదరు గుత్తేదారుతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, వర్షానికి గ్రౌండ్లో నీరు నిలుస్తుందని, హాస్టల్లో ఫ్లోరింగ్ దెబ్బతిన్నదని విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో, ఎమ్మెల్యే ఈడబ్ల్యూఐడిసి ఏఈ కి ఫోన్ చేసి అవసరమైన ఎస్టిమేషన్లను రేపటికల్లా తయారుచేసి వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ ఇంటర్మీడియట్ బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని, కొత్త భవనం కావాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేలను కోరారు. అనంతరం చికెన్ ఇతర సరుకులను ఆలస్యంగా సప్లై చేసిన సదరు కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో సౌకర్యాలు, అల్పాహారం, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం వరకు ఎమ్మెల్యే నడుచుకుంటూ వెళ్లారు. అక్కడ వంటశాలలో వండుతున్న ఆహార పదార్థాలను ఎమ్మెల్యే పరిశీలించి, వంటలను రుచి చూశారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు వడ్డించే బగారా రైస్ లో కొన్ని పదార్థాలు కలపకపోవడంతో ఎమ్మెల్యే వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ మరియు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు కావాలని ఎమ్మెల్యేను అడిగారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే...గణపురం మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యేకు వైద్యాధికారిణి డాక్టర్ అనూష స్వాగతం పలికారు. ఎమ్మెల్యే హాస్పిటల్ లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్యాధికారిణిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను వైద్యాధికారిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, పెండింగ్ పనులకు సంబంధించి ఎస్టిమేట్స్ ను తయారు చేసుకుని రావాలని సంబంధిత శాఖ డీఈ ని ఎమ్మెల్యే ఆదేశించారు.



# డ్రీమ్ 11తో కటీఫ్..

## అధికారికంగా ప్రకటించిన బీసీసీఐ

దిల్లీ: భారత జట్టుకు ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించిన డ్రీమ్ 11 )తో బీసీసీఐ ఒప్పందం రద్దు చేసుకుంది. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందిన నేపథ్యంలో ఈమేరకు నిర్ణయం తీసుకుంది. భవిష్యత్తులోనూ ఇలాంటి సంస్థలతో సంబంధాలు కొనసాగించబోమని బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా అధికారికంగా వెల్లడించారు.

ఇప్పటికే డ్రీమ్ 11 ప్రతినిధులు బీసీసీఐ కార్యాలయానికి వెళ్లి సంప్రదింపులు జరిపారు. కొత్త చట్టం కారణంగా తాము ఈ ఒప్పందాన్ని కొనసాగించలేమని వారు చెప్పినట్లు తెలుస్తోంది. మరికొన్ని రోజుల్లో ఆసియా కప్ ప్రారంభం కానున్న నేపథ్యంలో బీసీసీఐ ఈ నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు డ్రీమ్11 స్థానంలో కొత్త స్పాన్సరర్‌ను వెతుక్కునే అవసరం ఏర్పడింది. అందుకోసం త్వరలోనే టెండర్లు ప్రారంభించనున్నట్లు బీసీసీఐ వర్గాల సమాచారం.

మూడేళ్ల కాలానికి 2023లో బీసీసీఐతో డ్రీమ్ 11 రూ.358 కోట్లతో ఈ ఒప్పందం చేసుకుంది. ఇప్పుడు మధ్యలో నిష్క్రమించాల్సి వచ్చింది. అయినప్పటికీ.. ఈ సంస్థపై భారత క్రికెట్ మండలి ఎలాంటి జరిమానా విధించడం లేదట. ఒప్పందం ప్రకారం చట్టపరమైన కారణాలతో మధ్యలో స్పాన్సర్‌షిప్‌ను వదిలేసినా.. ఎలాంటి జరిమానా పడకుండా నిబంధన ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలాఉండగా.. పలు ఐపీఎల్ ఫ్రాంఛైజీలకూ డ్రీమ్11 స్పాన్సరర్‌గా వ్యవహరిస్తోన్న సంగతి తెలిసిందే. ఆ జట్లు కూడా ఇప్పుడు సంబంధాలు తెంచుకునే అవకాశాలున్నాయి.

మరోవైపు, డ్రీమ్ 11 మాతృసంస్థ డ్రీమ్ స్పోర్ట్స్ ఆర్థికసేవల రంగంలోకి అడుగుపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం కొత్త యాప్ 'డ్రీమ్ మనీ'ని అందుబాటులోకి తేనున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఈ యాప్ ప్రయోగాత్మక దశలో ఉంది. గూగుల్ ప్లే స్టోర్ వద్ద లభ్యమవుతున్న సమాచారం ప్రకారం పసిడి కొనుగోలు, ఫిక్స్‌డ్ డిపాజిట్ సేవలను డ్రీమ్ మనీ యాప్ అందివ్వనుంది.

# వాళ్లు ఆడితే చూడాలని ఉంది: వసీమ్ అక్రమ్

ప్రతిష్ఠాత్మకమైన ఆసియా కప్ సెప్టెంబర్ 9 నుంచి ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఆగస్టు 19న 15 మంది సభ్యులతో కూడిన భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. టీమ్ఇండియా తన మొదటి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడనుంది. సెప్టెంబర్ 14న భారతజట్టు, పాకిస్థాన్‌తో తలపడనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ మ్యాచ్ ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పాకిస్థాన్ మాజీ క్రికెటర్ వసీమ్ అక్రమ్ మాత్రం.. ఇండియా, పాక్ టెస్ట్ మ్యాచ్‌లు ఆడితే చూడాలని ఉందని అంటున్నాడు.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత.. భారత్, పాకిస్థాన్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అలాగే 2013 నుంచి కూడా ఈ ఇరు దేశాలు ద్వైపాక్షిక సిరీస్‌ల్లో తలపడటం లేదు. కేవలం వరల్డ్ కప్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ, ఆసియా కప్‌లాంటి టోర్నమెంట్లలో తటస్థ వేదికలపై మాత్రమే ఈ ఇరుజట్లూ ఒకదానితో మరోటి తలపడుతున్నాయి.

'ఆసియా కప్.. ప్రపంచవ్యాప్తంగా ఫ్యాన్స్‌కు పండుగ లాంటిది. టీమ్ఇండియా, పాకిస్థాన్ టెస్ట్ సిరీస్ ఆడితే నాకు చూడాలని ఉంది. ఇది జరగడానికి చాలా సమయం పట్టొచ్చు. కానీ ఇరు దేశాల అభిమానులకు చారిత్రక విశేషంగా మారుతుంది. ప్రస్తుతం



టీమ్ ఇండియా అద్భుతమైన ఫామ్‌లో ఉంది. ఆసియా కప్‌లో వాళ్లు ఫేవరేట్స్‌గా బరిలోకి దిగుతారు. ఒత్తిడిని అధిగమిస్తే ఆ జట్టు కచ్చితంగా విజయం సాధిస్తుంది' అని వసీమ్ అక్రమ్ ఓ ఇంటర్వ్యూలో అన్నాడు.

అలాగే ఆసియా కప్‌లో భాగంగా భారత్, పాకిస్థాన్ తలపడే మ్యాచ్‌ల గురించి కూడా అతడు మాట్లాడాడు. 'ఈ మ్యాచ్‌లు కూడా ఇతర భారత్- పాకిస్థాన్ మ్యాచ్‌ల్లానే కచ్చితంగా వినోదాత్మకంగా ఉంటాయని నేను భావిస్తున్నాను. కానీ ఆటగాళ్లు, అభిమానులు క్రమశిక్షణతో ఉంటారని, హద్దులు దాటరని.. ఆశిస్తున్నా' అని వసీమ్ అక్రమ్ పేర్కొన్నాడు.

# ఓ మేటి ఇన్నింగ్స్ ముగిసింది

దిల్లీ: దశాబ్ద కాలానికి పైగా టెస్టు క్రికెట్లో భారత జట్టుకు గోడలా నిలిచిన బ్యాటర్ చెతేశ్వర్ పుజారా ఆటకు వీడ్కోలు పలికాడు. అన్ని రకాల క్రికెట్ నుంచి రిటైరవుతున్నట్లు ఆదివారం సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. "భారత జట్టు తరఫున ఆడాలని చిన్నప్పుడు కల కన్నా. ఆట నాకు ఇంతిస్తుందని అనుకోలేదు. అమూల్యమైన అవకాశాలు, ఎన్నో అనుభవాలు, ఎంతో ప్రేమ.. అన్నింటికన్నా ముఖ్యంగా నా రాష్ట్రానికి, ఈ గొప్ప దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశమిచ్చింది" అని పుజారా పేర్కొన్నాడు. "భారత జెర్సీని ధరించడం, జాతీయ గీతాన్ని ఆలపించడం, మైదానంలో అడుగుపెట్టిన ప్రతిసారీ అత్యుత్తమ ప్రదర్శన చేయడానికి ప్రయత్నించడం.. ఇవన్నీ కలిగించిన అనుభూతిని మాటల్లో చెప్పలేను. కానీ మంచి విషయాలన్నింటికీ ఏదో ఒక రోజు ముగింపు పలకాల్సిందే. అన్ని రకాల భారత క్రికెట్ నుంచి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నా" అని చెప్పాడు. బీసీసీఐ, సౌరాష్ట్ర క్రికెట్ సంఘం, సహచరులు, సహాయ సిబ్బంది, కోచ్‌లకు అతడు కృతజ్ఞతలు తెలిపాడు. విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించిన నేపథ్యంలో పుజారా వీడ్కోలు మరీ ఆశ్చర్యం కలిగించేదేమీ కాదు. చివరిసారి 2023 జూన్‌లో టెస్టు మ్యాచ్ ఆడిన 37 ఏళ్ల పుజారాకు తిరిగి జట్టులోకి వచ్చే దారి పూర్తిగా మూసుకుపోయింది.



పుజారా 2010లో టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. 103 టెస్టుల్లో 43.60 సగటుతో 7195 పరుగులు చేశాడు. టెస్టుల్లో భారత్ తరఫున అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్ల జాబితాలో పుజారా ఎనిమిదో స్థానంలో ఉన్నాడు. అతడు ఫస్ట్‌క్లాస్ క్రికెట్లో 21301 పరుగులు చేశాడు. రాబోయే దేశవాళీ సీజన్‌లో పుజారా ఆడతాడని అనుకున్నారు. కానీ వీడ్కోలుకు ఇదే సరైన సమయమని అతడు భావించాడు. "పుజారా వచ్చే సీజన్‌లో ఆడతాడని మేం ఆశించాం. కానీ అతడి నిర్ణయాన్ని గౌరవిస్తాం. మైదానం నుంచి అతడు వీడ్కోలు చెబితే బాగుండేది. పుజారాకు శుభాకాంక్షలు" అని సౌరాష్ట్ర క్రికెట్ సంఘం అధ్యక్షుడు జయ్‌దేవ్ షా అన్నాడు.

# పిచ్‌పై గోడ కట్టిన వేళ..

## బౌలర్లకు అగ్నిపరీక్షే..

: టెస్ట్ క్రికెట్()లో బ్యాటింగ్ ఓ ప్రత్యేకమైన కళ. 20 వికెట్లు పడగొడితేనే విజయం. బ్యాటర్లు నిగ్రహంగా క్రీజులో నిలదొక్కుకొని.. బౌలర్ల తప్పులను పసిగట్టి స్కోర్‌బోర్డును వెల్లగా ముందుకు తీసుకెళ్లాలి. దీనికి భిన్నంగా దూకుడుగా ఆడి వికెట్లు సమర్పించుకొంటే.. ప్రత్యర్థి బ్యాటర్లు క్రీజులో అధిక సమయం పాతుకుపోయి భారీ లక్ష్యాలను ముందుంచే ప్రమాదం ఉంది. పరుగులు ఎంత ముఖ్యమో.. క్రీజులో ఎక్కువసేపు నిలబడటం అంతే కీలకం. ఈ కళలో ఆరితేరిన అరుదైన బ్యాటర్లలో చెతేశ్వర్ పుజారా ఒకడు. భారత్ తరఫున ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధిక బంతులు ఎదుర్కొన్న రికార్డు అతడి సొంతం..! పిచ్‌పై గోడ కట్టారా అన్నట్లు ఆడిన భారత ఆటగాళ్ల ఇన్నింగ్సులు ఇవి. వారెవరో చదివేయండి.



పోరాడి డ్రా చేసిన గావస్కర్..

దిగ్గజ ఓపెనర్ సునీల్ గావస్కర్ కెరీర్‌లో మర్చిపోలేని మ్యాచ్ 1981లో బెంగళూరులో ఇంగ్లాండ్‌తో జరిగింది. ఈ మ్యాచ్‌లో లిటిల్ మాస్టర్ 172 పరుగులు చేశారు. ఇందుకోసం ఏకంగా 472 బంతులను ఎదుర్కొన్నాడు. ఈ ఇన్నింగ్స్‌లో 19 ఫోర్లు కొట్టారు. దీంతో భారత్ స్కోర్ 428కి చేరి, 28 పరుగుల ఆధిక్యం లభించింది. మ్యాచ్ డ్రాగా ముగిసింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గావస్కర్‌ను వరించింది.

ఆసీస్ పిచ్‌లపై బౌలర్లకు అగ్నిపరీక్ష

స్వదేశంలో ఆస్ట్రేలియా బౌలర్లను ఆడటం అంత ఈజీ కాదు. అలాంటిది 1992లో సిడ్నీ వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో రవిశాస్త్రి) ఏకంగా 477 బంతులను ఎదుర్కొని డబుల్ సెంచరీ (206) చేశారు. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 313 స్కోర్ సాధిస్తే.. శాస్త్రి ఇన్నింగ్స్ సాయంతో భారత్ 483 చేసింది. బౌలింగ్‌లో అతడు నాలుగు వికెట్లు తీసుకొని రాణించాడు. డ్రా అయిన ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు.

విండీస్ బౌలర్లు రెక్కలు ముక్కలు చేసుకొన్నా..

90ల్లో విండీస్ బౌలింగ్ క్రికెట్ ప్రపంచాన్ని గడగడలాడించింది. ఆంబ్రోస్, వాల్ష్, బిషప్, రోజ్ వంటి భీకరమైన సీమ్ దళం ఉంది. 1997 పోర్ట్ ఆఫ్ స్పెయిన్ వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో భారత బ్యాటర్ నవ్‌జోత్ సింగ్ సిద్ధూ (%చ్మ్ఞజయిశ్రీ రాఱఅస్త్రష్ట్ర రాఱఎష్ట్రబ%) విండీస్ బౌలర్ల సహనాన్ని పరీక్షించాడు. 491 బంతులను ఎదుర్కొని 201 పరుగులు సాధించాడు. తొలి ఇన్నింగ్స్‌లో ప్రత్యర్థి జట్టు 296 స్కోర్ సాధించగా.. భారత్ 436 చేసింది. ఈ ఇన్నింగ్స్ కరేబియన్ బౌలర్లకు చాలాకాలం గుర్తుండిపోయింది.

దాయాదికి వారి సొంతగడ్డ పైనే దడ పుట్టించిన 'ది వాల్'

2004లో రావల్పిండి వేదికగా జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో రాహుల్ ద్రవిడ్ చుక్కలు చూపించాడు. 495 బంతులను ఎదుర్కొని 270 పరుగులు చేశాడు. 54.54 సగటు సాధించిన అతడు ఆ ఇన్నింగ్స్‌లో ఏకంగా 34 బౌండరీలు బాదాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 600 పరుగులు చేయగా.. పాక్ 224 చేసింది. మొత్తం మీద భారత్‌కు 131 పరుగుల భారీ విజయాన్ని ద్రవిడ్ అందించాడు. సౌమ్యంగా కనిపించే రాహుల్ ద్రవిడ్ పాక్ బౌలర్లకు పీడకలగా మారాడు.

భారత్ క్రికెట్ చరిత్రలో ఇదో మారథాన్ ఇన్నింగ్స్

ఈ జాబితాలో చెతేశ్వర్ పుజారా ( మారథాన్ ఇన్నింగ్స్ అగ్రస్థానంలో ఉంటుంది. 2017లో రాంచీ వేదికగా ఆసీస్‌తో జరిగిన మ్యాచ్‌లో విశ్వరూపం చూపించాడు. 672 నిమిషాలు క్రీజులో పాతుకుపోయి 525 బంతులను ఎదుర్కొని 202 పరుగులు సాధించాడు. భారత్ 603 పరుగులకు డిక్లేర్ చేసింది.

నిలువెత్తు నిగ్రహం

చెక్కుచెదరని ప్రపంచ రికార్డు

ఈ జాబితాలో ప్రపంచ రికార్డు మాత్రం భారత్ పేరిట లేదు. 1938 ఆగస్టు 20నే దీనిని సృష్టించారు. ఇప్పటికీ దానిని టచ్ చేసిన వాళ్లు లేరు. ఇంగ్లాండ్ బ్యాటర్ నియోనార్డ్ హట్టొన్ ఓవల్ మైదానం వేదికగా ఆసీస్‌పై దీనిని నెలకొల్పాడు. నాడు 847 బంతులను ఎదుర్కొని.. 364 పరుగులు చేశాడు. ఇందుకోసం 797 నిమిషాలు మైదానంలో ఉన్నాడు.

# లక్ష్య, సింధులకు పరీక్ష

పారిస్: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత స్టార్ షట్లర్లు లక్ష్యసేన్, పి.వి.సింధులకు పరీక్ష ఎదురవనుంది. గత కొంతకాలంగా ఫామ్‌తో ఇబ్బందులు పడుతున్న భారత క్రీడాకారులకు ప్రపంచ టోర్నీలో కఠినమైన డ్రా పడింది. సోమవారం ప్రారంభంకానున్న ఈ టోర్నీలో పురుషుల సింగిల్స్ తొలి రౌండ్లో షై యుకి (చైనా)తో లక్ష్యసేన్, జోకిమ్ ఓల్డార్ఫ (ఫిన్లాండ్)తో హెచ్.ఎస్.ప్రణయ్ తలపడనున్నారు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో అద్భుత రికార్డున్న సింధు ఈసారి ఎలా ఆడుతుందన్నది చూడాలి. 2019లో స్వర్ణం.. 2018, 2017లో రెండు రజతాలు.. 2014, 2013లో రెండు కాంస్యాలతో మొత్తం సింధు అయిదు పతకాల్ని కైవసం చేసుకుంది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో కలోయానా నల్బంతోవా (బల్గేరియా)తో సింధు పోటీపడనుంది. మొదటి రెండు రౌండ్లు అధిగమిస్తే ప్రిక్వార్టర్‌ఫైనల్లో రెండో సీడ్ వాంగ్ జి యి (చైనా)తో సింధు తలపడొచ్చు. భారత స్టార్ జోడీ సాత్విక్ సాయిరాజ్- చిరాగ్‌శెట్టికి తొలి రౌండ్లో బై లభించింది. రెండో రౌండ్లో హరిహరన్- రుబన్ కుమార్ లేదా ల్యూ



హెంగ్- యాంగ్ హాన్ (చైనీస్ తైపీ) జోడీతో సాత్విక్- చిరాగ్ జంట పోటీపడుతుంది. మహిళల డబుల్స్‌లో గాబ్రియెలా- స్టెఫానీ (బల్గేరియా)తో రుతుపర్ణ- శ్వేతపర్ణ, మార్గోట్- కెమిలీ (ఫ్రాన్స్)తో ప్రియ- శ్రుతి.. మిక్స్‌డ్ డబుల్స్‌లో లియాంగ్- వెంగ్ (మకావు)తో రోహన్ కపూర్- గద్దె రుత్విక శివాని తమ పోరాటాన్ని ప్రారంభించనున్నారు. ధ్రువ్ కపిల- తనీషా క్రాస్టో జోడీకి బై లభించింది.

# వయసు మళ్లిన కుర్రాడు.. అతడి బౌలింగ్‌తో బ్యాటర్లు బేజారు..

టీ20లంటే కుర్రాళ్ల ఆట. అందులో 40 ఏళ్లు పైబడ్డ వాళ్లు ఆడడమే అరుదు. అలాంటిది 46 ఏళ్ల వయసున్న ఒక బౌలర్.. విధ్వంసకంగా ఆడే యువ బ్యాటర్లకు ముచ్చెమటలు పట్టిస్తే? తన బౌలింగ్‌ను ఆడడం ప్రత్యర్థి జట్లకు కఠిన సవాలుగా మారితే? అతను బంతి అందుకోగానే పరుగుల జోరుకు అడ్డుకట్ట పడి, వికెట్ల పతనం వేగం అందుకుంటుంటే? ప్రపంచ క్రికెట్లో ) 46 ఏళ్ల వయసులో వికెట్ల వేటలో దూసుకెళ్తూ తనకు తానే సాటి అనిపిస్తున్నాడు.

ఈ మధ్యే లెజెండ్స్ ప్రపంచ ఛాంపియన్‌షిప్ జరిగింది. అందులో అందరూ రిటైరైన ఆటగాళ్లే తలపడ్డారు. 50 ప్లస్ ఆటగాళ్లు కూడా బరిలో నిలిచారు. అలాంటి లీగ్‌లో 46 ఏళ్ల ఇమ్రాన్ తాహిర్ కూడా ఆడాడు. చక్కటి ప్రదర్శన చేశాడు. 5 మ్యాచ్‌ల్లో 19.2 సగటుతో 8 వికెట్లు పడగొట్టాడు. ఐతే వయసు మళ్లిన ఆటగాళ్లపై ఓ స్పిన్నర్ సత్తా చాటడంలో ఏముంది విశేషం అనుకోవచ్చు. కానీ అదే ఆటగాడు.. యువ ఆటగాళ్లు బరిలో ఉన్న, అత్యంత పోటీ ఉండే కరీబియన్ ప్రీమియర్ లీగ్‌లోనూ ఆడుతున్నాడు. కానీ ఏదో మొక్కుబడిగా కాదు. ఒక జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. వికెట్ల వేటలో కుర్రాళ్లను మించి దూసుకెళ్తున్నాడు. రికార్డుల పని పడుతున్నాడు. ఇంత పెద్ద వయసులో ప్రొఫెషనల్ క్రికెట్లో అంత ప్రభావం చూపించిన మరొక బౌలర్ ప్రపంచ క్రికెట్ చరిత్రలో మరొకరు లేరు అంటే అతిశయోక్తి కాదు.

# రష్యాలో భారతీయ కార్మికులకు భారీ డిమాండ్..

**రష్యా, ఆగష్టు 25:** రష్యాలో భారతీయ నిపుణులకు, కార్మికులకు డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. సంప్రదాయ రంగాలతో పాటు ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి కీలకమైన విభాగాల్లోనూ రష్యన్ కంపెనీలు భారతీయులను నియమించుకోవడానికి అధిక ఆసక్తి చూపుతున్నాయి. ఈ విషయాన్ని రష్యాలో భారత రాయబారిగా వ్యవహరిస్తున్న వినయ్ కుమార్ స్వయంగా వెల్లడించారు. ఆయన ఇటీవల రష్యా ప్రభుత్వ వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఈ కీలక విషయాలను పంచుకున్నారు. రష్యాలో మానవ వనరుల అవసరం ఉందని, అదే సమయంలో భారత్‌లో నైపుణ్యం కలిగిన మానవశక్తి అందుబాటులో ఉందని వినయ్ కుమార్ తెలిపారు. "ప్రస్తుతం రష్యా చట్టాలు, నిబంధనలు, కోటా పరిమితులకు లోబడి అక్కడి కంపెనీలు భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయి. ఇప్పటివరకు ఎక్కువగా నిర్మాణ, టెక్స్‌టైల్ రంగాల్లోనే మనవాళ్లు పనిచేస్తున్నారు. అయితే, ఇప్పుడు మెషినరీ, ఎలక్ట్రానిక్స్ వంటి సాంకేతిక విభాగాల్లోనూ వారి అవసరం పెరుగుతోంది" అని ఆయన వివరించారు. భారతీయులు అధిక సంఖ్యలో రష్యాకు వస్తుండటంతో రాయబార కార్యాలయంపై పనిభారం కూడా పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం వచ్చి వెళ్లే వారికి పాస్‌పోర్ట్‌ల పునరుద్ధరణ, పిల్లల జనన ధృవీకరణ పత్రాలు, పాస్‌పోర్ట్‌లు పోగొట్టుకున్నప్పుడు అందించే సేవలు వంటి కాన్సులర్ సేవలు ఎక్కువగా అవసరమవుతున్నాయని తెలిపారు. అమెరికా, కెనడా, యూకే వంటి పాశ్చాత్య దేశాలు వలసల విషయంలో కఠిన నిబంధనలు అమలు చేస్తున్న తరుణంలో, రష్యా భారతీయులకు ఉపాధి అవకాశాలు కల్పించడం ప్రాధాన్యత సంతరించుకుంది. భారత్ రష్యా మధ్య ఎప్పటినుంచో బలమైన స్నేహ సంబంధాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో రష్యాలో భారతీయులకు ఉపాధి అవకాశాలు పెరగడం ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## అభిషేక్ మను సింఘ్వీతో
# సీఎం రేవంత్ రెడ్డి భేటీ

**హైద్రాబాద్, ఆగష్టు 25 (భారత శక్తి) :** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో సమావేశమయ్యారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు న్యాయపరంగా ఎటువంటి చిక్కులు లేకుండా చూసేందుకు సలహాలు తీసుకోవడానికి ఢిల్లీకి వచ్చినట్లు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీని కలిసి న్యాయ సలహాలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మంగళవారం ఢిల్లీ పర్యటనను ముగించుకుని బీహార్‌కు వెళ్లనున్నారు.

# ఇది ఆరంభం మాత్రమే: మంత్రి నారా లోకేశ్

(మొదటిపేజీ తరువాయి)

ఆయన హామీ ఇచ్చారు.

**ఆర్థిక స్వావలంబన దిశగా మహిళలు**

ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, మెప్మా సహకారంతో ఆంధ్రప్రదేశ్‌లోని మహిళలు స్వయం ఉపాధి మార్గంలో దూసుకెళుతున్నారు. 'ఒక కుటుంబం - ఒక వ్యాపారవేత్త' అనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన స్ఫూర్తితో ఈ ఏడాది మార్చి 8న ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఇందులో భాగంగా మెప్మా, డ్వాక్రా సంఘాల ద్వారా అర్హులైన మహిళలకు బ్యాంకుల నుంచి రుణ సౌకర్యం కల్పించి ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఆటోలను అందించారు. తొలి దశలో భాగంగా విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, గుంటూరు సహా తొమ్మిది నగరాల్లో 1,003 కుటుంబాలకు వాహనాలు అందజేశారు. ఈ పథకంలో భాగంగా ర్యాపిడో సైతం తన వంతు సహకారం అందించింది. కొత్తగా చేరిన మహిళా డ్రైవర్లకు మూడు నుంచి నాలుగు నెలల వరకు ప్లాట్‌ఫామ్ ఫీజులో మినహాయింపు ఇవ్వడంతో పాటు, తొలి ఏడాది పాటు వారి ఈఎంఐలో నెలకు రూ.1,000 అందిస్తోంది. ప్రభుత్వం కూడా స్కూటర్‌కు రూ.12,300, ఆటోకు రూ.36,000 వరకు సబ్సిడీ ఇస్తుండటంతో మహిళలపై ఆర్థిక భారం తగ్గింది.

**మూడు నెలల్లోనే అద్భుత ఫలితాలు**

ఈ పథకం ద్వారా ర్యాపిడోలో చేరిన మహిళలు కేవలం మూడు నెలల కాలంలో (మే, జూన్, జూలై) 45 వేల రైడ్లు పూర్తి చేసి సుమారు రూ.35 లక్షల ఆదాయం సంపాదించారు. విజయవాడకు చెందిన గ్లోరీ మంజు, మాధవి, భవాని వంటి ఎందరో మహిళలు ఈ పథకంతో నెలకు రూ.10,000 నుంచి రూ.16,000 వరకు సంపాదిస్తూ తమ కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నారు. ఇంటి పనులు ముగించుకుని మిగిలిన సమయంలో పనిచేస్తూ ఆర్థిక స్వాతంత్ర్యం పొందడం ఎంతో ఆనందాన్నిస్తోందని వారు చెబుతున్నారు. ఈ విజయాలను స్ఫూర్తిగా తీసుకుని, వచ్చే ఏడాదిలో మరో 4,800 మంది మహిళలకు ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది.

# అమెరికా 50 శాతం సుంకాలు..

**ఢిల్లీ, ఆగష్టు 25 (భారత శక్తి) :** భారతదేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై అమెరికా సుంకాలను రెట్టింపు చేసింది. ఈ నూతన సుంకాలు ఈ బుధవారం నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ నేపథ్యంలో, తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ఎగుమతిదారులకు అండగా నిలిచేందుకు భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ విషయంపై చర్చించేందుకు ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) రేపు, అంటే ఆగస్టు 26న, ఉన్నతస్థాయి సమావేశాన్ని నిర్వహించనుంది. అమెరికా మార్కెట్లోకి వెళ్లే భారతీయ వస్తువులపై ప్రస్తుతం ఉన్న 25 శాతం సుంకాన్ని 50 శాతానికి పెంచుతున్నట్లు వాషింగ్టన్ ప్రకటించింది. ఇదివరకే ఉన్న సుంకాలను భరించలేక, లాభాలు తగ్గిపోయి అంతర్జాతీయ మార్కెట్లో పోటీపడలేకపోతున్నామని ఎగుమతిదారులు వాణిజ్య మంత్రిత్వ శాఖకు విన్నవించారు. ఇప్పుడు ఈ భారం రెట్టింపు కావడంతో వారి పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. ఈ సమావేశానికి ప్రధానమంత్రి ముఖ్య కార్యదర్శి అధ్యక్షత వహించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎగుమతిదారులకు ఊరట కల్పించేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఈ సమావేశంలో చర్చిస్తారు. కరోనా సమయంలో ప్రవేశపెట్టిన ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ తరహాలో ఒక పథకాన్ని తీసుకురావాలని ఎగుమతిదారులు కోరుతున్నారు. అయితే, అందరికీ ఒకే తరహా సాయం అందించడం కంటే, తీవ్రంగా నష్టపోతున్న కొన్ని ప్రత్యేక రంగాలను గుర్తించి వాటికి నేరుగా సాయం చేయడమే మేలని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. క్లస్టర్ల వారీగా వర్కింగ్ క్యాపిటల్ ఫండ్స్ ఏర్పాటు చేసే ఆలోచన కూడా పరిశీలనలో ఉంది. "చిన్న సంస్థలకు ఆస్తుల హామీతో కూడిన రుణ సదుపాయాలు కల్పిస్తే ప్రయోజనకరంగా ఉంటుందని మైక్రో పరిశ్రమల ప్రతినిధులు అభిప్రాయపడ్డారు" అని ఓ అధికారి తెలిపారు. విదేశీ మార్కెట్లలో వచ్చే మార్పుల వల్ల ఎక్కువగా నష్టపోయే చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఆదుకోవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు. మంగళవారం జరగనున్న సమావేశంలో భారత ప్రభుత్వం తీసుకోబోయే సహాయక చర్యలపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# ఐఐటీ, నిట్, నీట్ సాధించిన గురుకుల విద్యార్థులకు చంద్రబాబు అభినందనలు...

**ఆంధ్రప్రదేశ్, ఆగష్టు 25 (భారత శక్తి) :** ఆంధ్రప్రదేశ్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ సత్తా చాటారు. ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ సాధించిన 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రిని ఈ విద్యార్థులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముచ్చటించిన సీఎం, వారి విజయాలను కొనియాడారు. పేదరికాన్ని జయించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ 'ఆల్ ది బెస్ట్' చెప్పారు. "వజ్రం అయినా సానబెడితేనే దాని విలువ తెలుస్తుంది. అలాగే మట్టిలో మాణిక్యాలకు అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు చేస్తారు. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు ఇటీవల సాధించిన ఫలితాలు వారి సమర్థతను రుజువు చేస్తున్నాయి. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఐఐటీనీట్ సెంటర్లలో కోచింగ్ పొంది ఈ ఏడాది ఐఐటీ, నిట్, నీట్ లలో 55 మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సీట్లు సాధించారు. సచివాలయంలో నన్ను కలిసిన సందర్భంగా, వారు తమ సంతోషాన్ని నాతో పంచుకుంటే ఎంతో సంతృప్తి కలిగింది. ప్రతిష్ఠాత్మక సంస్థల్లో సీట్లు పొందిన వారికి మెమొంటోతో పాటు ఒక్కొక్కరికి రూ.లక్ష ప్రోత్సాహకం అందించి అభినందించాను. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపయోగపడేలా కొత్తగా మరో 7 ఐఐటీనీట్ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. సరైన సదుపాయాలు, శిక్షణ, సాయం అందిస్తే ప్రపంచంలో అందరితో పోటీ పడే సత్తా మన విద్యార్థులకు ఉంది. వీరి విజయం ఎంతోమందికి స్ఫూర్తినివ్వాలని ఆశిస్తున్నాను" అని చంద్రబాబు వివరించారు. తమ విజయానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రోత్సాహం, గురుకులాల్లో లభించిన నాణ్యమైన విద్య ఎంతగానో దోహదపడ్డాయని విద్యార్థులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకుంటామని వారు పేర్కొన్నారు.

# దమ్ముంటే దొంగ ఓట్ల లెక్క తేల్చండి...

హైదరాబాద్, ఆగస్టు 25: భారత శక్తి : తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సాధించిన 8 స్థానాలు దొంగ ఓట్ల పుణ్యమేనంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర రాజకీయ దుమారం రేపుతున్నాయి. ఈ ఆరోపణలపై మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహేశ్ గౌడ్ వ్యాఖ్యలను ఖండించిన ఆమె... కాంగ్రెస్ పార్టీకి దమ్ముంటే దొంగ ఓట్ల వ్యవహారాన్ని తేల్చాలని సవాల్ విసిరారు. ఈ సందర్భంగా డీకే అరుణ మీడియాతో మాట్లాడుతూ... "దొంగ ఓట్ల గురించి కాంగ్రెస్ పార్టీ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. అలాంటి ఓట్లతో గెలిచే అలవాటు కాంగ్రెస్‌కే ఉంది. ఓటమి ఎదురైనప్పుడు మాత్రమే వారికి ఫేక్ ఓట్లు గుర్తుకొస్తాయి" అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ చెరో 8 స్థానాలు గెలుచుకున్నాయని, అలాంటప్పుడు దొంగ ఓట్లతో బీజేపీ మాత్రమే ఎలా గెలుస్తుందని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్‌ల మధ్య నలిగిపోతున్న మహేశ్ కుమార్ గౌడ్, తీవ్ర నిరాశతో ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని డీకే అరుణ విమర్శించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తోందని ఆరోపించారు. బలహీనవర్గాలపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే రేవంత్ రెడ్డిని పదవి నుంచి తప్పించి బీసీ నేత అయిన మహేశ్ కుమార్ గౌడ్‌ను ముఖ్యమంత్రిని చేయాలని ఆమె డిమాండ్ చేశారు. అధికారం తలకెక్కి కాంగ్రెస్ నేతలు మతిభ్రమించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జూబ్లీహిల్స్‌లో రూ. 100 కోట్ల విలువైన భూమికి విముక్తి

*** 2 వేల గజాల స్థలాన్ని కాపాడిన హైడ్రా**

హైదరాబాద్, ఆగస్టు 25: భారత శక్తి : జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలో.. ప్రధాన రహదారికి ఆనుకుని.. ఆక్రమణలకు గురైన భూమిని హైడ్రా కాపాడింది. 2 వేల చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న ఈ భూమి విలువ దాదాపు రూ. 100 కోట్లవరకూ ఉంటుంది. రెండు దశాబ్దాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లే ఔట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించినది. అయితే పిల్లా సత్యనారాయణ అనే వ్యక్తి ఆక్రమించి.. ఫేక్ ఇంటి నంబరు క్రియేట్ చేసి అందులో నర్సరీ నడుపుతున్నాడు. ఈయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్లో కేసు కూడా నమోదైంది. జీహెచ్ ఎంసీ పలుమార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టును కూడా తప్పుదోవ పట్టించి స్టేటస్‌కో కూడా తెచ్చుకున్నాడు. స్టేటస్‌కో ఉంటుండగా.. అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు... నర్సరీ నడపరాదు. కాని.. అక్కడ అనుమతి లేని షెడ్డుల నిర్మాణాలు, నర్సరీ వ్యాపారాన్ని నిర్వహించారు.




*** ప్రజావాణిలో ఫిర్యాదు మేరకు..**

జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్‌గారి ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టారు. లే ఔట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు. నర్సరీ నడుపుతున్న సత్తానారాయణకు నోటీసులు హైడ్రా ఇచ్చింది. ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది. గతంలో ఉన్న స్టేటస్‌కోను కూడా కొట్టేసి.. హైడ్రా తీసుకోబోయే చర్యలకు హైకోర్టు అనుమతిచ్చింది. కోర్టు ఆదేశాలతో సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లో కూల్చివేతలు హైడ్రా చేపట్టింది. నర్సరీలో మొక్కలను తరలించుకునేందుకు అవకాశం ఇచ్చి.. అక్కడ షెడ్డులతో పాటు ఆక్రమణలను తొలగించింది. దీంతో 2000 గజాల స్థలంలో హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు పెట్టింది. జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు రవీంద్రనాద్‌తో పాటు.. పాలకమండలి సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. సుదీర్ఘంగా తాము చేస్తున్న న్యాయపోరాటం ఫలించిందని పేర్కొన్నారు. రూ. వంద కోట్ల ల్యాండ్ ను కబ్జా దారుల నుంచి విడిపించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి , హైడ్రా కమిషనర్ శ్రీ రంగనాద్ గారితో పాటు.. జీహెచ్ఎంసీ అధికారులకు సొసైటీ ప్రెసిడెంట్ తో పాటు పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**హైదరాబాద్, ఆగస్టు 25:** భారత శక్తి : రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా ఉన్న 1623 పోస్టుల భర్తీకి తెలంగాణ ప్రభుత్వం నియామక ప్రకటన జారీ చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో 1616 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులతో పాటు ఆర్టీసీ ఆసుపత్రుల్లో 7 పోస్టులను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. అర్హత కలిగిన వైద్యులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొంది. వచ్చే నెల 8 న ప్రారంభం కానున్న దరఖాస్తు ప్రక్రియ అక్టోబర్ 22వ తేదీన ముగుస్తుందని తెలిపింది. జోన్ ల వారీగా భర్తీ చేపట్టనున్న ఈ పోస్టులలో మల్టీజోన్ 1లో 858, మల్టీజోన్ 2లో 765 ఖాళీలు వున్నాయి. కాంట్రాక్ట్ విధానంలో ఇప్పటికే పనిచేస్తున్న వైద్యులకు పోస్టుల భర్తీలో 20 పాయింట్లు కేటాయిస్తామని అధికారులు వివరించారు. కాగా, విభాగాల వారీగా పోస్టులు, ఇతర అర్హతలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం అధికారిక నోటిఫికేషన్ చూడాలని పేర్కొన్నారు.

# శ్రీ అభయాంజనేయ విజయదుర్గ సమేత ఉమామహేశ్వర దేవాలయ ప్రవేశ ద్వారం ప్రారంభోత్సవం

ఎల్బీనగర్, ఆగష్టు 25 (భారత శక్తి): సరూర్ నగర్ డివిజన్, పంజాల అనిల్ కుమార్ గౌడ్ కాలనీలోని శ్రీ అభయాంజనేయ విజయదుర్గ సమేత ఉమామహేశ్వర దేవాలయ ప్రవేశ ద్వారము ప్రారంభోత్సవం మరియు వార్షిక ఉత్సవాల" కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీమంత్రివర్యులు, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు శ్రీమతి పటోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా, హైకోర్టు జడ్జి వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కొంతం గోవర్ధన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ



రామ్ నరసింహ గౌడ్ భారాస పార్టీ సరూర్ నగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు ఇంటూరి అంకిరెడ్డి, ఆర్కేపురం డివిజన్ భారాస పార్టీ అధ్యక్షులు నగేష్, సాజీద్,కాలనీ వాసులు, భారాస పార్టీ శ్రేణులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టి.ఏ. శాఖలో అవినీతి పర్వం..

- ప్రతి పనికీ లంచం చెల్లించాల్సిందే..
- ఏజెంట్లు, మీడియేటర్లదే హవా..
- ఒక్కో పర్మిట్ పై రెండు మూడు వాహనాలు..
- కాలం చెల్లిన వాహనాలకు సైతం లైసెన్సులు..
- ప్రమాదాలకు కారణం అవుతున్న అవినీతి అధికారులు..
- అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నా లంచం లేనిదే పర్మిషన్ దొరకదు..
- సెలెబ్రిటీల వాహనాలకు అడ్డదారిలో లైసెన్సులు..
- ఫ్యాన్సీ నెంబర్ల కేటాయింపుల్లో లక్షల్లో లంచాలు..
- డబ్బు, పలుకుబడి, రాజకీయం రాజ్యమేలుతున్నాయి..
- ప్రజా రక్షణ కోసం, సేవ కోసం పనిచేయాల్సింది పోయి అక్రమార్జనకు తెరలేపిన ఆర్.టి.ఏ.
- ఆర్.టి.ఏ. అవినీతిపై పోరాటం సాగిస్తున్న " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




**హైదరాబాద్, ఆగష్టు 25 (భారత శక్తి):** ప్రజలకు సేవ చేయాల్సిన రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ అంటే ఆర్.టి.ఏ. శాఖ అవినీతి కేంద్రంగారూపాంతరం చెందింది అనే ఆరోపణలు బహిరంగంగానే వెల్లువెత్తుతున్నాయి. వాహనాలకు సంబంధించిన చిన్న పనులు చేయించుకోవాలన్నా ప్రజలు మధ్యవర్తులకి లేదా అధికారులకి లంచాలు చెల్లించక తప్పని పరిస్థితి నెలకొంది అన్నదాంట్లో అతిశయోక్తి లేదు..

**లైసెన్స్ కోసం తప్పని లంచం..!**

డ్రైవింగ్ లైసెన్స్ కోసం అధికారికంగా దరఖాస్తు చేసుకున్నా, పరీక్ష లేకుండా లైసెన్స్ ఇవ్వడం, లేదా పరీక్షలో విఫలమైనా దళారుల సహాయంతో లైసెన్స్ సాధించడం సాధారణ విషయంగా మారింది. అధికారిక ఫీజు కంటే అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారు బ్రోకర్లు.. ఈ వసూలైన డబ్బుల్లో కొంత శాతం అధికారులకు అందజేస్తున్నారు..

*** రిజిస్ట్రేషన్‌లో స్పీడ్ గా జరగాలంటే డబ్బు ఇవ్వాల్సిందే :**

కొత్త వాహనాల రిజిస్ట్రేషన్, యజమాని పేరు మార్పు అంటే ట్రాన్స్ఫర్ లాంటి పనుల్లో అధికారులు కావాలనే ఆలస్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రజలు తమ పనులు త్వరగా పూర్తవ్వాలంటే లంచం తప్పనిసరి అవుతోంది.

*** ఫిట్‌నెస్ సర్టిఫికేట్ల జారీలో అంతులేని అక్రమాలు :**

రోడ్డుపై నడపడానికి అనర్హమైన వాహనాలు కూడా లంచం ఇచ్చి ఫిట్‌నెస్ సర్టిఫికేట్ పొందుతున్నాయి. దీనివల్ల రోడ్డు ప్రమాదాలు దారుణంగా పెరుగుతున్నాయి.. అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి.. ఇదిలాగే కొనసాగితే రోడ్లమీద రక్త ప్రవాహం కొనసాగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

*** పర్మిట్లలో భారీ అక్రమ లావాదేవీలు :**

టాక్సీలు, లారీలు, ఇతర వాణిజ్య వాహనాలకు పర్మిట్లు ఇవ్వడంలో పెద్ద ఎత్తున డబ్బులు చేతులు మారుతున్నాయన్నది వాస్తవం.. ఇది నెత్తి నోరు కొట్టుకుంటూ ఎందరో వ్యాపారులు వాదిస్తున్నారు.. ఇక ఇన్‌స్పెక్షన్ పేరుతో కూడా అవినీతి పెరుగుతోందని వారు వాపోతున్నారు..

*** వాతావరణం కలుషితం అవుతోంది :**

పొల్యూషన్ వెదజల్లే వాహనాలకు సైతం డబ్బులు తీసుకుని పరిమిషన్లు, లైసెన్సులు ఇస్తున్నారు.. దీంతో వాతావరణ కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యాలు ప్రమాదంలో పడుతున్నాయి..

*** సామాన్య ప్రజల్లో పెరిగిపోతున్న అసహనం :**

ప్రజలు నేరుగా పనులు చేయించుకోవడం కష్టతరం కావడంతో దళారుల ఆధిపత్యం రోజురోజుకు పెరుగుతోంది. అధికారుల నిర్లక్ష్యం, ఆన్‌లైన్ వ్యవస్థలో లోపాలు, అవినీతిని మరింతగా ప్రోత్సహిస్తున్నాయి.

*** దీనికి పరిష్కారం అనేది లేదా..? :**

ఖచ్చితంగా పరిష్కారం ఉంటుంది.. కొందరు నిపుణులు సూచిస్తున్నట్లు.. ప్రతి దరఖాస్తు, ఫీజు చెల్లింపు, సర్టిఫికేట్ జారీ అన్నీ పూర్తిగా డిజిటల్ సిస్టమ్‌లోకి తీసుకురావాలి. మధ్యవర్తులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు.. అధికారులపై క్రమం తప్పని ఆడిట్ ఉంటేనే అవినీతి తగ్గే అవకాశం ఉంది. కానీ మన సిస్టంలో లోపాలే అవినీతికి ఆజ్యం పోస్తున్నాయి.. ఒకటి కాకపోతే మరొకటి.. అవినీతిపరులకు అడ్డదారులు ఎక్కువ.. చట్టం, న్యాయం, విధి విధానాలు ఇవేమీ వారికి అవసరం లేదు.. చట్టాన్ని ఉల్లంఘిస్తున్నా..




చట్టానికి లోబడి పనిచేస్తున్నట్టుగానే కనిపిస్తారు.. ఆవిధంగా పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకుంటారు.. దురదృష్టం ఏమిటంటే న్యాయస్థానాలకు సాక్ష్యం కావాలి.. అలాంటి సాక్ష్యాలు కోకొల్లలుగా సృష్టిస్తారు.. సులువుగా బయటపడతారు.. నిరాటంకంగా తమ కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉంటారు.. ఈ పరిస్థితుల్లో మార్పు రావాలంటే కఠిన శిఖలు ఖచ్చితంగా అమలుచేయడం తప్ప వేరే మార్గం లేదు.. ఆర్.టి.ఏ. అంతులేని అవినీతిపై విస్తృత పోరాటం సాగిస్తోంది " ఫోరం ఫర్ యాంటీ కరప్షన్ అండ్ హ్యూమన్ రైట్స్ సంస్థ "..




## ఐటీడీఇఎస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో షెడ్డు నిర్మాణం

*** సొంత నిధులతో షెడ్డు కట్టించిన చిలుక మధుర ఉపేందర్ రెడ్డి**

ఎల్బీనగర్, ఆగస్టు 25 (భారత శక్తి): మహేశ్వరం నియోజకవర్గం శ్రీ రామకృష్ణాపురం కాలనీలో ఐటీడీఇఎస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారి కోరిక మేరకు సొసైటీ ఆవరణంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు చిలుక మధుర ఉపేందర్ రెడ్డి దంపతులు తమ స్వంత నిధులతో షెడ్డు నిర్మాణం చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఐటీడీఇఎస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారు సొసైటీ ప్రాంగణంలో వివిధ కార్యక్రమాల నిర్వహణ కోసం వేదిక వున్నది కానీ వర్షాకాలంలో కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి అనుకూలంగా లేదు వేదిక కూ సమాంతరంగా ఒక షెడ్డునూ నిర్మిస్తే సాంస్కృతిక, సంగీత, ఆధ్యాత్మిక, ప్రసాద వితరణ కార్యక్రమాల కోసం ఎంతో ఉపయోగపడుతుందని తెలియజేశారు. వారి అవసరాలను దృష్టిలో పెట్టుకొని వెంటనే షెడ్డు నిర్మాణం చేయించడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లలో కాలనీ సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా ఐటీడీఇఎస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ వారు సమాజాభివృద్ధికి వారు చూపిన దాతృత్వానికి చిలుక మధుర ఉపేందర్ రెడ్డి దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు రాజశ్రీ రామారావు, వెంకటేశ్వర్లు, సన్యాసి రావు, నరహరి రావు, గణేష్ బాబు, ప్రసాద్, భరద్వాజ్, సత్యనారాయణ, శ్రీనివాస్, నారుమంచి, అన్నపూర్ణ, విజయలక్ష్మీ, రాధ, నీలిమ, స్వప్న, అర్చన, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# లంభో 'ధర'!

- సిద్ధమవుతున్న గణనాథుల మండపాలు
- కానరాని మట్టి విగ్రహాలు
- మండపాలకు తరలిపోతున్న గణేశుడు
- ముందస్తు జాగ్రత్తలు సూచిస్తున్న అధికారులు
- అనుమతులు తప్పనిసరి- డీఎస్పీ

మణుగూరు ఆగస్టు 25 (భారతశక్తి): వినాయకుడి విగ్రహాల కొనుగోలు భక్తులకు భారమవుతోంది. ఈ నేపథ్యంలో 10 అడుగుల విగ్రహం రూ.35 వేలవరకు ధర పలుకుతోంది. దీంతో తమపై అదనపుభారం పడుతోందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. విగ్రహాల తయారీ ముడిసరుకులు, కూలీ రేట్లు, రంగుల ధరలు పెరగడంతో విగ్రహాల ధరలు భారీగా పెరిగాయి. రాజస్థాన్ నుండి 20 మంది కళాకారులు ఇక్కడికి వచ్చి భద్రాద్రి జిల్లాలోని పాల్వంచ, భద్రాచలం, మణుగూరు కేంద్రాలు ఏర్పాటు చేసుకొని విగ్రహాలు తయారుచేస్తారు. వీరందరికీ ఒక యజమాని ఉంటాడు. 3 అడుగుల నుండి 10 అడుగుల వరకు విగ్రహాలుతయారు చేస్తారు. అడుగును బట్టి 3 అడుగుల విగ్రహం ధర రూ.8 వేలు 10 అడుగుల విగ్రహం రూ.35 వేలు ధరలు నిర్ణయించారు. సుమారుగా ఒక్కొక్క ఏరియాలో 100 నుండి 200 వందల విగ్రహాలు తయారు చేస్తారు. వారు వాడే ముడిసరుకులు రాజస్థాన్ నుండి వస్తుంది.

**ముస్తాబవుతున్న మండపాలు**

చవితికి రెండు రోజులు ముందుగానే ఊరు వాడలో గణపతి మండపాలు రూపుదిద్దుకుంటున్నాయి. చలువ పందిళ్లు, గణపతి మండపాలు తీర్చిదిద్దుతున్నారు. హిందువులు అత్యంత ఉత్సాహంగా, వైభవంగా జరుపుకునే పండుగలలో వినాయక చవితి ఒకటి. వాడవాడలా అన్ని వర్గాల ప్రజలు గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేస్తారు. అనాదిగా వస్తున్న ఈ సాంప్రదాయంలో మట్టి విగ్రహాల తర్వాత రంగురంగుల ఆకర్షణీయమైన రూపాల్లో విఘ్నేశ్వరున్ని ప్రతిష్టించేందుకు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను తయారు చేయడం మొదలుపెట్టారు. నానాటికి ఎక్కువ మొత్తంలో విగ్రహాలను నెలకొల్పడంతో జలకాలుష్యాన్ని నిలువరించే పరిస్థితి లేకుండా పోయింది. ప్రతి యేటా గణేష్ చతుర్థికి ముందు ప్రజా ప్రతినిధులు, అధికారులు మొక్కుబడి ప్రకటనలు చేస్తున్నారే తప్ప క్షేత్ర స్థాయిలో జలకాలుష్యానికి అడ్డుకట్ట వేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల తయారీని నిలువరించలేకపోతున్నారు. ఈ నెల 27న జరిగే గణేష్ నవరాత్రి ఉత్సవాలకు వివిధ రూపాల్లో, రంగులతో అలంకరించిన విగ్రహాలు ముస్తాబవుతున్నాయి.

**మట్టి గణపతే మహా గణపతి**

మట్టి గణపతే మహా గణపతి అనే ప్రకటనలు చేస్తూ ఊకదంపుడు ఉపన్యాసాలు చేస్తూ అధికారులు, ప్రజా ప్రతినిధులు జలకాలుష్యంపై ఆవేదన వ్యక్తం చేయడం ప్రతి ఏటా జరుగుతున్న తంతు. విగ్రహాల తయారీకి ముందు అడ్డుకట్ట వేయాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడకుండా జానా బెత్తెడు విగ్రహాలను స్టాల్లలో ఏర్పాటు చేసి మట్టిగణపతిని పూజించాలని పెద్దపెద్ద ప్రకటనలు చేస్తారు. ప్లాస్టిక్ నియంత్రణపై చట్టం చేసినట్లుగా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల తయారీపై చట్టం



చేయాలని పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. కేవలం మట్టి విగ్రహాల విక్రయాలు మాత్రమే జరిగేలా చర్యలు తీసుకుంటే తప్పా పీవోపీ విగ్రహాలను నియంత్రించే అవకాశమే లేదు.

**ఉత్సవాలకు విగ్రహాలు సిద్ధం..**

తొమ్మిది రోజుల పాటు నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలకు నియోజకవర్గంలోని మండలాల్లో వివిధ గ్రామాల్లో, మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో భక్తులు సిద్ధమవుతున్నారు. నవరాత్రులు గణేశ్ ని పూజించడం ద్వారా అనుకున్న కోర్కెలు నెరవేరతాయని భక్తుల నమ్మకం. దీంతో వినాయక విగ్రహాలకు ప్రతి సంవత్సరం అమాంతంగా గిరాకీ పెరుగుతుంది. పెరిగిన గిరాకీలతో తయారీదారులు విగ్రహ ధరలను భారీగా పెంచినట్లు తెలుస్తోంది. మణుగూరు మండలంలోని గుట్ట మల్లారం లో రాజస్థాన్ నుండి గత కొన్ని సంవత్సరాల నుండి ఉపాధి కోసం వలస వచ్చిన కార్మికులు రాజస్థాన్ కళాకారులు విగ్రహాల తయారీ స్థావరాలను ఏర్పాటు చేసుకుని విగ్రహాలను తయారుచేస్తున్నారు. విగ్రహాల తయారీలో మణుగూరు ప్రాంతం ప్రసిద్ధి చెందింది. ఇక్కడ గణేష్ వివిధ కళారూపాల్లో రంగు రంగుల్లో 3 అడుగుల విగ్రహాల నుండి 10 అడుగుల విగ్రహాల వరకు విక్రయిస్తుంటారు. పర్యావరణాన్ని హానికలిగించని మట్టి విగ్రహాలను వాడుకొని పూజలు నిర్వహించుకోవాలని పర్యావరణ నిపుణులు, ప్రభుత్వ అధికారులు చెప్తున్న మట్టి విగ్రహాల తయారీ మణుగూరు ప్రాంతంలో మచ్చుకైనా కనిపించడం లేదు. వివిధ రకాల రంగులతో వివిధ రూపాల్లో గణనాధుని విగ్రహాలు మణుగూరు పట్టణంలో లభిస్తుండటంతో పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు, అశ్వాపురం, పినపాక, కరకగూడెం, ములుగు జిల్లా నుండి మంగపేట, రాజుపేట ప్రాంతాలనుండి విగ్రహాలను కొనుగోలు చేసేందుకు భక్తులు మణుగూరు తరలివస్తుంటారు.

**అనుమతులు తప్పనిసరి**

వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల ముందస్తు అనుమతి తప్పనిసరిని మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి తెలిపారు. మండపాల ఏర్పాటుకు ఎవరికి ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని తెలిపారు. దీనికి సింగిల్ విండో విధానంలో దరఖాస్తు చేసుకొని పొందవచ్చునన్నారు. గణేష్ ఉత్సవ కమిటీగా ఏర్పడి ఈ అనుమతికి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా ఉత్సవాల నిర్వహణ మండపాలు ఏర్పాటు ఊరేగింపు, నిమజ్జనం వరకు అనుమతులు పొందవచ్చునని ఆన్లైన్లో అడిగిన వివరాలు నమోదు చేయడం ద్వారా అనుమతి పొందడం సులభమని డిఎస్పీ తెలిపారు.




## బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకురాలు విజయ భారతి

ఎల్బీనగర్, ఆగస్టు 25 (భారత శక్తి): తెలంగాణ భవన్ లో భారాస పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యురాలు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీమతి మురుకుంట్ల విజయభారతి అరవింద్ శర్మ బీఆర్ఎస్ పార్టీలో చేరినారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మాజీ శాసనసభ్యులు జీవన్ రెడ్డి, తాడికొండ రాజయ్య, శ్రీధర్ రావు, మురుకుంట్ల అరవింద్ శర్మ, వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మార్గం రాజేష్ కు అగ్రసేన్ మహారాజ్ పురస్కారం

**ఎల్బీనగర్, ఆగష్టు 25 (భారత శక్తి):** అగర్వాల్ మలక్ పేట " సత్య శక్తి మహిళా " శాఖ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ లోని అనాథ విద్యార్థి గృహం అధ్యక్షులు మార్గం రాజేష్‌కు భారత దేశ అగర్వాల్ సమాజ గురువు, దైవం అయిన "మహారాజ అగ్రసేన్ పురస్కారము "ను అందచేసి,ఘనంగా సన్మానించారు. 49 సంవత్సరాల క్రితం ఒక్క రూపాయి, ఒక్క ఇటుక పిలుపుతో దేశంలో సామాజిక కార్యక్రమాలు, పేదలకు ఇళ్లు కట్టించిన గుర్తుగా అత్యున్నత పురస్కారాన్ని



అగ్ర సేన్ మహారాజ్ పేరు మీద ఇస్తామని శాఖా అధ్యక్షులు రాణి మిటల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాఖా కార్యదర్శి నీతి అగర్వాల్ మాట్లాడుతూ, గృహంలో అనాథ విద్యార్థులకు అధ్యక్షులు మార్గం రాజేష్ అహర్నిశలు అందిస్తున్న సేవలు అమోఘమని, కట్టు బట్టలతో గృహములో అడుగు పెట్టిన ప్రతి అనాథ విద్యార్థికి భోజన, వసతి, అన్ని రకాల సౌకర్యాలు, పూర్తిగా ప్రైవేట్ విద్యను ఉచితంగా అందిస్తూ, వారిని ఉన్నత శిఖరాలకు తీసుకు వెళ్తున్నారని, అందుకే వారిని అగ్రసేన్ మహారాజ్ పురస్కారానికి ఎంపిక చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగర్వాల్ సమాజ తెలంగాణ సెంట్రల్ కమిటీ సెక్రటరీ డా. సీమా జైన్, కోశాధికారి అంచల్ గుప్తా శాఖా కమిటీ సభ్యులు పుష్ప అగర్వాల్, కాంతా భన్సల్, మీనా అగర్వాల్, గృహ విద్యార్థులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.